THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204687
UNIVERSAL LIBRARY

# రసపుత్రవిజయము

చారిత్రిక నాటకము.

ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారిచే
రచియింపఁబడినది.

పబ్లిషరు:

కురుకూరి సుబ్బారావు,

భీమడోలు, (పశ్చిమగోదావరిజిల్లా)

కాకినాడముద్రాక్షరశాల,

కాకినాడ

1926.

కాపీరైటు రిజిష్టరు)

వెల 1-00

## ఆలీబాబా అను

# అదృష్టవిజయము

[శ్రీయుత సోమరాజు రామానుజరావు గారు]

"అన్యాయార్జితమగు ధనము నారికేళమందలి జలమువలె హరించిపోవు" ననుటకు ఆలీబాబా కథ ప్రమాణము. అదృష్టము రెక్కలు విప్పుకొని యెగురుచున్నది. ఆగి యిచ్ఛామాత్రమున వ్రాలును, వ్రాలినచోట లక్ష్మి తాండవించుచున్నది, దరిద్రుండగు నదృష్టగుప్తునిపై నదృష్టదేవి తన పక్షచ్ఛాయం బఱపుచున్నది. అనంతర ధనసంపాదనము మహారణ్యమునందు గూర్చియుంచిన, మైరావణ మహాచోరుని యదృష్టము తారుమారైనది; రక్తగర్హితమగు మహావిప్లవము పాతాళగుహయందు బయలుదేరినది. "ఐయొటిలో త్రమా" యనుటతోడనే, గుహాతలము పటాలున బ్రద్దలగుచున్నది అందలి రత్నరాసులకు కన్నులు దిగ్భ్రాంతములైపోయిన లోభగుప్తుని మృత్యుదేవి వరించినది; చోరులచే నాతని శవఖండములు గుహాముఖమునఁ గట్టఁబడినవి. కథాప్రవాహమున రక్తధారాంతర్వాహినులై పారుచున్న వేళల చదువరుల గుండెలు ముందేమగునోయని కొట్టుకొను వేళ—"చతుర" యను చతురవ్యక్తి రంగమున దృశ్యమైనది; మొగమున మందహాసము—ఒడిలో చంద్రహాసము; బహిర్గతమున నతిసుప్రకాంతి నేమము—అంతర్గతమున శాత్రవప్రతీకారరోషము—ఇట్టి బహిరంతర్విరోధభావములతో నీపాత్ర తీవ్రస్వరూపము దాల్చి. యదృష్టగుప్తరక్షణమునకై పనిచేయ సాగినది! చతుర భీకర కాలాంధకార మధ్యమునం గటారిచేఁ యాని 40 నూనెబుంగలలో దాగిన దొంగలను భంగపరచినది. ఆశాభంగమైన మైరావణుఁడు చతురంగని భయకంపితుఁడై పలాయన మంత్రముం బునశ్చరణ చేసినాఁడు—దిక్కుమాలిన గుహాంగని, మైరావణుఁడొనర్చిన రోదనమునకు గిరితలములు భేదిల్లినవి, తుదసారి ఘూర్ణితమనోహంకారములతోడ, నా యపరమైరావణవ్యక్తి హత్యారంగమున మునివేషముతోఁ బ్రవేశించి, కాలసర్పమువలె నదృష్టగుప్తుంటఁ దూరెను. చతుర వాని యాగడ నెఱిగినది. శాత్రవహృదయ విభేదనశీలయగు నా నాటీరూపశ్రేష్ఠవి, నాట్యమందిరముం బ్రవేశించినది నటనమున కపటము—నృత్యమున హాస్య—మధనమున రుధిరము—పాపము బ్రద్దలయ్యెను. బహుదినములనుండి దాగినదొంగ హతుడైనాడు. సర్కారువారు శ్రీమతి చతురాంగనియని యామెకు బిరుదు నిచ్చుటతో—చతురాదృష్టగుప్తుల కరములయందలి పూలదండ సన్యోన్య కంఠాశ్లేష మొనర్చుటతో—సకలజనానందముతో—కరటకదమనకుల హాస్యములతో, రేచుక్కపగటిచుక్కల యుక్తిప్రయుక్తులతో, కథామంగళరంగము పరిసమాప్తమగుచున్నది ఎచ్చటం జూచిన రసముప్పతిల్లుచుండును. అనేకసారులు ప్రదర్శింపబడినది. స్వరములతోనున్న పాటలు ప్రయోగ సౌలభ్యముగల నాటకరాజము. త్వరపడుఁడు. వెల 0—12—0.

---

కునుగూరి సుబ్బారావు, బుక్కు-సెల్లరు, భీమడోలు ప॥ గోదావరిజిల్లా.

శ్రీ

# రసపుత్రవిజయము.

చారిత్రక నాటకము.


విశాఖపట్టణ సి. బి. ఎమ్. హైస్కూలులోఁ

ప్రధానాంధ్రోపాధ్యాయులగు

ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారిచే

రచియింపఁబడియె.



ప్రకటనకర్త:

కురుకూరి సుబ్బారావు,

బుక్కుసెల్లర్ అండ్ పబ్లిషర్,

భీమడోలు, పశ్చిమగోదావరిజిల్లా.

ఐదవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1926.



కాపీరైటు రిజస్టర్డు.]


[వెల 1—0—0

ఈ పుస్తకము యొక్క శాశ్వత కాపీరైటు హక్కు ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారివద్ద నేను పొందియున్నాను నా యనుమతి లేనిది యెవరు ముద్రించకూడదు. అట్లు యతి క్రమించిన నే చేయుబోవు సివిల్, క్రిమినల్, చర్యలకు బద్ధుల గుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది

ఇట్లు,

కురుకూరి సుబ్బారావు,

బుక్కు-సెల్లర్ అండ్ పబ్లిషర్,

భీమడోలు, పశ్చిమగోదావరిజిల్లా.

# క్షమార్పణము.

పాఠక ప్రదర్శక మహాశయులారా,

ఈచిన్న పొత్త మనితరలభ్యమగు తమయభిమానావలంబనములఁ గన్నందులకుఁ కృతికన్నెలం గన్నందుల కాయా కృతికర్తలొందు నద్వితీయానందము నాకును బ్రాప్తించినదని సవినయకృతజ్ఞతాపూర్వకముగా మనవిచేసుకొనుటకుఁ బూర్వము తమకొక క్షమార్పణము నే సమర్పించుకొనవలసియున్నది. దీనిని ప్రదర్శించిన సామాజికులలో ననేకులును, పోటీపరీక్షకులును దీని నేర్పాటుచేసి ప్రదర్శింపించిన యాంధ్రనాటక పరిషత్తులవారును, ఈ నాటకము తుదిరంగములలో కథాసంవిధానమునందుఁ గొన్ని మార్పులవసరములని నాతోఁ బలుమారులు చెప్పియుండుటచేతను వివిధసమాజముల వారు ప్రదర్శించినపుడు ప్రాయశః ఏతన్నాటకప్రదర్శనములం దిలకించుచు విమర్శించినపుడు నాకు నట్లే తోఁచుటంజేసియుఁ దుది మువ్వదిపుటలయందును మఱి కొన్నిచోటులయందును కథాసంవిధానాదికముల ననేకములగు మార్పులను జేసియున్నాఁడను. ఈమార్పులవలన నాటకము మఱింత రసవంతముగా నుండుననియే నాయుద్దేశము. దీని మంచిచెడ్డలు ప్రదర్శించిన వెనుకగాని తెలియవీలులేదు. మంచికేయైన నాదరించియు వేఱువిధమైన మన్నించియు భాషాభిమానులగు నాంధ్రసోదరులు మునుపటికన్న నధికతరమగు నాదరణముఁజూపి నాయీకృతికన్యం గౌరవింతురుగాతమని ప్రార్థించువాఁడ.

చిత్తగింపవలయును.

ఇట్లు బుధజనవిధేయుఁడు,
ఇ॥ యజ్ఞనారాయణ,
గ్రంథకర్త.

విశాఖపట్టణము,
10—4—20.

# నాటకమున వచ్చు పాత్రములు.

## పురుషులు.

దుర్గాదాసు-రాఠోరి — యోధపుర వీరాగ్రేసరుఁడు.

రాజసింహుఁడు-బాటపారి- — ఉదయపురపురాణా-కథానాయకుఁడు.

సదరుద్దీన్—మ్లేచ్ఛసర్దారుఁడు.

ఫకీరు, పెద్దోఁడు-సావళదాసు- — ఇందిరభర్త, దుర్గాదాసు బావ.

పిచ్చోఁడు-చండోఁడు — దొంగలు, దుర్గాదాసు వేగులవాండ్రు.

హితదాసు—రూపపురమందలి వృద్ధకంచుకి.

అజితసింహుఁడు- — జస్వంతుని పుత్రుఁడు యోధపురపు యువరాజు

జయసింహుఁడు—ఒక రాజపుత్రయోధుఁడు.

ఔరంగజేబు—ఢిల్లీశ్వరుఁడు, అలంఘిరు.

గులాం—మ్లేచ్ఛసేవకుఁడు.

షయిస్థఖాన్—యవనసర్దారుఁడు

మహమ్మదాజీ—ఒక భిక్షుకపుత్రుఁడు.

అక్బరు—అలంఘిరు పుత్రుఁడు.

వీరుగాక మ్లేచ్ఛసైనికుఁడు, కారాగృహపాలకులు, సిద్దీలు, సేవకుఁడు మొదలగువారు వత్తురు.

## స్త్రీలు.

వీరమాత- — రాజసింహుని సోదరి, అజితసింహుని తల్లి.

కేసరి—అలంఘీరు భార్య.

విమల—కథానాయిక, కేసరి సోదరి.

ఇందిర-మంజరి- — విమలచెలికత్తె, సావళుని భార్య.

చంద్రభాగ—కేసరి చేటి.

శ్రీ

# రసపుత్రవిజయము.

## నాంది.

ఏరి విశాలరాజ్యమున నెన్నఁడు సూర్యుఁడు గ్రుంకఁజాలఁడో
ఎవ్వారి మహాప్రభుత్వమునఁ బ్రాణులకెల్ల సుఖంబు గల్గు నే
ధీరుల స్వచ్ఛకీర్తి తెలిదీవిని దాఁటి జగంబుఁ గప్పె, ఆ
భారతవర్షమేలు ప్రభువర్యుల కీశుఁడు భద్రమీవుతన్. 1

సీ. మేఘమండలమంటు మహిమాద్రికబరీభ
రంబు మకుటంబునై దంబుమీఱ
గిరిశిరంబునుండి యిరుదెసల్ చను సింధు
వును గంగయును బాహువులుగఁ దనర
సౌరాష్ట్రవంగదేశములు కట్టిపెంపు
చేలాంచలంబులై చెలువుమీఱ
చోళమండలము మళయాళతీరంబు లం
ఘ్రిద్వంద్వమోయను గతి నలరఁ
జారుహిందూమహార్ణవ క్షీరజలధిఁ
దనరు సింహళస్వర్ణ పద్మంబునందు
నిలిచినట్టి మహాలక్ష్మి లీలఁ దనరు
భరతమాతకు నిత్యంబు వందనంబు. 2

సూత్రధారుఁడు—(నాంద్యంతమున సభవంకఁ దిరిగి యంజలిఁబట్టి) పూజ్యులగు నో సభాసదులారా !

ఉ. మంజుల వాక్సుమంబులను మానుక నాటకవల్లి మిమ్ములన్
రంజిలఁ జేయునంచు ననురక్తిని గొంచు బుధాగ్రణులార! మీ
కుం జెలువంబుఁగూర్చినను గూర్పకయున్న. సమాదరింప నే
నంజలిఁ గూర్చి యిచ్చు కుసుమాంజలి దీనిఁ బరిగ్రహింపుఁడీ. 3

(పుష్పాంజలి సమర్పించి)

ఆహా! నేఁడెంత సుదినము! ఇతరులు గడింపరాని స్వదేశ విదేశ విద్యలం దుద ముట్ట నభ్యసించి తద్విద్యాప్రసూన మకరందాస్వాదనమునందుం దనివిదీరక నిరంతరము విద్యావ్యాసంగమునందె ప్రొద్దుపుచ్చుచుండుటచేఁ దీఱికలేని పండితప్రవండులను, తెలివి యాయా రాజకార్యము లనివార్యములై తొందరపెట్టుచున్న నున్నమట్టునకుఁ దీఱఁబడి చేసికొని వచ్చిన లౌకికశిఖామణులను, ఇంకను వేలువేలు వ్యాపారముల భారముచే విరామములేని పురజనుల ననేకుల నేకముహూర్తముననే యేకస్థలముననే చూచుభాగ్యము నాబోంట్రి యకించనున కిచ్చోట లభించినది నిజముగా నేఁడు కడు సుదినము ఈనాటక వ్యాజముననేకదా యిందఱు నామందిరమునకు రాఁ వారి సందర్శించు భాగ్యము గంటిని.

చం. ఇట నొకగంటకిందట జను లెవ్వరు లేరు; క్షణమ్ములోననే
కిటకిట నిండె శాల తిలకింపఁగ వచ్చినవారిచేత; ఈ
త్రుటి నటరంగ మొప్పె జగతి గలకార్యులు; ఎవ్వఁడెట్లగా? ఎ
న్నటి కెఱుఁగంగరా దిటు లమర్చు జను కాలమహత్త్వ ముద్ధురా. 4

నటి—(దటాలునఁ దెరఁ దొలఁగించుకొని వచ్చి) నాథా! క్రోధమువలదు. వచ్చుచున్నాను.

సూత్రి—ఇదేమివింత! నటీ! నిన్నెవరు పిలిచిరి?

నటి—నాథా! మీరిపుడు నన్నుఁ బిలువనేలేదా? మందిరంబునఁ బనితొందరలో నున్న నేను మీపద్యములోని కడపటిపాదమునందలి “నటికెఱుఁగంగ రాదిటె చను నంజను కాలమహత్త్వ” మను మాటమాత్రము విని యాలస్యముచేసితినని కోపించుచుంటిరేమోయని దటాలున వచ్చితిని నన్నుఁ బిలువనేలేదా? పోయెద.

సూత్రి—ప్రేయసీ! ఆఁగుము. నిన్నుఁ బిలువవలయుననియే యుంటిని. ఇంతలోఁ గాకతాళీయమున నీవే వచ్చితివి. ఇంక నాలస్యమేల నటీ! రంగస్థలాలంకారము పూర్తియైనదా?

నటి—నాథా! కావచ్చినది. ఏమంత తొందర? నాటకమారంభించుట కింకను వేళ కలదే.

సూత్రి—(గడియారమువంకఁ జూచి) నిజమే. కలదు. కాని నాటకముం జూడవచ్చిన బాలురలోఁ గొందఱు గరభ్యసుల సందడిం దొందరఁ బెట్ట వేళ మించెనేమో యనుకొంటిని.

నటి—ఈబాలురల కేలుసందడి కాని మీతొందర కాని కాలచక్రమును ద్రిప్పఁజాల వుగదా. దానికేమి. మీరిప్పు డేనాటక మాడనూహించితిరి ?

సూత్ర—రసపుత్రవిజయమను చారిత్రక నాటకము.

నటి—ఏదేశ చరిత్ర ? ఏకాలమునాటిది ?

సూత్ర—మనదేశ చరిత్రయే. ఇది పదునేడవశతాబ్దాంతమునందలి మన దేశస్థితి తెలుపు కథ.

నటి—ఇందలికథయేమి? కేవలము చరిత్రయేనా ? కల్పిత మేమైనఁగలదా ?

సూత్ర—అప్పటిచరిత్ర మాత్రకగా గ్రహించి రసపుష్టికి వలయు కల్పనల నెలకొల్పి కల్పించినకథ ఇప్పుడు దానిసందర్భ మంతయుం జెప్పుట కవకాశము చాలదు. తినఁబోవుచూఁగ రుచియడుగ నేల ?

నటి—పోనిండు; గ్రంథకర్త పేరైనం జెప్పరా ?

సూత్ర—చెప్పెద వినుము.

గీ. నలువకొలమును దీరుపఁ దెలుఁగునాటి
శాఖ పూదినపూర్వ, విశాఖపుర 'సు
షమాయనస్కూలు' నందొజ్జ, సర్వబుధవి
ధేయుఁ డతఁడు, శ్రీ యజ్ఞనారాయణుండు. 5

నటి—నాథా ! నాకిపు డేమియాజ్ఞ ?

సూత్ర—సుందరీ ! నాటకారంభమున ఋతువర్ణన మావశ్యకము గదా. చూడు మీ శరత్సమయమున—

చ. దవుదవులకొ హిమాచలము దాఁటి పయోధులఁగప్పి వానియం
దు వెలయు ఫేనసంతతులఁ గోడను వియ్యమునందె నొండికొం
డవలఁకులందుఁ జేరి వడి నాట్యము సల్పెడి రాజసింహులకీ
ర్తివసిత నాఁగఁ జంద్రిక విదిక్కులదిక్కులఁ బిక్కటిల్లెడున్. 6

నటి—మనోహరా ! మీఋతువర్ణన మతిరామణీయకము. ఇఁక నేవర్ణించిన దివిటీముందర దీపమే. ఎట్లైనను మీయాజ్ఞ నుల్లంఘింపరాదుకదా.

సీ. విమలమానస మిదేవిధమన కొలఁకులే
జలమెల్లఁ దేట నిర్మలతఁ గాంచ

రాజసింహునిచేఁ బరాభూతమౌ శత్రు
సైన్యంబన న్మేఘచయము పాఱ
వీరమాతల సత్ప్రవీణవిఖ్యాతకీ
ర్తియనంగ ధవళచంద్రికలు గాయ
దుర్గదాసరహాస్యదూతయనంగ రా
యంచ లోకసమున సంచరింప
మొగలవాహినీతతుల ముంపుఁగల కలుష
పంక మెల్లను రసపుత్రపంకజాప్తుఁ
డుడుప మెల్లమెల్లఁగాఁ దేలుచుండ శార
దాగమం బగుంగాదె? సౌఖ్యాగమంబు. 7

సూత్రి—సుందరీ ! నివర్ణన మతిరమణీయము. దీనిరూపమున నే నాటకకథ నంతయుం సూచించితివి. అదే చూడుము.

ఆ. యోగివేష మూని యోధపురీవిభుఁ
డైన దుర్గదాసుఁ డడవిరాజ
సింహు నెమకికొనుచుఁ జెచ్చెర నిటవచ్చు;
ఉవిద మనకు నిచటనుండఁ జనదు. 8

(నిష్క్రమింతురు.)

శ్రీ

# రసపుత్రవిజయము.

## ప్రథమాంకము

### 1. రంగము:— రూపనగరపరిసరారణ్యము.

[[illegible]

ఠాకూర్ దుర్గాదాసు యోగివేషమునఁ బ్రవేశించును.]

దుర్గా:— ఆహా! భగవదనుగ్రహంబున నెట్టెటో కష్టంబులనెల్లఁ గడచి భర్తృపుత్త్ర వియోగంబుచేఁ గృశించిన బాలింతరాలగు మాయోధపురేశ్వరితోఁగూడ మఱు డ నీయారణ్యప్రాంతముం బ్రవేశింపఁగంటిని. ఆహా! ఏమి యీ హిందూస్థాన క్షేత్రమాహాత్మ్యము.

సీ. అలహిమాద్రియు సింధుసూనుఁడుఁ జుట్టు
వెట్టుకోటలై పెంపుమీఱ
వర్షించు సంపూర్ణప్రవాహముల్ త్రివ్వని
పరిఖలై యచల నావలను బోఱ
అలిముంగు 'ఖైబరు' 'బోలాను' కొండకనుములు
ద్వారంబులవిధానఁ దనరుచుండ
కాశ్మీర నేపాళ కాంతారసీమలు
కేళీవనంబుల లీల నలర

బ్రాహ్మపుత్రానదీసైకతస్థలము లంటు
పట్టులును పంగళదినసుకొట్లు గాఁగ
దుర్గమంబగు 'హిందూస్థాన' దుర్గమొకఁడు
గన్నతల్లిస గాంచినకరణిఁ దోఁచు.

కట్టా ! ఇట్టిహిందూస్థానమున కీయౌరంగజేబు కారణంబున నెట్టి దురవస్థ సంభవించినది ! యుమ్మఁడగు నీయలంఘీరు పరిపాలనంబున నెక్కడఁ జూచినను సాధుజనసంక్షోభంబు తక్క వేఱొండు కాన రాకున్న యది. ఏసీమయందును వర్తకుల వినాశమును, సత్క్రియ కర్తల దీనదశయు, హిందువుల క్లేశమును, మితిలేక కన్పట్టుచున్న యవి. వీని రాజ్యతృష్ణ మేరమీఱి యున్నయది

ఉ. ఎంతటి ద్రోహచింత మది నెక్కొనియుండు దలంచి గాకు జ
స్వాంతు విదేశమున్ దఱుమఁ జూడఁగఁబూన్చె, కృతఘ్నుఁడంతటన్
శాంతుఁడుగాక పాపమతి సాధ్విఁ గర్భవతి న్విదేశమున్
దెంతటి బాధలన్ గనఁగ నెంచె కుటుంబపు రాజ్యకాంక్షచేఁ. 01

వాఁడు వీఁడు చేయనూహించిన యాదౌర్జన్యమునకు మారవాడ్వారుయోధులు మాయండ నుండఁబట్టికాని లేకుండిన, పాపము ! జ్యేష్ఠపుత్రుఁడగు పృథ్వీసింహుని యకాలమరణవార్త విని నశించిన తనపతియగు జస్వంతుని వియోగక్లేశమునఁ గృశించియున్న బాలింతరాలు, మాయోధపురేశ్వరి గౌరవము దిక్కులేయుండునా? పసికూనతో మఱల దేశమునఁ బ్రవేశింపఁ గలిగియుండునా !

ఇక్కడితోఁ గడచిగట్టెక్కితిమా ! పరమతద్వేషియును, పర రాజ్యాపహారణమార్గాన్వేషియునయిన యీవిశ్వాసఘాతుకుఁ డింక నేమియేమి దౌర్జన్యంబులం దలపెట్టి యున్నవాఁడో ? కానిమ్ము, అన్నిటికిని నా ప్రత్రాణపరాయణుండగు శ్రీమన్నారాయణుఁడే కలఁడు.

(కొంతదవ్వునడచి) కటకటా ! నడికి రేయియైన బాటసారులు నిరాఘాటముగాఁ బ్రయాణముచేయనగు నీబాఁట లిపు డెంతహీనదశకువచ్చినవి.

సీ. మోటుపాఁతల జాగుముడి మెడల న్వైచి
గొంతుల నుక్కు తగ్గు లోకవంక
కొండబాటలఁ గాఁచియుండి పథికులై
చెండాడు పిండారిదం డొకదెస
గొల్లుగొల్లునఁ బల్లెటూళ్ళపయింబడి
కొల్లఁగొట్టెడి భల్లకోటి యొకట
నిల్చి బలవంతగాఁడ్ర గొక్కియిక్కల నక్క
చేరి యి 'నిక్కాయి' ఠొక్కదోచు

సాధుజనులను బాధించి సమయఁజేయు
వెఱకదీమసి యుపయోగించు లోఁబ
బాటసారుల పల్లెలు మూటలుగొను
దారులను గొట్టు దొంగలదండు లోకట. 11

అదిగో! అదియేదో దొంగలగుంపువలె నున్నది.

[అంత దొంగలగుంపు ప్రవేశించును.]

మొ-వా—అరే! పిచ్చోడా! దొంగతనంగొప్పా? దోఁపిడిగొప్పా! నువు సదువుకొన్నోడివి సెప్పుమా.

రెం-వా—ఓరి పెద్దోఁడా! ఏది పెద్దో నాకు తెలీదుగాని మన పెద్దయ్యోరొక్క సుద్ది సెప్పినాఁ డిఁమువురా.

మొ-వా—అదేటోరియి.

రెం-వా—

ఆ వె. దొంగతనముకన్న గోఁపిడీయే పెద్ద
చాని పెద్ద యింటి దాని కన్న
కల్లుకన్న పెద్ద గనమైన చారాయి
యిచ్చదాని నాను యిఁకర నేను 12

మూ-వా—పెద్దయ్యోరనఁడా? ఆడిజీఁవ్వగొయ్యా ఈ సుద్దెంతముద్దుగా సెప్పినాఁడా.

రెం-వా—ఓరి నీబుద్ధిగూల! పెద్దయ్యోర్నరగారా! పల్లెటూళ్ళ గొల్లగొట్టడానికి పంచాంగం సెప్పు బాపనయ్యోరుగాడంటారి

మొ-వా—ఓరి నీగొంతుగ్గొయ్యా! అయ్యోరు మూత్తగనాల బాపనయ్యోరారి? ఆడి మాట శిలాచ్ఛగాలారి! తప్పక దోపుడే సేతామారి.

మూ-వా—పెద్దోడా! నువ్ సెప్పు సుద్ది సరిగాని మరొకటుందిరా. ఇప్పుడే కానలోన మనపానాలమీదికి రాజసింగొకఁడు దిగుచున్నాడంటరా ఈ కాటిలోని గాకర్లమూఁక లీకాని కోని జోక కాగలేక కాదంటారి సీకాకుపడి తోకముడుచుకొని పటాపంచలయి పారిపోనారు

దుర్గా—ఏమి! రాజసింహుఁడీప్రాంతమునందే యున్నాఁడా! అదృష్టవశమున నేఁడు కుతీఁగా కాలండాఁసినగి

చెంచోడ—అవునోరి మరిసిపోనాను అయితే మనమీపొలిమేరదాటి పోన పోన జసవంతయ్య దేశానికి పోదాంరా. ఆడిప్పుడు దేశంల్లో లేడు. మనాటలు సాగుతాయేమో!

పిచ్చోడు—అదేంటారి! చెంచోడా! బుద్ధిలేనాలోచన. ఆడుమాత్రిం మనోడికన్న మంచోడారి!

సెర్డో—ఓరోరి మీబుద్ధులుగూల. ఆడు మొన్న కాబూలులో సచ్చిపోనాడు కాదంటరారి. ఇప్పుడు మొన్న కాబూల్లో పుట్టిన వానికూన కిసంపోయ్యడానికి పాదుసాగారి యాలోసనంటరా!

దుర్గా—అక్కటా! ఆజసవంతుని సంతానముపయి వీఁడేంతికసి వహించియున్నాఁడు. ఆఫ్ఘనులచే మడియునని కాబూలు దండయాత్రకు జసవంతుని గోలి, ఆతని జ్యేష్ఠపుత్రుఁడగు పృథివిసింగు నొకమిషచే ఢిల్లీకి రప్పించి, కపటసత్కార మొనరించి, విషవస్త్రంబులొసఁగి సంహారించె. తదనుజుండగు నీతనుఁగుని పసికందునకు విసంబిడ యత్నించుచున్నాఁడఁట అక్కటా! వీఁడెంత నిర్దయుఁడు!

తే. గీ. తండ్రికి విసంబు నిడి చెఱఁ దఱచి చూపె;
అనుజులం గూల్చి సామ్రాజ్య మాక్రమించె;
మేలుచేసిన జస్వంతు బాలుగూల్చె,
తుదకుఁ బసికందు విష్ణువుఁ దునుముచుండె. 13

కానిమ్ము; వీని యీపాపుపన్నాగము సాగకుండ బాలుని మేనమామగారి యింటికి నుదయపురమునకుం బంపియుంటిమిక దా! పయిసంగతులుగూడ వినియెద.

మొ-వా—ఇదిగదిగో? మానిసిజాడరా!

రెం-వా—అవునారి! దారికాయురా! దోసుకోరా!

మూ-వా—ఓరోరి! పిచ్చోడా! గోసిపాఁతలేని గోసాయి; యీఁడికాడేటుందిరా దోసుకోడానికి.

మొ-వా—అటుకాదురా! పట్టు పట్టురా.

(దొంగలు దోఁచుకొన యోగిని సమీపింతురు.)

దుర్గా—(దండములో గుప్తపఱచిన కత్తితీసి త్రిప్పుచు) ఓయుప్కృతసస్కారులారా!

పంచ. దురాత్ములార! రండు మిమ్ముఁ ద్రుంచి పుత్తెంచెదన్, జ
నట్రాల్ళకేల్ల బుద్ధిరా విశాలవృక్షశాఖఁ బ

లుఱుంగినంతఁ ఘోరతంబుఁ గూర్చువాఁడ, నింక మీ
కరంబుఁ జూపి కాచికొందు దోర్బలంబు కల్గినన్. 14

దొంగలు—బాబో రక్షించండి రక్షించండి (అని కాళ్ళపైఁబడుదురు.)

దుర్గా—ఓ పాటుఁబోతులారా! మీధైర్య మింతలోనె పోయెనా? నే నడిగిన ప్రశ్నలకు సదుత్తరంబు లిండు; మిమ్ము రక్షించెదను.

దొంగలు—సిత్తంబాబూ—సిత్తం—ఏలాగైనా యీముప్పుఁ దప్పించి తప్పుచెమించండి బాబయ్యా.

దుర్గా—ఓరీ! నీవు వీరికిఁ బెద్దవా? ఇందాఁక రాజసింహుఁ డిక్కాననలోఁ దిరుగుచున్నాఁడంటివే. అది నీకెట్లు తెలిసె?

పెద్దోడు—బాబ మీపాదాలాన. ఇక్కడి సంగతులన్ని నా బంట్లెప్పటి కప్పుడు ఆచోకి యిస్తూవుంటారు

దుర్గా—సరియే. వీఁడెవ్వఁ డిందాఁక జస్వంతసింహుకుమారునకు విషప్రయోగముఁ జేయఁ బాదుషా ప్రయత్నించు మనట్లు వాక్రుచ్చె?

రెం-మూ—అది మాకు తెలు బాబూ! అది మాకు తెలు.

దుర్గా—ఛీ. దాఁచక చెప్పుడు- చూచితిరా నాకరవాలము?

పెద్దోడు—ఈయయ్య మంచోడు; తెల్సిందిదాసక చెప్పుకోస్తా బయంనేదు.

మూ-వా—బాబో. నే యోదపారంపొంత నొక కొండగుహలో యిగ్గటు తురకోళ్లే కాంతె మాడుకోనుచుండగా యిన్నాను.

దుర్గా—సరే, మాకు మీరు భక్తులైయుందురని బాసచేయుఁడు. మీకభయం బొసంగెదను.

దొంగలు—సిత్తం (అని పాదములఁ బట్టి ప్రమాణముఁ జేయుదురు.)

దుర్గా—మే మింక మిము నమ్మినారము. ఓరీ! నీవు రూపనగరంబునకుం బోయి విశేషములం గొనితెమ్ము. ఓరీ! చెంచోడా! నీవు మోఘపురంబునంగల వింతలారసి రమ్ము. ఓరి పిచ్చోడా! ఉదయపురంబునకుం జని రాణావారి కోటలోని సంతోంగతుల నెఱింగి రమ్ము. పొండు. మీరు రూపనగర భైరవాలయమున మాకై వేఁచియుండుఁడు. (దొంగలు నిష్క్రమింతురు.) * * *
ఈ దొంగలవాయకుఁ డీయాటవికుల కేడుగడయని తోఁచుచున్నయది. ఆటవికులగు వీరు బత్తి కుదిరినఁ గుత్తుకల నుత్తరించియైన నిత్తురు. ఇప్పు డెక్కడేని సత్యమన్నది యున్నచో నది యమాయికులగు నాటవికుల యొద్దనే; కాని

యాగ్రజన్ములమని విఱ్ఱవీగు నాగరిక శిఖామణులలోఁ జాలమందికిని సత్యమునకును స్వర్గమర్త్యలోకముల కున్నంతదూరము. అయ్యో ! సత్యదేవతా!

సీ. వెలయాలి యెంగిలి మెసవుచుండెడువాళ్ళ
గడుమూఢ నొల్లక వెడలినావా!
కూటికి వాసించి కూటసాక్ష్యము లిచ్చు
నాటకీయులఁ గని దాటినావా!
బలితంపు గుబులుకంపు పలువిప్పఁగనె గుప్పు
మను ధరింపఁగలేక యరిగినావా!
పొగగొట్టుకంపు సైపఁగలేక పరుబాఱి
వ్రణముగ్ నీవు పోయినావా!
సత్యదేవత! నన్ను మాలిపుట్టు,
భరతఖండాన వేఱేఁ ప్రజలు లేరె?
బ్రాహ్మణులజిహ్వాలన్నియుఁ బాసపడెనె?
నీకు నివసింప నెక్కడ నెలవు లేదె? 15

ఇప్పుడీనీతులకుఁ గాలమానౌచు క్రూరసత్వశరణ్యమగు మహారణ్యము దాఁటి యిప్పుడొక పురపరిసరమునకు వచ్చియున్నారు. ఆహా! ఈప్రాంతములయందీత స్వల్ప కాలములో నెంత మంచిమార్పులు కానంబడుచున్నవి.

సీ. అనుపమానదయాబ్ధియైన యుపకారవైద్య
శాలలా యివి వధ్యశాలలయ్యో
బాటసారులకు వసతిఁ గట్టిన చావ్వ
పాకలా యివి కల్లుపాకలయ్యో
దారిఁబోయెడువారు దప్పికఁ దీర్చు
కుంటలా యివి పీనుగపెంటలయ్యో
సరసాయముగ వర్ధిల్లఁ జనంగఁ బండి
దారులా యివి మహామార్గులయ్యో

పసులఁ గని మసఁగు కసాయివాండ్రి వలన
శక్తిఁ బూజించు పాషండ సమయమునందు
గొంతుముడి నొక్కి చంపు తగ్గు పోతుల న
ముల్లెలందోఁచు తెరువాట్లు మూఁగ వలన. 16

అప్పుడే సాయంకాలము కావచ్చినది. సత్వరంబుగ రూపనగర భైరవాల్యముం బుఁ జేరుకొనవలయును. భగవదనుగ్రహంబున నెట్లయిన నుదయపురోదయగిరి నుదయించిన ప్రచండభాస్కరుని రాజసింహుని దర్శనము లభించిన మహ్మాదరించియున్న యవనతమసరాశులు నిమిషమాత్రములో నశింపక యుండునా?.................. సాయంసమయమున నీప్రాంతమందలి యీసందడి యప్పుడే యూరిపొలిమేరం జేరుకొంటి నని చెప్పకయ చెప్పుచున్నది

సీ. పక్షు లుబ్బగ లేఁతపచ్చికఁ దినుచేళ్ళ
గముల లేఁగల మెడ చిఱుగంటల సడి,
చిఱుగంటసందడి చెవులకు పండుగాఁ జేయు
సందెమల్లెల వాలు గంధ కముపు,
ఆలమందకదపు గోలకొనుచు వచ్చు
వేళఁ బాడెడు గోపబాలకులును,
గోపబాలకులు చెల్లాపుండ వంచించి
వెన్నల దొంగిలు పిట్టగుములు,
పిట్టగుములు వెన్నల నోటఁబట్టి కంక
పుల కిరుస్సుల బారుగోరులను దీర్చి
గూండ్లకుం గొనికొనిమసలుచుండు,
పొందుగాఁ గ్రిక్కిన వాడల పోలుపుఁ దెలుపు. 17

కావున త్వరితముగఁ బోవలయును.

(నిష్క్రమించును.)

## 2 రంగము:— మానసనగరప్రాంతకాంతారము

[విమలయు, తత్సహోదరియగు కేసరియు, వారిచెలులగు మంజరీచంద్రిభాగలును ప్రవేశింతురు]

కేసరి— చెలీ! విమలా! ఈకొలనికెలంకులంగల యీవిటపపడవల యాందోళనముం దిలకించితివే?

ఉ గట్టున నున్న చెట్టులకుఁ గట్టటచే గిటికిఁదాఁటి యింక దా
మెట్టులఁ బోవలేక కి నీదెస కొందెస కూఁగులాడు నీ
చిట్టికలంబు లంతిపురిసీములఁ దాఁగి గవాక్షమార్గముల్
చుట్టెడి రాణివాసముల చూపులపోలికఁ జెంగలించెడున్. 18

విమల— సోదరీ! కేసరీ! ఇది నీకు నత్రాంతు ననుదినము ననుభవసిద్ధమేగదా?

కేసరి— విమలా! ఎవరికిమాత్రి మనుభవసిద్ధముగాదు?

మంజరి— (కమలాకరముచేతితోఁ జూపుచు) ఈప్రసంగమున కేమిగాని యీకమలాకర సౌందర్యము కనుఁగొందము రండు. (పరికించిచూచి) చూచితిరా మిళిందుని సందడి!

విమల— అవునవును. విడివడిన పూరేకుల పడవెక్కి నౌకాయాత్ర చేయుచున్నాఁడు.

చ పడఁతి! మిళిందనాముఁడగు పశ్చిమదేశపువర్తకుండదే
వడివడిఁ దమ్మిరేకు పడవన్ మధుకోశపరాగవస్తువుల్
జడిగొని నింపి యెక్కి తెరచాపల విప్పి సమీరనావికుం
డుడుగక మోడఁగప్పఁ జను దవ్వను చూచుచుఁ బోవ యాత్రికై. 19

మంజరి— విమలా! నీయుపమాన మతిసమంజసము.

కేసరి— చెచ్చెలులారా! మన మీయారామరామణీయకముం గని మైమఱచి పురంబు వెడలి కడుదవ్వు వచ్చినట్లున్నది.

మంజరి— అమ్మా! చాలదూరమే వచ్చితిమి.

విమల— చెచ్చెలులారా! అబలలమగు మన మిచ్చో విచ్చలవిడి విహరించుచు మసలిన నెటునుండి యేమువచ్చునో? కాలము బాగుగానున్నది కాదు.

కేసరి— ఓసి బేలా! విమలా! నీవెంతభీరురాలవే. సహస్రసహస్రమండలచండశాసనుం డగు నలంఘ్యరు పాదుషాకుఁ బట్టమహిషినైన నేను నీయండనుండ నిన్నెట్టిదుం డగుడైనఁ గన్నెత్తి చూడఁగలఁడే?

విమల—అక్కా ! క్షమింపుము. నీయందనుండుటచే నాకు మతింత—

కేసరి—విమలా ! ఏమినీమాటలేటు ! మాటకారితనని నోటికివచ్చినట్లెల్ల సూటిమాటలు వదరుచున్నావు ఇదియేనా నీవు పెద్దలయెడఁ జూపఁదగు గౌరవము ? కూపస్థ మండూకమువలె నంతిపురంబె బెడఁబాయకుండు నీకు మర్యాదల తీరులును, నాగరికత రీతులు నేమితెలియును.

విమల—నత్తగుల్లలోని నత్తవలె నత్తవారింట క్రొత్తఘోషాపద్ధతి నత్తియుండు మత్తకాశినులకుఁగాని నాగరకత మాకెక్కడిది ?

కేసరి—విమలా ? చిన్న నోటికిఁ బెద్దమాఁట లనునట్లు నోటికివచ్చినట్లెల్ల వదరి నన్ను రేఁపకుము.

మంజరి—విమలా ! చిన్నతనమువలనఁ దెలియక యక్కసమాటలాడి యక్కయ్యగారి మనసు నొప్పింపం బ్రయత్నింపకుము

కేసరి—మంజరీ ! దాని కీమనసు నేఁడు పుట్టినది కాదు కావుననే దీని సరకుసేయను.

మంజరి—అదియేకదా మీబోఁటి యుదారవంతుల కుచితధర్మము.

కేసరి—మంజరీ ! ఇంక నెంతసేపో వేళ కాలేదు మన మూ కాసారతీరముం జేరి కొంతతడవాటపాటల వినోదించి, పిమ్మట జలక్రీడల నోలలాడి, మఱియుం బోదము.

మంజరి—చిత్తము. అలాగుననే. ఏయాటలాడి వినోదింతము ?

కేసరి—ఒక క్రొత్తయాట. రాజు రాణి యాట.

చంద్రి—రాణి యెవ్వరు ?

కేసరి—రాణి విమల.

చంద్రి—మఱి రాజో-

కేసరి—రాజుమాట కేమిలే మనలో నెవరో యొకరు కావచ్చును.

విమల—నేనీ యాటాడను.

కేసరి—ఆడక తప్పదు.

విమల—తప్పక బలిమిని మెడ ముక్కెదరా యేమి?

కేసరి—ఆడినం దప్పేమి ? దానివలన ముప్పేమి ?

విమల—తప్పో! ఒప్పో! నామనస్సొప్పనిపని నేఁ జేయను.

మంజరి—పోని. జలక్రీడలో !

విమల—సరే.

(అందఱు నడచుచుండ విమల కొలని కెలఁకుననుగల పూఁదోటంజూచి) సుంద

రులారా! ఈతోట యెంత యందముగానున్నదో చూచితిగా? ఈపూదోట కేరాజ పుత్రికాప్రమదావనములోని పుష్పవాటిక యైన సాటిరాఁగలదే ?

కేసరి—చెట్టుమొగ మెఱుంగనివాని కాముదపుఁజెట్టే మహావృక్షమంట.

ఆ. వె. చీఁకు [illegible] బడుచు, చి
కటుఁ గో [illegible] మోఱు [illegible]
సాటిలేని పూఁ[illegible]గోటయంచు నే
ం చపిద్ద[illegible]టఁ జూచినావు? 20

మాకోటలోని మేటిపూఁదోటలఁ జూచిన నేమనుకొందువో ?

విమల—ఎప్పుడును నాయభిప్రాయము మాఱదు.

చ. పలుకులి కే? నే[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] ని
[illegible] [illegible] [illegible] యా
కొలను [illegible] సాటివచ్చునే? 21

కేసరి—మంజరీ! నీ వొకపరి నాతో ఢిల్లీక వచ్చినప్పుడు రాజనానామందిరమును, దానిప్రాకారమును [illegible] దాఁ అచ్చటి చిత్రవిచిత్రములగు జలయంత్ర [illegible]ములును, అతిస్వచ్ఛమగు చంద్రకాంత శిలావేదికలును, వయోల, అచ్చటు నున్న పలుగకముల పూలమొక్కలును, ఈభూమండలమం దెచ్చటైనఁ గలవే?

విమల—ఎన్ని వన్నెచిన్నె లెగువుదెచ్చుచున్న నేమి ? నైసర్గికపు [illegible]ణమునకుఁ దీసికట్టే

చ. చెలువగు [illegible] [illegible] [illegible] నోరునే? ఆ[illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]నే? హరివిల్లు[illegible] వం
కలు [illegible] [illegible] [illegible]ము? పూచినమా[illegible]తి [illegible]
వలయునే? నై[illegible] [illegible] [illegible] విభూష[illegible] నోరునే? 22

మంజరి—అవును. చిన్నదైనను [illegible] చక్కగాఁ జెప్పినది ఆవల వేళమించును. సత్వరంబుగ జలక్రీడకుఁ బోవుదము రండు.

(నిష్క్రమింతురు)

[అంత మాఱువేషమున నుదయపురపు రాణాయగు
రాజసింహుఁడు ప్రవేశించును ]

రాజసిం— నే నుదయపురంబు విడచి, అప్పుడే మూఁడుదినంబులైనది. అచ్చటి రాజకీయ వ్యవహారము లెట్లున్నవో? నాపంచప్రాణంబులు నాచిన్ని మేనల్లునిపై నుంచి వచ్చితిని మా యక్క గోదావరీశ్వరి కిదివఱకు సంభవించిన యాపదకుం దోడు మహోపద్రవ మేదియో రానున్నది కాఁబోలు. లేకున్న తనముద్దుపట్టిని నా యొద్ద నేల పుత్తెంచును? కానిమ్ము. ఆపదలు కాపురముండవు...............
అబ్బా! సూర్యతాపం బతితీవ్రముగా నుంటచే దాహబాధ మిక్కుటముగా నున్నది.

చ అవి సుకరాంబుపూర్ణియ్యెడి ఘుమ్మటరమ్మై చలంటరేఁగె; ఇ
ల్లిదె పుష్పగుచ్ఛముల నెనను నేగునప్పగావళి నీటిభ్రాంతి దెచ్చే;
పెదవుల నాల్కలన్ నుడగ వెల్లువఁ గార్చెను లేళ్ళు నీడలన్;
కదలఁగ పిట్టగూఁటి నదిగాంభువులు నగ్గిపొద్దు వ్రాలినన్. 23

.......................................అదిగో. ఆకసమున శరత్కాలమేఘంపుఁ దునుకలో యనునట్లు బారుబారులుగఁ బాఱుచు కొంగలసమూహము ముంగల నొకసరోవర మున్నట్లు తెలియఁజేయుచున్నది కావున దీనిజాడనే పోయెదను. ఆహా! ఏమి యీశీతలవాతపోతంబుల మహిమ ఈమందమారుత మా సరోవరరాజంబు మీదనుండియే వచ్చుచుండనోపు

ఉ. శీతలవారిపూరసరసీరుహతీర్థ్యసితనాన్నోలి, మో
హోత్తమ పద్మపరాగమనోజ్ఞసుగంధము లావి, యూనపం
జాతిగురుత్వసంపదుఁడఁ చందనము మందగమన సుశ్రీ, యీ
శీతలవాతపాంథుఁ డిటుఁ జేరఁ బథశ్రమ మాయు నాయురా. 24

నే నిదె యీసరోవరముం జేరి నీరము గ్రోలివచ్చెద.

(కొంతదవ్వు నడచి వెనుకకుఁ దగ్గి) ఇం దెవ్వరో జవ్వనులు జలక్రీడలాడుచున్నట్లున్న దే- ఇటు చనుట భావ్యము కాదు. ఈ చెఱువుకిందిఁ పూదోటలోని జలయంత్రమునకుఁ బోయి దప్పి దీర్చుకొనియెద (పోయి) అక్కటా! నీరుండు జలమున్నట్లు కనఁబడదు పోనిమ్ము చల్లని యీమామిడిక్రింద విశ్రమించుతును. (అని పరుండును)

[విమలయు మంజరియుఁ దామరాకుదొన్నెలతోఁ బ్రవేశింతురు.]

విమల—నెచ్చెలీ! మంజరీ! కేసరి జలక్రీడ లింకను ముగియలేదా?

మంజరి—లేదు. నేఁడు కేసరి కుంజరి యయినది.

విమల—ఇదేమే? నీమాట నాకర్థము కాలేదు.

మంజరి—అమ్మా! మర్మమేమియు లేదు. సరోవరంబునఁగల తామరపువ్వులు కోసికోసి తనివి చెందక నేఁడు మన కేసరి వానిపాలిటి కుంజరియైన దంటిని.

విమల—ఇది యేమీ నీభావము. కేసరివచ్చుదనుక మన మాకేళీవనంబున వేచియుందము రమ్ము (రాజసింహుఁడు పరుండు చోటునకు సమీపించి) చెలీ! ఈ మంజుల నికుంజపుంజముల సందుననుండి యాగుజ్జుమామిడిగున్న తిన్నెవంకఁ జూడుము.

మంజరి—(చూచి) అమ్మా! ఎవరో పురుషులు విశ్రమించినట్లున్నది.

విమల—ఆజగన్మోహనమూర్తి యెవ్వరైయుండునే?

మంజరి—ఎవ్వరోగాని యీ వయసుకాఁడెంత యందముగా నున్నాడమ్మా కోమ్మా ఇటు రావమ్మా చూచెదవు గాని

విమల—మంజరీ! మనము పురుషులం జేరి మాటలాడరాదు. పాప మీతండు ప్రయాణంపు బడలికచేఁ గడు బడలియున్నట్లు కానఁబడుచున్నాఁడు. ఈతం డెవ్వఁడై యుండునో?

మంజ—నేను వీని నిదివఱ కెన్నఁడును జూచియుండలేదు కాని యొకవేళ మనయుదయపురపురాణావారగు రాజసింహుఁడు విన్నఁజూడఁ [illegible]—

విమల—చాలు. నీపరిహాసములు. నీతో మాటలాడుటకే భయము. ఎక్కసక్కెముల కారంభింతువు.

మంజరి—నెచ్చెలీ! హాస్యము కాదు. ఇప్పుడీప్రాంతమునందు నల్లగల నాపినేయు రాణా వారు స్వేచ్ఛముగ మాఱువేసమునఁ దిరుగుచుండిరను కింవదంతి కలదు.

విమల—మంజరీ! నీవెంత మాయలమారివే. దానికేమిగాని కేసరి యింకను రాలేదు సత్వరంబుగఁ బురంబుఁ జేరవలయుఁగదా.

మంజరి—అయిన నేఁబోయి తొందరపెట్టి కేసరిం దోడ్కొని వత్తుఁగాని నీవిందే యుండుము.

విమల—అమ్మగొయ్యా! నీవు వచ్చుదనుక నేనొంటిగా నిట నుండఁగలనా?

మంజరి—అమ్మచెల్లా! ఎంత భీరువాలవే? నిమిషమాత్రములో వచ్చెద నాగుము.

(నిష్క్రమించును.)

విమల—(తనలో) గాఢనిద్రాసక్తుండగు నీసుకుమార సుందరాకారుం డెవ్వఁడు? నిద్రావస్థయందుఁ గూడ నీసుందరాకారుని చంద మెంత యానందజనకముగ నున్నది! ఈతని తీరుఁజూడ నెవరో రాకుమారుఁడుగాని సామాన్యుఁడగు బాటసారి కాఁడని తోఁచుచున్నయది. ఏలయన—

చ. ముకుళితమైన కన్నుఁ గవ యపూర్వవిలాసము గూర్చు మోముద
మ్మికి, చిఱుచెమ్మటల్ నుదుటిమీఁదను గుత్తులుగుత్తులై కొనన్, మా
టికి వడివచ్చు నూర్పులజడిం దెలుపు, న్ముఖచాయ కందగా
ద్ధరణి నిగిడ్చెఁ బ్రస్థితి ప్రవాసక తెల్పును సౌకుమార్యతన్ . 25

ఒకవేళ మంజరి వినిన కింవదంతి నిజమై—

బాటసారి—(కదలి) ఆహా!

విమల—ఈతం డేదియో మాటలాడుచున్నట్లున్నది!

బాట—ఆహా! ఈదాహబాధ భరింపశక్యముగాకున్నది. అక్కటా! దాహము! తాపము! దుర్భరము! దుర్భరము!

విమ—అయ్యో! ఈయువకుఁడు మిక్కిలిదప్పిగొని కడుబడలి సొమ్మసిలియున్నట్లు తోఁచెడు. పోయి పానీయ మొసంగనం గల్పెదను (అని తామరదొన్నెలోని నీరిచ్చి దూరమున నిలిచి) మంజరిచెప్పినశ్లోకవేద్యుఁ డితఁడే, ఉదయపురీశ్వరుఁ డేమో! అయిన నేమి?

రాజ—(జలముఁ గ్రోలి, సేదదేఱి)

గీ. మును సుధారసమును జగన్మోహిని సుర
వరులకు నొసంగి మృత్యుభయంబుఁ బాపినట్లు
శీతలజలాసనముఁ బునర్జీవిఁ జేసె,
ఈజగన్మోహినీదేవి యెవరో చెపుమా? 26

విమల—(మోమువాంచి యొకప్రక్క దమాటున నిలువఁబడును.)

రాజ—ఇప్పుడే జలక్రీడ చాలించివచ్చిన యీనవలావతీరోచుణి నవలావణ్య మెంతమనోహరముగా నున్నది.

చ. అఱనిడి జాఱు వేణియుముడి, ఆముడిమీఁద నమర్చినట్టి తా
మ్రేటి పటలంబుఁ జుట్టి యుపశిఖలకుం దిగి రేఁగుముంగురుల్
కనఁగినపూవుమేలి ముసుఁగొత్తి చెలంగుచు సేత, గాత్రమందే
దగుతడి జలకంపు లాని కప్పుచు సంగ జేరెనొప్ప చెప్పెడిన్ . 27

విమల—ఆహా ! ఈసుకుమారసుందరాకారునిం గనినది మొదలు నామది కుదురు పడక యొకవిధమగు వికారమునకు లోనైనది. ఈతని శరీరలావణ్యమనోహరత లును వ్రేలిశిఖాంగుళీయకమును మహారాణాయని తెల్లము చేయుచున్నవి.

రాజ—ఈరమణీశిరోమణి రూపుఁ గాంచఁ గన్యకామణివలెఁ గాన్పించుచున్నది. ఈమె నీకరణి నన్యాపదేశముగాఁ బలుకరించి చూచెదను.

చ. ఇనుఁ డడె పజ్జనే కలుగ నేటికి మోమాటువంచి వావు ప
ద్మిని! మొగమెత్తి లోనఁగలతీయని తేనెల నానునో యిచుం
డసియెడు భీతిచేఁ గలనో యటుగా నటుఁ దిప్పినావొ! లే
క నృపమరాళ మేచి యుచితంబుగఁ బల్కు నటంచు వంచితో? 28

విమల—ఏమి యీమనోహరవాక్చాతుర్యము ! పద్మినియను మిషచే నన్నే సంబోధించి 'ఇన, నృప' శబ్దముల ప్రియుండననియు రాజుననియు సూచించెఁ. కాన నిఁక సంశయింపఁబనిలేదు. నేను నన్యాపదేశంబుగానే పల్కెదఁ.

ఆ. వె. రాజహంస! నీవు రాణివాసమునందు
గోపగంబు జూడఁ బోవు దిక్కులేదె;
నెట్టి నగరి పద్మినిచెలువమ్ము నరసి
నమ్మి మానసమున మునుఁగు వేచు? 29

రాజ—ఈబాల యెంతమాటనేర్పరి ! సరోవరమునందలి పద్మిని రాజహంసను పొచ్చరించునెపమ్మున నాతోఁ దా ముచ్చటింపుచున్నది. ఈమత్తకాశిని నర్మోక్తుల కనుగుణంబుగనే ప్రత్యుత్తరమియ్యవలెను. ఓపద్మినీ కాంతా ! నీవెంత బేలవు?

ఆ. వె. మానసమునఁ గాదు మందాకినినె లేదు
నీకు మాఱు పద్మినీకమాంత
పరమహంస నేని మరులుకొల్పెడిదాని
మఱచి పోవు నెట్లు మానసమున 30

విమల—ఆహా ! ఏమి యీమనోహరవాక్చాతుర్యము. పలికించినకొలఁదిఁ బులకండము లాలికింపుచున్నది. ఓరాజహంసమా !—

మంజరి—(తెఱలోనుండి) నెచ్చెలీ ! విమల ! అశ్వముల నాయత్తముచేసితిని. సత్వరమ్ముగ రమ్ము.

విమల—(తనలో) అయ్యో ! నాలిముచ్చువలె నీనెచ్చెలి యింతలో నెచ్చటనుండి

వచ్చినది. (పరికారికముగా) మంజరీ! ఇదిగో వచ్చుచున్నాను. కూంత వేటుదూ
రంబుననున్న మనరూపనగరంబుఁజేర నింతతొందరయేల?

రాజ—ఈచక్కెరబొమ్మ నన్ను విడిచిపోవుంగాఁబోలు ఈమావికొమ్మతో నొకచిలుక
తెలుపునెపమ్మున నాకృతజ్ఞత నీమెరుఁ దెలిపెదను.

గీ. ఎండవడి నెండఁబడలి సొలయుండఁ జేరు
కొని సుఖంప నీమావిల్క కొదవు వచ్చె
భాగ్యవశమునఁ నీ ప్రాపుఁ బడసి బ్రతికె,
అమితఫలసిద్ధి నీకగు నలఁతిగొమ్మ! 31

విమల—(తనలో) హాయి! హాయి! ఎంత చతురత!
ఓరాజకీరమా!

గీ. పలుకుపలుకుఁ దేనియల్ గులుకు మొలకఁ
గులుకు చెలువంబు గనుఁగొనె బుఁగ్గి గాచుచుండ
వలచివచ్చిన మేటి రాచిలుకకొడుకుఁ
గూడు తఱిగాదె ఫలసిద్ధి కొమ్మకేని 32

మావికున్నతిన్నెపైనున్న యోరాజకీరమా! నిన్ను విడిచిపోఁజాల. అయినను
నెచ్చెలులు వేచియుండుటచేఁ బోకతప్పదు మెలవోసంగుదేని పోయివచ్చెదను.
(నిష్క్రమించును.)

రాజ—అయ్యో! ఈసుందరి యిచ్చోటువాసి పోయెరే! దుఃరూపవతి సురూపసం
పద. సురూప సంపద నిరసించు నీజవరాలి భాషపరికటన చతురత. ఈమచ్చ
కంటి యిచ్చటినుండి పోయినను నామె రూపముమాత్రము నాహృదయము
నచ్చోటినట్టున్నది

చ. జిలిబిలి పైటకొంగు కొనచేతను బట్టను మోముగోము కే
వల మగుపించునోయనుచుఁ బ్రక్కన మోమొకయింతవంచి గు
బ్బలపొగ రంకురంబు పలెవాటున నీటుగ మూతి యోర
చూపుల నెరి నాఁడ చూపులను బుచ్చి హరించెను నామనోధృతిన్.

అయిన నీమెదర్శనము మఱల లభించు టెట్లు! లభింపకేమి? తనపురం బనతిదూర
మునసే కలదని నెచ్చెలితోఁ దెలుపు నెపమున నీగరిత నుడివెనుగదా. నేను నచ్చటికే
పోయెద. (నిష్క్రమించును.)

శ్రీ

# రసపుత్రవిజయము.

## ద్వితీయాంకము.

### 1 రంగము:—రూపనగరములో నొక వీథి

[పూలసెజ్జ చేతఁబట్టుకొని విమల చెలికత్తెయగు మంజరి ప్రవేశించును.]

మంజరి—అయినను కేసరీబాయి కంతకార్పణ్యము తగదు. తాఁజెడ్డకోతి వనమెల్లఁ జెఱిచినదన్నట్లు తా కులభ్రష్టయైనది చాలక హైమవతీపదారవిందసేవాతత్పర యగు సహోదరిం గూడఁ జెఱుపఁ గంకణముఁ గట్టుకొనినది. వీరిలో నెవరి ప్రతిజ్ఞ సాగునో కదా. సహోదరీమాత్సర్య మింతయేని సరకుచేయక విమలయు నిర్మలమానసయై కాత్యాయనీదేవి పదకమలంబు లేమరక గొల్చుచున్నయది. ఆశంకరార్ధశరీరిణి భక్తజనవశీకరిణిగదా.

[అంత హితదాసుఁడను నొకవృద్ధకంచుకి ప్రవేశించును.]

హిత—ఓసే! మందరా! ఏమే నీకంతతొందర? కొలువు చాలించినంతమాత్రనే నీ కింతపొంచ నైతివే? పిలిచిన వినిపించుకొనకున్నావు. నిజముగను నిన్ననవలసిన పనియేమి

గీ. తెలుపు మదోద్యోగమును జేసి తరుణి నేఁడు
కొలువు జాఱుదొంతు వెనవె లోకులు ప్రసేవ;
నున్నయది యూడ, పిలిచిన నుత్తరము రాదు,
ఇదిగదా లోకవృద్ధుల కెల్ల పృథ్విని. 34

మంజరి—తాతా! నీచూఁపుమందనపుఁజీకాకు నాపైఁ జూపకుము. నేను మందరను కాను. దానిసహచరినగు మంజరిని.

హిత—ఓసీ! నీవు మంజరివా? పోలికనుబట్టి మందర వనుకొంటిని.

మంజరి—ఇది మాపోలికలలోపము కాదు. ముదిమిచేఁ గొలితిప్పట్టలేని నీలోపమే.

హిత—అదిగో నాముదిమి నాక్షేపించుచున్నావు ఇంతకు నిన్ననఁబనేమి?

ఉ. కన్నులు కానరావు; మఱి కాళ్ళు రవంతయు సాఁగ; వీచెవుల్
తిన్నఁగ దేనినైన వినలేవు; కరంబులు పట్టుఁ దప్పు; ప
ళ్లన్నియు నూడు; నింద్రియములన్నియు మించినశత్రులౌనన్
నిన్నన నేమికార్యమగు నేరము నాముదిరూపుదేకదా. 35

పోనిమ్ము. ముసలితనముచే నాకుఁబలె నడివయసుఁదనముచే నీకును నింద్రియములు స్వాధీనము గాకున్నవాయేమి? మాటాడ వినిపించుకొనవు. ఇందాఁక నేమట్లు గొణుగుకొనుచుంటివి?

మంజరి—ఏమియులేదు, వడ్లగింజలోనిది బియ్యపుగింజ. తాతా! ఆఁడువారి యుబుసు నీకేల?

హిత—ఓసితొత్తా! పడుచుఁదనపుగరువాన మిడిసిపడి గడుసుమాటలాడక సరిగా నుడువుము, అంతిపురమునందలి విశేషము లేమి?

మంజరి—తాతా! నీనోటిలో నువుగింజ దాగదు. నీకీజోలియేల?

హిత—ఓసీ! వగలాడి! పొగరుపడక చప్పునఁ జెప్పుము.

మంజరి—(తనలో) తాతపట్టు తోఁకపట్టు. ఇఁక వదలఁడు. (ప్రకాశముగా) తాతా! ఢిల్లీపాదుషా పట్టమహిషియగు కేసరీబాయి నెఱుఁగుదువుకదా?

హిత—అయ్యో! ఎఱుఁగకేమి! ఆమె మనరాజుగారి పెద్దకూఁతురే. ఆమె వివాహమునకేగదా రాద్ధాంతసిద్ధాంతములైనవి.

మంజరి—అదేమోగాని ఆవిడగారిప్పుడు పుట్టింటికి వచ్చినారు.

హిత—అయిన నేమి?

మంజరి—మనరాణావారి రెండవకూఁతురు విమల దేవీపూజచేసికొనుచుండఁగా, కేసరి పానకములోని పుడకవలె వచ్చి చెల్లెలిం బరిహసించినది.

హిత—ఆ! ఏమి! ఆమె ధనమదాంధత! తరువాత?

మంజరి—అక్కచెల్లెండ్రి కంతఁ గొంతవఱకుఁ దమతమ మతములగుఱించి వాదముజరిగినది. అంత, చెల్లెలుదాసీనయై తురకంగూడిన నిన్ను సరకుసేయ ననెను.

హిత—అయ్యో! నిజమాడిన నిష్ఠురముకదా. పిమ్మట?

మంజరి—అంత, కేసరీబాయి కఱిఁగనిన కేసరివలెఁ జెల్లెలిపైఁ గనులెఱ్ఱఁజేసి, "ఓసీ! బుద్ధిహీనురాలా! నన్నెఱుఁగక నోటికివచ్చిన ట్లెల్లఁ బ్రేలుచున్నావు. నిన్నొక మొఱకువలెనున్న తురకవానికిచ్చి పెండ్లిగావింపకున్న నే పాదుషాకుఁ బట్టమహిషి నేగా" నని యొట్టుఁబెట్టుకొనెను.

హిత—కట్టా ! గట్టియిక్కట్టే వచ్చినది. కేసరియనుపే రామెకే సరి. పైని—

మంజరి—పైనిఁక నేమున్నది. విమలయు బొమముడితోఁ గేసరిఁజూచి "ఓసీ ! తుచ్ఛురాలా ! పచ్చవంటి యచ్ఛపురాకులంబునకెల్ల మచ్చఁదెచ్చిపెట్టిన నీమొగంబుఁ జూడరాదు. పౌరుష దేశాభిమానముల కునికిపట్టై నీమగని గరువంబడగింపఁజాలు మేటిమగండగు రాపట్టిం గట్టఁబట్టుకున్న నమరసింహుని ముద్దులపట్టినే కా" వని యొట్టుఁబెట్టుకొనె.

హిత—వహవ్వా ! మిక్కిలిచక్కగానున్నదే. తుద కెవరు గెలుతురో ?

మంజరి—ఏమో "ధర్మమేజయ"మను నార్యోక్తియే నిజమైనయెడల మన విమలయే మేలుచేయి కావలెను.

హిత—అందులకుసందేహమేమి ? కాని మన యుద్యానవనములో వేనవేలు పూలుండ నెక్కడినుండి, అపురూపముగా నీపువ్వుల నేఱికొని వచ్చుచున్నావు ?

మంజరి—ఇవియా ? భైరవీదేవ్యాలయములోనివి. విమల వానింగొనితేర నన్నందులకంపె.

హిత—ఓహో ! అట్టులా ? అక్కడి కెవరో జడదారి వచ్చెనఁట. నీవు చూచితివా ?

మంజరి—అయ్యో ! చూడక పోవుటేమి. అతఁడు మహానుభావుఁడు; అగతానాగతవేది.

హిత—అయిన మనవిమల నాతనికడకుం గొనిపోయి మంచిచెడ్డల నెఱుంగరాదో ?

మంజరి—అవును. నాయుద్దేశము నదియే.

హిత—మంచిది. నీవీపనియందప్రమత్తురాలవైయుండుము. నేనిఁకఁ బోయెదను.

(నిష్క్రమించును.)

## 2. రంగము:—రూపనగర భైరవ్యాలయము.

[యోగి (దుర్గాదాసు) సమాధియందుండ చారులు ప్రవేశింతురు.]

చారులు—రామ్. రామ్. (అని నమస్కరింతురు)

యోగి—(కనులువిప్పి) ఓచారులారా ! ఏమేమి విశేషవార్తలం దెచ్చితిరి ?

మొదటి—సామీ ! ఉదయపురపు రాణిగారు కోటలో సుక్కచెదరకున్నారు. కాని తనసిన్నిపాప మేనమామగారియూరు సేరెనో లేదో యని యొక బాపనయ్యన్నందుఁ బంపించినారఁట.

యోగి—సరే. (రెండవవానితో) ఓరీ ! చెఁడోడా ! నీవుతెచ్చినవార్తలేమి?

రెండవ—ఏలికా ! అకఁడయ్య కనుగఁడక ఉదయపురంబులో మామగారింటికాడున్నారు. కాని రాణావారుమాత్రి మిప్పుడు దేశంలో సేరఁట.

యోగి—(మూడవవానితో) ఓముద్రిచ్చలతోఁడా! నీవు తెచ్చినవిశేషంబులేమి?

పెద్దోడు—తబిసితోఁడా! నేను మూనాళ్ళకిందట ఈయూరిపొలిమేర చెరువుచేరువ రాచతూఁతు రొకతె, ఒకవయసుకానితో మాట్లాడుచుండగా యిన్నాను. తరువాత వూళ్ళోకొచ్చి ఆసోకీతీయఁగా రాజుగారితూఁతుళ్ళు పందెమాడుకొన్నట్లు దానీ లూసులాడుకొనుచున్నారు.

యోగి—సరే మీరందఱు నెప్పటియట్ల మీకు నియమించిన స్థలములయందలి వింతల నెప్పటికప్పుడు తెచ్చి మాకుఁ జెప్పుచుండవలయును. మీయందఱిలో మిక్కిలి జాగరూకుఁడగువాఁడు ఫకీరువేషమునఁ బోయి, షామషాజహానాలోని విశేషములఁ దీసికొని రావలయును. పోండు. జాగ్రత్త.

వారలు—సిత్తం. సిత్తం. (అని నిష్క్రమింతురు)

[రాజసింహుఁడు ప్రవేశించును.]

రాజ—ఆజగన్మోహిని ప్రథమసందర్శనంబుననే నామనోమందసంబునం గల నిలుకడ మొదలగు గుణధనంబులు హరించినది.

గీ. ఓరచూపుల నిలుకడ నోహరించె;
మేని మెత్తనచే మది మెత్తఁబఱచె;
మందగిలఁ జేసె బుద్ధి తన్మందగతులఁ;
రూపు చెలువంబుచే ధృతి రూపుమాపె. 36

బాపురే! ఆయన్నులమిన్న విన్నాణము నాకన్నులఁ గట్టినట్లున్నది.

ఉ. ఆమెలనాగరూప మహాహా! కనుదమ్ములఁ గట్టినట్లు న
న్నాయ దదేమికారణమొ? పైవలిపైఁ దళుకొత్తె చిత్త మో
హో! యొయ్యఁ జూడ నెప్పుడు పయోధరవేషసురూపమే, తరు
చ్ఛాయను శీతలోదక మొసంగినభంగియె కానవచ్చెడున్. 37

అబ్బా! ఆప్పిబ్బోకవతిం గాంచు భాగ్య మబ్బుటెట్లు? ఈదేవళముం బ్రవేశించినంతనె కుడిభుజం బదరుచున్నయది. ఆ! యిందెవ్వరో జడదారి యున్నట్లున్నదే! ఆహా! యేమి! ఈయద్వితీయమూర్తివంతము!

సీ. గరిడీలలో నిరంతరము దేఱినభంగి
భుజకంధరంబు లుప్పొంగియుండ,

అనిశంబు సాముచేసినవాని పోలిక
వెడదమై వక్షంబు బిగిసియుండ,
డాలుకత్తులు దాల్పఁజాలు జోదునిరీతిఁ
జేతివ్రేళులు మోటుఁ జెందియుండ,
అసహాయశూరుఁడౌ నాశ్వికవరులీలఁ
బిక్కలు బల్మి నేపెక్కియుండ,
సాటిలేనట్టి క్షాత్రతేజంబుతోడ
నివురుఁగప్పిన నిప్పనా నెగడు నితనిఁ
గాంచి సన్న్యాసి యని మది నెంచుటెట్లు?
ఓ! మహాత్ములఁ దెలియంగ నలవియగునె? 38

ఈతండెవ్వరో మహానుభావునివలె నున్నాఁడు పోయి దర్శించుకొనియెదంగాక.
(సమీపించి నమస్కరించును.)

యోగి—ఇష్టసిద్ధిరస్తు (తేఱిమాచి) ఓశూరాగ్రేసరా! ఇటు కూర్చుండుము (తనలో) ఈతఁడు తప్పక రాజసింహుఁడే. పరిచారికమాటలను చూచ లెక్కింగించినదాని కిని వీసమైన వాసిలేదు. (ప్రకాశముగా) ఓశూరాగ్రేసరా!

గీ. స్వీయ ధనధారఁ గురిసి, ఆశ్రితజనాళిఁ
దనుపఁ గంకణ మూనినఘనుఁడ వగుచు
నుదయపురవార్ధి నుదయించియున్న రాజ
సింహుఁడవు గావె? వరగజసింహ! నీవు. 39

రాజ—(తనలో) ఈమహానుభావుఁడు సామాన్యవేషమున నున్నను నన్నెట్లు గుర్తింపఁ గలిగె?

యోగి—ఓబాలకా! నీవేల శంకించెదవు? ఇంక విను.

మ. తరుణీరత్న మొకండు మొన్న నిటఁగాంతారంబులన్ జూడఁగా
నరుదెంచెన్, కనె, చెట్టునీడ నురుమూర్ఛాధీయుని న్నిన్ను, ఆ
సరసీజానన పూర్ఛఁ దేర్చె ననువా శైత్యోపచారంబులన్
సరియే గా యిది యుష్మిత? ఆమెః గను నాన న్వచ్చినా వీక్షఁగన్.

రాజ—స్వామీ! ఇదియంతయు వాస్తవమే. నాఁడా యెలమావితిన్నెపై నాతో యచ్చెలి తన కోమలకరపల్లవంబుల శీతలజలంబు లొసఁగి నన్ను రక్షించె ఆ మించుబోణి దర్శనము మఱల నాకు లభించునా?

యోగి—ఓయీ! ఇంతయాత్రమేల? కొంచెము శాంతించితివేని, ఆమించుబోణిని మామంత్రప్రభావమున నిచ్చటికే రప్పించెదము.

ఉ. శాంతముఁ బూను మొక్కనిముసంబునఁ జూచెద వామె, కాని యా
కాంతకు రాణివాస మగుటంగావున నీదగురూపు డించి ఒ
క్కింత తపస్వివేషము నటించుట యొప్పగు; ఇట్లు చేయ నీ
స్వాంతమునందు వేఱుగతి సందియ మొందకు రాజచంద్రమా!

(అని తనకక్షపాలలోని దుస్తుల నొసంగ రాజసింహుఁడు లోనికరిగి ధరించివచ్చి కూర్చుండును.)

[విమలయు, మంజరియుఁ బ్రవేశింతురు]

విమల—చేటీ! అక్కడ నొకవృద్ధతాపసియు, ఆతనిచక్క నొకచక్కని బాలతాపసియుఁ గనఁబడుచున్నారు వారేనా నీవు చెప్పిన మహానుభావులు?

మంజరి—సఖీ! ఈబాలతాపసి యెవ్వరో నే నెఱుఁగ; కాని ఆవృద్ధుఁడే త్రికాలవేది.

విమల—(తనలో) ఈకోమరుపాయంపుఁ దబిసి యెండు వైరాగ్యావస్థయందుఁగూడ నెంతమనోహరముగానున్నాఁడు! (పైకి) చెలీ! మంజరీ! ఈబాలతాపసి సుకుమారసుందరాకారము వైరాగ్యవ్యాపారమున కించుకంతయుఁ దగియున్నదికాదు. ఏలయన?

సీ. లలితచందనచర్చలకు నర్హమగు మేను
బూది పూఁతలు గొనఁ బోలఁగాద;
తులలేని పట్టుదుస్తులు గట్టఁ దగుభోగి
జోగియై శాటి మైఁ జుట్టఁదగునె;
రమణీయతారహారములు దాల్చెడు మెడ
తులసిరుద్రాక్షపేరులకుఁ దగునె;
కరవాలమున శత్రుశరజాలము లదల్చు
వ్రేళ్ల జపమాలికల్ త్రిప్పఁజనదు;

రత్నఖచితకిరీటంబు రహిం ధరించు
మస్తకమున బర్హ మిట్లు చర్మము ధరింప ;
హంసతూలికాతల్పమునం దలరు మేను
కఠినపాషాణవేదికం గములం దగును. 42

మంజరి—కోమలాంగీ! నీమానసముగూడ నవనీతకోమలముగదా! ఇదే; ఈమహాని రాజులను సమీపించితిమి. మనోరథం బెఱింగింతువుగాని రమ్ము.

విమల—మంజరీ! అదియేమియోగాని వీరినిఁజూడ నాకు భయమగుచున్నదే.

మంజరి—మఱేమియులేదు. అతిసంతోషముచేతనే భయము. సత్వరంబుగ రమ్ము.

రాజ—ఈపువ్వుంబోణి తప్పక నాఁడా యెలమావితిన్నెపై నేఁ గనుఁగొన్న యన్నులమిన్నయే. కృతస్నాతయై దేవతాదర్శనమునకుఁ గాఁబోలు నిటువచ్చుచున్నది. ఆహా! ఇప్పు డీమచ్చెకంటి చెలువ మెంత రాణించుచున్నది! ముడువకుండుటచే వింజామరవలె నీలెల్లఁ గప్పి పిఱుఁదులకును జీరాడు సోగపెన్నెఱివేణి సోయగమును, కూఁకట్టిం జతపడక మోముదామరపై నంగరంపుంజుట్టులనం గడు ముద్దులుమూటఁ గట్టుముంగురుల సింగారముం గలిగి, ఈమంగళాంగి శృంగారశృంగాటకవయి యెంత మనోహరముగా నున్నది!

సీ. మోము నందము చందమామ చందముఁ గేరు
కంటితో సట్టి యాకారణాన ;
చేతిదామరపూలు మాటుమాఁడి పూల మించు
గడియలో రాగంబు చెదుపకతన ;
మోవి మంకెనపూవు కావి పొంకమున
సమితమౌ తేనె లందమగ నియుంట;
కలికిపలుకులు చిలుకపలుకు చులుకన జేయు
యుక్తియుక్తంబులై యొప్పుచుంట;
వినువింటి మెఱుఁగు పరువంపు నోవాళ్ళ
కొలఁకు నిడిన యురులు తెఱవకురులు
తొడలనంటిగెడలు నడు మవంగు నొడలు
నడబెడంగు లంచనడ నడంచు. 43

అదిగో! ఆచక్కరబొమ్మ యిక్కడకే వచ్చుచున్నది. ఏమి! యీతని మంత్ర పరిభావము!

[విమలయు, మంజరియు వృద్ధతాపసిని సమీపించి వంగి మ్రొక్కుదురు.]

వృ-తా—(చూడకయే కన్నులు మూసికొని జపము చేసికొనుచుండును)

రాజ—ఆహా! ఈతనికి మ్రొక్కుటచే నీసుమాంగి యుత్తమాంగం బెంత వర్ణనీయముగా నున్నది!

ఉ. భామ శిరంబు వాంచి యురుభక్తిఁ దాపసికి మ్రొక్కసాఁగఁగా
మోమును గప్పి లేవ వెనుఁబొందెడు వేణిదనర్చు షట్పద
స్తోమము లేమమోముఁ గని తోయజమంచు భ్రమించి వచ్చి వే
కోమలి నాసగంధఫలి గొబ్బునఁ జూచుచుఁ బాఱెనో యనన్.

వృ-తా—(కనులువిప్పి) ఓహో! ఓపరిచారికా! మీరాకుమారిం దీసికొనివచ్చితివా?

మంజరి—(విమలంజూచి) స్వామీ! ఇదే! ఈమెయే మా రాకుమారి! అసమయమున వచ్చితిమి కాఁబోలును పోవుదుమా!

విమల—నెచ్చెలీ! వీరు వారితో మంతనంబున మున్నారు కాఁబోలు.

వృ-తా—సుందరులారా! శంకింపకుఁడు ఇప్పటికి విరాగులమగు మాకు మీరు వినరాని రహస్యములులేవు (బాలతాపసిం జూచి) ఈయన మామిత్రులు. ఉదయపురమందలి యొకజ్ఞాని. పరమహంసకులోత్తంసులగు వీరియెడ నీవు సంశయింపఁ బనిలేదు. (బాలతాపసితో) ఆర్యా! వీరొక కార్యార్థమై వచ్చియుంటిరి. కటాక్షించి, వీరికి సందేహనివృత్తిఁ గావింపుము.

బా-తా—ఈతని చర్య లతివిపరీతములుగా నున్నవి. నేనును బ్రస్తుతరూపమున కనురూపముగనే వర్తింపవలయును.

(మంజరియు, విమలయు నొండొరుల మొగంబులఁ జూచుకొనుచుందురు.)

వృ-తా—లలనా! సంశయింపక నీవామకరము మామహానుభావునకుం జూపుము.

విమల—(సిగ్గుచే మోము వాంచి యూరకుండును)

మంజరి—(విమలచేతిని బలవంతముగ బాలతాపసి కందిచ్చును.)

బా-తా—(తనలో) ఈకుసుమకోమలి కోమలకరపల్లవ మెంతమృదువుగానున్నది!

తే. గీ. చిగురుటాకుల మేల్జగా జగిని గెలిచి,
పసిఁడిబిసకాండముల పస మిసిమి నణఁచి,

అలరుచెలి వామకర మంటు టబ్బె నేఁడు;
ఇంతి దక్షిణపాణి గ్రహించు టెపుడో !

(ప్రకాశముగా) సువిదా! పవిత్రచరిత్రయగు మీరాజపుత్రి చరిత్ర మాకుఁ గరతలామలకం బయ్యె వినఁగోరుదువేని వినిపించెద.

మంజరి—అంతకన్నఁ గావలసిన దేమున్నది!

విమల—(మెల్లగాఁ జేయి లాగుకొని బాలతాపసి చెప్పునది యాతురతతో వినుచుండును.)

బా-తా—క. వసంతామంశ వసంతలక్ష్మో
వసంతలయమునఁ దిరుగు నెడను వసంతగులదరిం
గనుగొనలం గనుఁగొనియెన్
మన మలరఁగ నొకని గున్నమామిడిక్రిందన్.

అది మొదలీముదితహృదయ మొకవిధమగు మదనవికారమునకు లోనైనది.

విమల—(సిగ్గుచే దిగ్గునలేచి కోపముగాఁ జనును.)

వృ-తా—ముగ్ధా! ఆప్తులగు వారినిరాజుల చెంత సిగ్గేల? పైసంగతినిఁగూడ వినుము.

ఉ. చెన్నగు చిన్నిలేఁడు, కడు చిన్నరి పొన్నరి వన్నెకాఁడు, ఏ
యన్నులమిన్నకైన దగునన్ని విగారపుఁ జెన్నువాఁడు, ఆ
క్రొన్ననమేనివాఁడు, మదిఁగూర్చువొకారపుటందకాఁడు, ఆ
పన్నుఁడు, రాచవాఁడు, ననుపాయపువాఁడు, కనంబడెం జుమీ.

ఆతనిఁ దన శీతలోదకదానంబున సేదఁ దేర్చినతరువాత

చ. సరసిజనేత్ర! యంతఁ దనసంగడికత్తియ తోడురాఁగ మం
దిరమును జేరి భక్తిమెయి దేవి భవానినిఁ గొల్చుచుండ సో
దరి చనుదెంచి యీతఁడె గని తాఁ బరిహాసముఁ జేసె; అంత నీ
తరుణి ప్రతిజ్ఞఁ గైకొనియెఁ దప్పక రాజకుమారు కేగ్గొనన్.

విమల—(మంజరితో మెల్లఁగ) నెచ్చెలీ! కడచినసంగతులేల?

మంజరి—స్వామీ! ఈపువ్వుబోణి తనభావిఫలము నెఱుఁగఁగోరుచున్నది.

వృ-తా—మానినీమణీ! అనుమానింపకుము.

మానినీవృత్తము.

మానిని! నీదగు మానసమం దనుమానముఁ బూనకుమా; విభుమా
మానక యేలిమనోహర రూపము మానసమందునఁ బూనితివో
వానినె నీదగు పందెముఁ దీర్చెడు వానినె, రాజకుమారకునే
మానవతీ! వరియింతువు నీ వనుమాత్రము సందియ మొందకుమా

మంజరి—తపోధనచంద్రమా! మా డెందంబున నిఁక నేమియు సందియంబు లేదు. కాని,
ఆతఁ డెట్టి కులశీలసాంప్రదాయములు గలవాఁడు? నామధేయ మేమి?

వృ-తా—ఇందువదనా! సందియ మేల? వినుము.

విమల—హృదయమా! సావధానవు గమ్ము. మంజరి నీహృదయశల్య మూడఁబెఱికినది.

వృ-తా—

చ. ఉదయపురప్రసూతుఁడు, మహోజ్జ్వలరాజ్యసతీగృహీతుఁ, డా
విదళితశత్రుజాతుఁ, డురువిక్రముఁ, డర్కకులప్రపూతుఁ, డా
సదమలకామినీమనసిజాతుఁడు, భారతరాజ్యరక్షణో
న్మదితమనస్సమేతుఁ, డలపూరుషసింహుఁడు రాజసింహుఁడే.

విమల—మంజరీ! ఇప్పు డాయన యెచ్చట నున్నవారో?

వృ-తా—శ్రీరాజశేఖరుండు, తనయందు రాగముగల రాజస్థానధరాకాంత నిజసోదరీ
శిరోమణులవలె మ్లేచ్ఛహస్తగతం బగునేమో యని తదభిమానరక్షణోద్యోగం
బున సర్వాంతర్యామియైన సర్వేశ్వరునికరణి సర్వదా పెక్కురూపంబుల సంచ
రించుచుండును. అట్టి యాపరోపకారపరాయణుఁ డిప్పుడు, ఇక్కడ, ఈరూపం
బున నుండునని యెట్లు చెప్పనగు?

మంజరి—మహానుభావా! పోయిండు. ఇఁక నెంతకాలములో మానెచ్చెలి మనోరథం
బీడేరఁగలదు.

వృ-తా.—కాలనిశ్చయము చేయ నవకాశము లేదు. కాని కార్యము నిశ్చయము; తప్పదు.

మంజరి—నెచ్చెలీ! నీవింక ధన్యురాలవు. వచ్చినపని పండయినది. ఇఁక సెలవు
పుచ్చుకొందమా?

విమల—మంజరీ! ఆఁగుము. ఈపూమంజరి యీమునికుంజరునకు సమర్పించి వచ్చెద.

వృ-తా—రాజపుత్రీ! కేవలము లౌకికోచితంబులగు నిట్టి పసవనంబులతో మాకుఁ బని

యేమి ? భక్తియే చాలును. అయిన భక్తితో నిచ్చినది పుచ్చుకొనకుండుట పాడిగాదు. కాన దాని నాజ్ఞాని కిమ్ము.

విమల—(మెల్లగా బాలతాపసికి విరిబంతి నీయఁబోయి సిగ్గుచే మఱలి) మంజరీ ! ఆమునికుంజరున కీపూలమంజరి నొసంగుము.

బాలతా—మంజరీ ! మంజులగుణమంజరియగు నీకుంజరయాన తన కెంజిగురాకు చేతులతో నాపూలమంజరిఁ దానేల యీరాదు ?

మంజరి—ముగ్ధయగుటచే నునుసిగ్గు పెంపున నపరిచితపురుషులని వెనుదీయు.

బాలతా—ఓహో ! ఏమామౌగ్ధ్యము ! ఎంతసిగ్గరి !

గీ. నీరము నొసంగి సరసనె నిలుచువాఁడు,
హంసయని పిల్చి నర్మోక్తు లాడువాఁడు,
కరము నందిచ్చి సోదెలు గఱచునేఁడు,
పురుషులము గామె ? యిప్పుడ పురుషులమఁటె ? 51

విమల—నెచ్చెలీ! బేలలమయి మన మీకోడెతపసివేసగానిచే నిష్కారణముగా మోస పోతి మిఁక రమ్ము. (బాలతాపసిపై పూలబంతి విసరి చటాలునఁ బోవును.)

బాలతా—అబ్బా ! చెదరిన యీమదనశరకోటి నాహృదయపీఠి నెంతగాటముగా నాటినది !

ఆ. వె. దంతిగమన పూలబంతిని విసరంగఁ
జెదరి పూలు నాటె హృదయపీఠి
చెఱకువింటిజోదు గుఱి నేసిన ఫిరంగి
గుండు చిట్లి రవలు నిండునట్లు. 52

(అంతటఁ గలయంజూచి) ఏవీ ! ఆమందయాన భైరవీమందిరంబుం దొలంగి చనెఁగాఁబోలు. అయ్యో ! ఎంతమందభాగ్యుండను ! మందమతిం దొందరపడి, మంద రదనకుం దొందర గలిగించి, ముందగం దనరారు విందుం దూరంబుఁ జేసికొంటిని

యోగి—రాజసింహా ! నీవిందులో నిస్సందేహముగా మందమతివే యైతివి. ముం దర యక, తొందరపడి, బయలుపడి, ముందరిపని కెంతయో గందరగోళముం దెచ్చి పెట్టితివి. కానిమ్ము. మించినదానింగూర్చి విచారించిన లాభములేదు. కర్తవ్యం బాలోచింపవలెను. రాజసింహా ! భ్రాజమానతేజోవిరాజమానయగు నీరాజపుత్రి ప్రతిజ్ఞారాజంబు నీవిప్పుడు వినియుంటివిగదా. కాఁబట్టి నీపట్టులయిన

నీరాపట్టిం జేపట్టి, తానేమో ఫాదుషాకుఁ బట్టపుదేవినిగ దాయని మిట్టిపడుచు, తోఁబుట్టువుం దురకవానికిం గట్టిపెట్టఁ గంకణము గట్టుకొనిన దుష్టురాలిం గేసరిం బరాభవించి తీఱవలెను. ఆనీచురా లలంఘీరునకుఁ బురు లెక్కింపక మానదు.

రాజసిం—యోగివర్యా! అట్లయిన నాప్రతిజ్ఞ వినుఁడు.

క. ఈనిర్మలమతిమానం, బేనోడక కాచువాఁడ నిఁక నేమైనన్
గానీ, రాజ్యము పోనీ; పూనితి నిదె ప్రతినఁ గత్తిముట్టి మహాత్మా!

యోగి—విరోధివేదండవీరసింహా! రాజసింహా! నీ వంతవాఁడవే యౌదువు. కాని దీనికి ముందు చేయవలసిన పను లింకను గలవు.

గీ. వడి నలంఘీరుగర్వంబుఁ బాపు టొకటి;
యోధపురరాజ్యరక్షణోద్యోగ మొకటి;
నీదుమేనల్లు గద్దెపై నిలుపు టొకటి;
మించి యీసతివ్రతము చెల్లించు టొకటి. 51

వీని నెఱవేర్చు క్రియ లుపదేశింతును; రమ్ము. (నిష్క్రమింతురు.

3. రంగము:—కేసరిమందిరము ముంగలివసారా.

[గులామాలీ సారాయిబుడ్డి పట్టుకొని ప్రవేశించును.]

బలే! శేషూక్! ఎన్నిరోజులిక్కి నాకీ పీనాకీ పక్కా నిషాపానీ లేక సిక్కు సీకాక్ అవుతూందిరా! అల్లా! పాదుషా మూపాణాల్కిదికి యెంత ఘట్టిహుకుం జోకాయించినాడ్. బలే. బడేపాదుషా పాజహాక్ మహారాజ్జీ అమల్ పక్కా అమక్. ఇష్టో సైతాకదీఅమల్. గానా బజానా పీనాకందామేఖానామందిర్కే బిచానా లేక బందిఖానా కేమాఫక్ గుండె బేజార్ అయిపోతూన్నాది. హుజూర్కే తాఖీద్ మంజూర్ సెయ్యాలీ! లేదూ?

[తుదిమార్పుచేసి, ఏకతాళము పాటుఁగాఁ బాడవచ్చును.]

సీ గానా బజానా మె ఘుర్మేబనాయించి
కై పెక్కి కందాలో ఖాదవలెను (లెన్)

టంచెన్మె కంచెన్కి లంచాల్ ఫిరాయించి
మేజువాణీలతో మెలఁగవలెను (లెన్)
హుజూర్ బజారీమె మాజూమ్ బజాయించి
రోజు రోజునకును రోజవలెను (లెన్)
సాఖీన్ బిబీకిబల్ సీఖాసాసాయించి
పాకీర్ల మూకను సాకవలెను (లెన్)
బల్ హుషారీసె చంద్రి చేపట్టవలెను (లెన్)
పై తమాషాగ దానితో బలుకవలెను (లెన్)
సబ్బురా బర్బ్యభోగాలు సల్పవలెను (లెన్)
హాయిరే హాయి హాయిరే హాయిహాయి. 55

[అంతఁ గేసరిదాసియగు చంద్రిభాగ ప్రవేశించును.]

చంద్రి—ఓరీ! గులాపోఁడా? ఏమిరా నాపేరెత్తుచున్నావు?

గులా—ఓసీ! చంద్రీ! అవ్ నీకీ నిఖామె సెయ్యడాన్కి మాకీ ఉద్దేశం.

చంద్రి—ఓరీ! గులాం! ఈమారు నాపేరెత్తినావురాఅంటే తప్పకుండా కేసరీబాయిగారితో చెప్పివేస్తాను.

గులా—ఓసి! కొట్నాకిరీ! ఇలారయే! నీకీకీనాకీ పక్కాపానీ తెచ్చినామ్.

చంద్రి—ఓరీ! పింజారీ! నీపానీ పాడుగాను. ఆసీసా నీవేసం పాదుషా చూచినారంటె నీకు నిఖా కాదు వెంటనే దేశడీ నికాల్ చేస్తారు.

గులా—ఓసీ! చంద్రిబీబీ! నీకీ మెహర్బానీ మాకీ పూరాగావుండేబరాబర్. ఈపాకీ గులాంపనీకి నిఖాల్ దేనాకు ఖాతర్ లేదు. అవ్. బడేపాదుషా పాజహాన్ మహారాజా హుజూర్‌మె దరూ, అచ్ఛా నిపాసేస్తాది. తోడా తోడా తాగిసూడు. పర్వానహీ. (అని బలవంతము చేయును.)

చంద్రి—ఓరి పింజారీ! గులామల్లీగా! జులుంచేసి కులం చెడఁగొట్టావురా? కేసరీబాయిరానీ! ఇది సీలాంటి తాగుబోతుల ఆటపాటలు సాగుట కలఁఘీరు వారి పరిపాలనగాని మఱియొకటి కాదు.

(అంత, కేసరిబాయి లోపలనుండి) ఓసీ! చంద్రా! హాజారమున నాగందరగోళమేమి?

గులాం—అబ్బో! కేసరీబేగమ్ వస్తూన్నార్. ఇఁక కాలీకి బుద్ధిచెప్పి పరారీ అయి పోతామ్.

చంద్రి—అమ్మా! ఇదిగో! ఈగులాంఖాఁదు జులుంచేసి నాకులం చెడగొట్టుతున్నాడు.

(తెర యెత్తవలెను.)

కేసరి—చంద్రా! ఏమి పొగరుఁబోతుతనమే ఈసారాయిబుద్ధి యిచ్చటి కేలాగున వచ్చినది? మొన్న నేగదా షాహుషావారు మనరాష్ట్రములో నెచ్చటనైన సారాయి మొదలైన మత్తుపదార్థములు వాడుకచేయుటగాని, ఉత్సవములలోనికి మేజువాణీల రప్పించుటగాని చేసినయెడల కఠినశిక్ష విధింతుమని చాటింపించినారు. ఇంతలోననే, రాజాంతఃపురమునందే రాజశాసనముం ద్రుణీకరించుటయా! మీకెంత కండకావరముగానున్నది!

చంద్రి—అమ్మా! ఆగులామాలీ యెక్కడనుండియో యీసీసాను తీసికొనివచ్చి యిక్కడ కొంతగడబిడచేసి మీసందడి యినఁగానే పారిపోనాఁడు.

కేసరి—కానిమ్ము. వానిపనిఁ బట్టించెద. ఇప్పుడు షాదుషావారు దర్బారులోనే యున్నారేమో నీకుఁ దెలియునా?

చంద్రి—అమ్మా! ఆరింకను దర్బారులోనే వున్నారు.

కేసరి—సరియే ఈయుత్తరముంగొని దర్బారు ముగియువఱకు వేచియుండి పిమ్మట వారి కొసంగుము.

చంద్రి—సిత్తం (ఉత్తర మందుకొని పోవును)

కేసరి—(తనలో) విరులఁ బరాభవింపక గాని నా కేశకోశపాదం బుపశమించునట్లు తోఁచదు. కానిమ్ము కమ్మఁ బంపియుంటినిగదా. దీనింగని యలంఘురు రాక మసలునా?

చంద్రి—(ప్రవేశించి) అమ్మా! షాదుసావారు కొలువు చాలించి యిచ్చటికే వస్తూవున్నారు.

కేసరి—సరియే. నే నిందు పండుకొనియెదను, మహాలులోని వినోదములను నేఁటికి మన్నా చేయింపుము.

చంద్రి—సిత్తం. (కేసరచుఁ దనలో) ఈయమ్మ తలకట్టుకొని పండుకొన్నాది. ఈదినమున యేకరపాపం పండెఁనో?

[అవురంగజీబు పాదుషా ప్రవేశించును.]

అవురంగ—

చ. బలియుఁడు యోధపూరుజసవంతుఁ డడంగె; మరాటి లొంగె; బె
బ్బులులగు గోలకొండ బిజపూరు నవాబుల త్రుళ్లడంగె; నా
ర్ణులుపుఁ బాత్శహాలకుఁ గనుల్ తలకెక్కిన విట్టి దుల్లె; బా
దెలమున ఛత్రసాలుని మదిఁగలగర్వము క్రుంగ నేఁటితోన్.

కాని, యింక నుదయపురిరాజులు మాత్రము స్వాధీనము కాకయున్నారు. కానీ నాకు వీరలొక లెక్కయా!

గీ. తలఁచినంతనె వైరుల గెలిచి సర్వ
భూతలంబు నేకచ్ఛత్రమునను నేలు
బాహుబలున కలఁక్షేరు పాదుషాకు
రాజపుత్రులనం దృణప్రాయులఁగద. 57

వైరిలోకంబు నిర్మూలించుట నతికుతూహలంబుననున్న నేనిపుడు కేసరీబాయి యంతిపురంబునకుఁ బోయెద. అరే! గులామాలీ!

గులామ్—హాజర్! మెహర్బాన్! దోస్తాన్! హుజూర్!

అవు—ఓరీ! గులామ్! కేసరీబాయి మహాలునకుం ద్రోవఁ జూపుము.

గులామ్—జీ! మహరాజ్! ఇదర్ రస్తా కేసరీబాయి సుల్తానా మహల్‌కీ యెల్తాది.

అవు—సరియే మేము జనానాలోనికిం బోయెదము. నీవిచ్చటనే యుండుము.

గులామ్—హుజూర్కే హుకుమ్.

అవు—ఆ! ఇదియేమి! నేఁడు మా కేసరి మహలెంత వికాసహీనముగా నున్నది!

సీ. అపురూపమైన జంత్రపుబొమ్మ లిచ్చోట
బాగుగా పంకాలు లాఁగవేమి?
వివిధరూపముల నివ్వెఱఁజేయు జలయంత్రి
చిత్రము ల్పన్నిరు చిలుకవేమి?
మెఱుపుఁగాంతులఁ గనుల్ మిఱుమిట్లుఁ గొన గాజు
దీపాలు పైపయిఁ దోఁపవేమి?

పాశ్చాత్యభూషతుల్పి పిన నజగుల
సంపి గను లలంకరింపరే?

కలుదెలుంగుల రంగులం జెలువొసంగు
హూణదేశంపు జాత్రిము ల్మానెం బనుల
మహాలులోన వినోద మ న్నాట్పశేకు
కారణం బిదు కేవియుం గానరాక. 58

అదిగో పరిచారికయగు చంద్రి సేవించుచుండ నాహంసతూలికాతల్పంబున మేను చేర్చి కేసరి నిద్రించుచున్నది. (సమీపించి) ఏమీ! ఈమె విగతాలంకృతయై విన్నఁబోయినట్లున్నది. అక్కటా!

గీ. పగలుపొగ రూడెనను శుభ వార్తవృష్టిఁ
బొంగి మన్మనోర్థుని దరు ల్నారలిపాటు
దాని నొక యూనకట్ట విధాన నాపె
నంతిపురమున నేటికిలంత యౌట. 59

అయిన నీచంద్రినడిగిన సంగతులు తెలియునేమో చంద్రి! నిత్యకళ్యాణమును, పచ్చతోరణమును నైతనర్చు నీకేసరివిలాసమందిరము నేఁడిట్లు వికాసహీనమై యుండుటకుఁ గారణమేమి?

చంద్రి—ఫాగుసామారాజా! దేవిగారీయూళ తమదరీరం కొంచెం జబ్బుగా వున్నదని, అన్నియునో నాలికే మన్నా సేయించారు. ఇంతకన్న యేమి కారణము నాకు తెలవదు

అవు—సరే మించిన దేమియు లేదు. (తనలో) ఈమనోవ్యాకులకారణం బేమి చెపుమా!

కేసరి—(కలలో) ఓరీ! బిచ్చపుజోగి! నీవేలరా! నాపై కుతికినమ్చుచున్నావు? ఏమేమి? మాయందజేతోడను మొగలాయీసామ్రాజ్యమును మ్రింగివైతువా? ఏమిరా! కొండచిలువవలె నోరుదెఱచి నాలుకం జాచుచున్నావు? అమ్మో! ఇదియేమి భయంకరవిగ్రహము! కనులెఱ్ఱఁజేసి నోరుదెఱచి మ్రింగుదునని నాపైకి లంఘించుచున్నది. ఏమీ! విమలవ్రతంబు దీర్ప ప్రతిజ్ఞఁబట్టితివా? ఆహా! ఏమి యీమహాశక్తి? ఏమి మీగందఱు నన్నిట్లే విడిచికొని పోవుచున్నారు! నాథా! నాథా! ఈక్రూరులబారినుండి రక్షింపుము.

అవు—దేవీ! భయపడకుము. నే నిచ్చట నేయున్నాను. (తట్టిలేపి) కేసరీ! ఓబాలా! నీ వెంత బేలవు! కలఁగనినంతమాత్రమునఁ గలగుండుపడితివి.

కేసరి—(లేచి) నాథా! ఇది కలయా? నిక్కువమే యనుకొంటిని. అబ్బా! ఆ దుశ్చరితు లెవ్వరో నన్నెంత బాధించిరి. ఇప్పటికిఁ బ్రాణములు కుదుటఁబడి నవి. పాడుకలఁ గంటిని. ఏమి కీడు మూడనున్నదోగదా!

అవు—అదిగో! ఇంకను నీకుఁ బూర్వానుతవాసన పోలేదు, ఓసిబేలా! కల లేమిచేయఁ గలవే అదిగాక,

మ. విజితారాతిమదేభయూథముల నిం దాఁకి తత్త్రోత్కటాసం
స్థితివిత్తంబరు మేద మూడ్చి విజయశ్రీమించుచున్ భారత
క్షితిభూమీధరగహ్వరంబుల సదా స్వేచ్ఛా వినోదంబు నం
చితఢిల్లీశ్వరకేసరీంద్రగృహిణీ! చింతిల్ల నీ కేటికే? 60

దీనికేమిగాని, కేసరీ! నీ గుర్త్యోద గనోదముల మానుపింపఁ గతమేమి?

కేసరి—మనోహరా! ఒక స్త్రీ గర్వాభిమానపరవశయై నన్నుఁ బరాభవించినది. ఆపయి గోరుచుట్టుపయి రోకటిపోటన్నట్లీ చెడుకలఁ గంటిని.

అవు—(క్రోధముతో) దేవీ! స్వప్నము మఱచి సంగతిం జెప్పుము. ఏమీ! నిన్నొక స్త్రీ పరాభవించినదా? సమరాంగణోత్క భీకర నిర్వక్రపరాక్రమవిరాజితుఁడగు ఢిల్లీశ్వరుని పట్టమహిషివగు నీకును బరాభవమా?

గీ. నిరుపమానసుఖంబున నిజగృహాంత
సీమ నిద్రించు కేసరిం జెనకి కెలఁచ
సాహసించిన యొకమృగశాబకమ్ము
నిన్ను బాఁధ వెగించిన నెంత యొకతె? 61

కేసరి—పరాభవించుట నన్నొక్కదానినే యయిన నాకంతవిచార ముండకపోవును.

అవు—ఆపొగరుఁబోతు తగవుమాలి నన్నుంగూడ నిందించెనా యేమి?

కేసరి—చేటీ! శాంకషావారి చీటి నందీయవే. ఆ మోటుమాటలు నా నోట ననఁజాల.

అవు—(చీటిం జదివి) ప్రియా! ఈమె నీ చెల్లెలు సుతలయా? ఎంతకండకావరము! ఒక్కనిమిషములో దీనికి గర్వభంగము గావించెదను.

గీ. అసురసింహున కిదె యుత్తరము వ్రాసి,
విముల రప్పించి దాని గర్వము నడంచి,

బాల నీవంటు ముంటి కుందేలొఁగర్తు,
పిదప నీవచ్చినట్లు గావింపవచ్చు. 62

ఇదిగో! తక్షీరు వారిని సదరుద్దేశమున కంపుచున్నాను. ఇంతమాత్రమునకే వంత యేల? (సమీపించి) సుందరీ! ఇప్పుడు నీ మొగమున కొంకరొత్త సొగసు వచ్చినది.

క. కేసరి మొగ ములచంద్రుని
కే సరి, కనుదోయి కలువకే సరి, ధృతి నీ
కేసరి కేసరికే సరి!
కేసరివదు మెన్న రాజకేసరి సరియా. 63

కేసరి—ఏమి నేఁడీయవ్యాజకరుణ! నాథా! అరాతివీరవారణసంహారకేసరులగు మీకు రాణి నెప్పుడయితినో, అప్పుడే కేసరినయితిని అదిగాక,

తే. గీ. మిందిమును తండ్రి కరులఁ బోరించునాఁడు
మదపుటేనుఁగు రేఁగి పైఁబడిన తాఁకఁ
గరిని నెదిరించి యెత్తు బంగారుఁ గొనిన
కేసరికి రాణి కేసరి కేసరి గద. 64

అవు—సుందరీ! చిన్ననాటి యేనుఁగుల పోరాట మాటయూ జ్ఞాపకము తెచ్చుచున్నావు!

గులాం—(సాబారమునుండి) ఖాసా వజీర్ షామసావారికీ దరఖాస్తు పంపినార్.

కేసరి—నాథా! గులాం వజీరువద్దనుండి మనవి తీసికొని వచ్చినట్లున్నది.

అవు—ఓసీ దాసీ! చంద్రా! దానిందీసికొనిరమ్ము. (దాసి తెచ్చియిచ్చిన లేఖం జదివి) కేసరీ! మేమిప్పుడే వత్తుము ఏసే! (ముద్దిడఁబోవును.)

కేసరి—చాలు! చాలు! ఏమంత తొందర?

అవు—

తే. గీ. ఆరవలిపర్వతప్రాంతమునను రాజ
సింహులసైన్యంబు లోకలోయచోత డాఁగి,
అక్బరుకుమారు సిబ్బంది నడ్డగించె
నఁట, హుకుంగా పలుక్రి జని దాని సరసినత్తు. 65

కేసరి—ఏమీ! యువరాజు అక్బరుసిబ్బందులనే? అయిన నుపేక్షింపరాదు.

(అవురంగజేబు నిష్క్రమించును.)

కేసరి—చంద్రీ! వారముదినములనుండి మన జనానామందిరంబున కొకపయిగంబరుండు వచ్చుచుఁ బోవుచున్నాఁడు- అతఁడు మక్కా పకీరులను మించిన మహిమగలవాఁడఁట. నేఁడాతఁ డీమేడకు రాలేదా?

చంద్రి—అమ్మా! వచ్చేవేళయింది. అదిగో పాట యినొస్తుంది.

కేసరి—పోయి వానిఁ బిలుచుకొనిరమ్ము. ఈస్వప్న ఫలము కనుఁగొందము.

(దూరమునుండి పకీరుపాట వినంబడును.)

చంద్రి—చిత్తము. (పోయి పకీరుతోఁ బ్రవేశించును.)

పకీరు—(తనలో) ఆయోగి చెప్పినచొప్పున నిన్నిదినంబులనుండి యిచ్చట వేగుఁగను చున్నందుకు నేఁడు సార్థకమగు నేమో? నిన్న నాగులామున కొక్కింత సారాముక్క నొసంగి యంతఃపురరహస్యములు వెడలఁ గ్రక్కించితిఁగదా! వానినే యీమెకు సోదెచెప్పి నమ్మకము కలిగించెద. రూపనగర విశేషములు నాకుఁ గొంత యాధారము కాకపోవు. ఆగులా మేమియేమియో ప్రేలుచు మోఘపురిపురోహితునిమాట సందిగ్ధముగాఁ జెప్పె. దాని నిజ మారయవలెను.

చంద్రి—పకీరయ్యా! అదిగో! బేఁగంగారు నీకోసం సూస్తున్నారు. రా!

కేసరి—పకీర్జీ! సలాం! రండు. ఇటు గూర్చుండుఁడు.

పకీరు—సలాం! సలామత్ రహోమాయీ! అల్లాకీ మేహర్బానీమే మీకి సుఖంవుండాది. ముట్టిందీ మోతీ పట్టిందీ బంగారం అవతాది. మీకి బహుత్ జయం రాబోతాది. కానీ కొద్దిరోజుల్కే మీకి దిల్ పర్ షికాక్ వుండాది. హమేషా దాన్కి అలోచన్ సేస్తూవుండారు. నీకీబాయీ ఇస్లామ్‌కీ దూషణ్ సేసింది బేటీ తెచ్చింది.

చంద్రి—అబ్బో! యీపకీరయ్యకు కర్ణపిశాచి ఉందాయేమ్ చెప్మా! సూసినట్టుగానే పుట్టుపూర్వోత్తరాల్తో గుట్టుమట్టెల్లా సెప్పేస్తున్నాడు!

కేసరి—అవును. నిజమే ఇదియటుండగా నేనొక పాడుకలఁ గంటిని.

పకీరు—స్వప్నం. ఫర్మావహి! మేము నమాస్ సేస్తాం. కానీ మేము అడ్గెసవాల్కి రీక్ సమాధానం సెప్పు. ఫాదుషావార్కి నీకీ బాయీకీ బేటీమాట సెప్పినావ్. సెప్తే ఫాదుషా యేమ్ సేసినార్?

కేసరి—ఆ! చెప్పితిని. అప్పుడే వివులనుబట్టి తెప్పించుటకు తాఖీదు పంపినారు.

పకీరు—అరే! రే! అల్లా! ఎంతబుద్ధిలేని కామ్ సేసిసావ్. ఇప్లీకీమొఖం ఫాదుపా సూస్తే నీకీ ఆబోర్ సిక్కాతాదీ?

కేసరి—అయితే తాళీదప్పుడే పంపితిమిగదా! ఇప్పుడు చేయునదియేమి?

పకీరు—ఏమీలేదు. దాన్ని నీఆడాలో ఉంచుకో. ఫాదుపాకి సూడరాద్. భద్రం.

కేసరి—సరే! కాని సాకలసంగతి చెప్పవారుకారు.

పకీరు—ఆ! స్వప్నం! సెప్తాం. (నమాస్ చేయుట నటించి) అచ్ఛా! ఇది మరీ యేమీలేదు. బొమ్మాక్ పిశాచి. ఇక్డ ఒకబడేబొమ్మాక్ జపర్ దస్తుమ్మే ఖూని సేసినార్ - ఆడు పీడ అయి నీకీ పీడాసేస్తాడ్. పర్వానహి. ఇదే ఉంగ్రికో పెట్కో.

(ఉంగరమీయఁ గేసరి ధరించును.)

కేసరి—చంద్రా!. ఇదియేమే? ఇక్కడ నేబ్రాహ్మణునిఁ జంపివేసిరి?

చంద్రి—అమ్మా! జోదుపురంనుంచి, ఒక బాపనయ్య ఉదయపురాని కుత్తరాలు పట్టుకెలుతూంటే మనచారులు చూసి అతన్ని సంపేశాగంటు. గులామన్నాడు.

పకీరు—ఎందుక్కా సంపిసార్ - ఉత్తరాంమే ఏమివున్నాది?

చంద్రి—అదేమో-ఆవుత్తరంలో ఎవరో తల్లి తనకు వంట్లో బాగులేదని పిల్లోణ్ని పంపించమని తమ్ముడికి రాసిందఁట.

పకీరు—దేఖో! యెంతఘోరం - ఆవుత్తర మేమ్ సేకార్?

చంద్రి—ఏంచేస్తారు ఫాదుపావారి కిచ్చేశారు.

పకీరు—ఇఖ మాకి వఖత్ నహీ- నమాస్కిపోవాలా. మాకీ సెలవు. సలాం. (పయికి వచ్చి) ఇఁకఁబోయి ఫాదుపారహస్యములు కనుఁగొనవలెను.

(నిష్క్రమించును.)

శ్రీ

# రసపుత్రవిజయము.

## తృతీయాంకము.

1. రంగము — విమల ప్రమదావనమందిరము.

లయగ్రాహి.

మొల్లముగ నల్లుకొను మల్లెపొదరిండ్లఁ బ్రియుఁ
డుల్లసము లాడి మది నుల్లసిలఁ జేయన్
వల్లికల తావిఁ గొని పిల్లవలిగాలి సుమ
వల్లరులఁ జేరి వగ పెల్ల వెనుఁదోయన్
తెల్లనగు వెన్నెలల వెల్లువలు పాఱి మది
ఝల్లుఁ బొలాన స్మరవల్లి నలరింపన్
చల్లని వసంతనిశఁ దల్లి వలెఁ గాచు నెల
పల్లవుల కోర్కుల మొదళ్ళు చిగిరింపన్. 66

(నిట్టూర్పుపుచ్చి) హా! హా! పిండి యారఁబోసినట్లు బ్రహ్మాండము నంతయు నిండుకొనియున్న యీనిండుపున్నమనాఁటి రేయెండ మహీమండలంబునం గల సర్వజంతు సంతానంబున కెంతయో సంతోషదాయకంబే యయినను నన్నుఁబోలు విరహిణీజనసమూహమ్మునకు మాత్రము సుధాకర కరవిముక్త సమ్మోహనాస్త్రంబో యన సంతతసంతాపకారణం బగుఁగదా! అహా! నాఁడా సరోవరప్రాంత కాంతారమహీరుహంబు పొంత నాయంతరంగం బపహరించిన యాధారుణీకాంతుని, నవయువతీమనోవినూతనరతీకాంతుని, స్వకీయముఖవికాస తృణీకృతశర్వరీకాంతుని, మన్మనఃకాంతునిఁ గ్రమ్మఱం గనుల కఱవుదీఱం గనుంగొను భాగ్యము నాకబ్బునో లేదో?

ఆహా! ఆ తేజస్సంపన్ను నవ్వుమొగంబు నొక్కపరి చూడఁ గలిగితినేని, క్రొవ్విరి నొవ్వకుండ నవ్విరిమొక్కవంపుఁ బేటిక నివ్వటిల్లు పువ్వుఁదేనె నాస్వాదించు మధువ్రతం

బువిధంబునం జెక్కు చెదరకుండం జటుక్కునం జెక్కిలిగింతంగొట్టి, పక్కున నగించి, చుఱుక్కునం జెక్కిలినొక్కి, మిక్కిలి మక్కువ నోరూరం జేయు నధరమధుర సుధా రసధారలం దనివితీరం గ్రోలి నాహృదయము వేధించు నీమదనతాపోపశాంతిం జేసికొని యుండునుగదా.

బాపురే! ఆచిన్నారి పొన్నారి గుజ్జుమామిడిగున్న తిన్నెపయిం బవళించి నాకన్నులంబడిన యావన్నెలవన్నెకాండు, పున్నమవెన్నెల తేఱి చెన్నుం దన్ను విన్నాణంబు నెమ్మొగంబువాండు, చెన్నుమీఱు చిన్నెలవాండు, పండువెన్నెలం దృణీకరించు మందహాసంబువాండు, ఏయన్నుమిన్నకైన నోరూరంజేయు నెలబ్రాయం పుటందకాండు, నూనూంగుమీసములవాండు, వెడందయురంబువాండు, ఆనెలతేండు, వలతేండు నాయెడంద నెడబాయకున్నవాండు. ఒకవేళ నాంటి భైరవీదేవ్యాలయము లోని పడుచు జడదారియు, కాసారతీరమందలి పూందోంటలోని బాటసారియు, దేశ క్షేమముంగోరి "పరోపకారార్థమిదంశరీర' మనునట్లు పెక్కురూపంబుల నీదిక్కున సంచరించుచున్న యాదయపుగపురాణావారి మాఱురూపములు కావుగదా? అగుటకు సందియము లేదుకాని కాకపోవుటయే సందియము. ఏలయన, మాయలమారియగు నా ముదుసలి జడదారి "ఇక్కడ, ఈరూపంబున నుండునని యెట్లు చెప్పనగు"నని చమత్కారముగాం జెప్పి తప్పించుకొనియె. కావున నాయూహ సరియే. ఎన్నియాకులలోం గప్పినను సంపెంగపువ్వు పరిమళింపకమానునా?

మంజరి—(ప్రవేశించి) చెలీ! విమలా! ఇంకను నిద్రపోలేదా? నీకింక నదేలోకము కాంబోలును? మఱల నాంటిబాటసారియు, జడదారియు, సాక్షాత్కరించిరేమి! "వెఱ్ఱికుదిరినది రోకలి తలంజుట్టు" మన్నట్లున్నది.

విమల—నెచ్చెలీ! నీపరిహాసముల కేమిగాని నాకేలయో నిదురవచ్చునట్లులేదే.

మంజరి—అవును. ఎట్లువచ్చును? నెచ్చెలీ! నీకిట్టి పిచ్చిమరులు తగదు.

విమల—చెలియా! అదికాదే నేండు మిక్కిలి యుక్కగానుండుటచే కంటికిం గూర్కు రాకున్నయది.

మంజరి—చక్కెరబొమ్మా! ఈయుక్కకుం గారణంబు నేనెఱుంగనిది కాదు. కావున నీకనైన నిద్రపో. నిద్రలేకున్న దేహారోగ్యము చెడును. పగలెల్ల భావిభాగ్యం బులం దలంచుకొని యువ్విళ్ళూరుదువుగాని

విమల—చెలీ! ఏమిపరిహాసము చేసెదవు! నేనెవ్వరిమీందనైన పిచ్చివ్యామోహము పూనుకొని యుంటిననుకొంటివా?

మంజరి—ఎవ్వరిమీఁదనోయననేల ? ఒక్క రాజసింహునిపై మక్కువయేకదా యీ మిక్కుటంపు టుక్కకుఁ గారణమైనది ?

విమల—చక్కరబొమ్మా ! నీయెక్కసక్కెములకేమిగాని నిదురరాక యుబుసుపోకకు నేనొక చక్కని శృంగార నాటికలోని విరహిణీనాయికా కథాభాగముం బఠింపుచుంటిని. ఇంతమాత్రమునకే మనసులో లేనిపోని యనుమానము లూనదగునే ?

మంజరి—ఏమో ? నీవానాయికాభాగము పఠించుచుంటివో నటించుచుంటివో నీకే యెఱుక. కాని నెచ్చెలీ ! అప్పుడే సగము రాత్రి మించినది పండుకొమ్మా.

విమల—చెలీ ! నాకేలయో నేఁడేమి యు నిద్రరాదు. కేళీవనంబునకు వచ్చెదవా ?

మంజరి—ముద్దుగుమ్మా ! ఎంతటిదానవమ్మా ! అర్ధరాత్రియందా, ఉద్యానవన విహారము ?

విమల—నెచ్చెలీ ! పుచ్చపువ్వువలె నున్న యీ వెన్నెల కన్నతల్లికదా ! తల్లిచాటు పిల్లకేమిభయము. పోదము రమ్మ.

మంజరి—కొమ్మా ! నాకెంతమాత్రము సమ్మతిలేదు పైని నీచిత్తము. మొదట మనము కోట విడిచి విడిగా నీయుద్యానవనమందిరమున నివసించుటయే తప్పు. ఆపైఁద నర్ధరాత్రిమందిట్టి ప్రసంగము చేయుట రెండవతప్పు, ఇఁక కేళీవనవిహారమునకుం బోయి ముఖ్యముగా మూఁడు తప్పులు చేసిన పిమ్మట కాని నీకు నిద్రపట్టదు కాఁబోలును.

విమల—మంజరీ ! కోపగింపకే. గాలిలేమి నొడలుకుక్కత నిద్దురరాని యట్లుంటిని. పోనీ యుపవనంబునకుం బోవలదు. ఆదక్షిణద్వారమైనను దెఱచెదవా ? గాలివచ్చునేమో ?

మంజరి—అదియు నాకిష్టములేని పనియే (పోయి తెఱచి ద్వారమునకడ్డుగాఁ బండుకొనును)

విమల—(సోపాపయిం బండుకొని నిద్రపోవును.)

[అంత సదరుద్దీను తాఖీదుపట్టుకొని సిద్దీలతోఁ బ్రవేశించును.]

సద—బలే ! ఎన్నిరోజుల్కి నిఖా సెయ్యడానిక్కి మాకీ మంచిదఖాత్ వచ్చిందిరా భాయి. అల్లాకి మెహర్బానిసే అచ్ఛాహావకాశం సిక్కింది. అదృష్టమ్‌సే ఈ యిస్లీ మాకి నిఖాసేస్తే మక్కాలో మసీద్ కట్టిస్తాన్. పకీర్లకీ దరోబస్తు పులావ్ ఖాల్ సేస్తామ్. అయితే ప్రస్తుతం యిస్లీని వుడాయించే బందోబస్తు చేయ

వాల బహుత్ జరూర్ మె హుషార్ సే సెయ్యవాల. అరే కొజ్జాసిద్ధిరాం. ఇదాఖ్. మనం ఇదర్ రస్తామె యెందుకు వచ్చినామ్ నీకీమాలుమ్ ?

సిద్ధి—నై! సర్దార్-మీదీ హుకుం పట్కావస్తావున్నామ్.

సద—దేఖో ! ఇది రూపపూర్ జమీ ఉమారీవ్ అమీర్ సింగ్-మాలుం-కేసరీబేగమ్ కేబాబ్. అడ్కుదుప్రిబేటీ ఇన్లా ఖేల్బాగ్ ! ఇప్పా హుషార్ సే దాన్కుపట్టి షైన్ చేసి తీస్కాపోవాలా జరూర్ ! హాంమషా జీ తాకీక్.

సిద్ధి—హుజూర్ హుకుం బరాబర్ సేస్తామ్ సర్దార్.

సద—అచ్చా- జల్దీఆవ్ (గోడదాంటిపోవుచురు)

సిద్ధి—(మేడవైపుచూపుచు) సర్కార్ జీ! దేఖో! మందిర్మెవుప్పర్ మినుకుమినుకు దీపం. దచ్చినమ్ మే దర్వాజా తెఱచివుండాది

సద—అచ్చా మంచీ ఆక్ కారోజ్ మంచి అదృష్టం జల్దీ వుప్పర్ కేజావ్. ఎవరూ యెవరూవుండాది నూసీ బేగిసెప్పు. కఫడ్ దార్.

సిద్ధి—సర్దార్. దారీతెల్వాదు తెచ్చు తెల్వాదు, మీదికీయెక్కడం కష్టం.

సద—ఇదేసూను. బడేశమాష్ చేస్తాణె (అది సంచిలోని యునుమునుదీసి మెడకు తాడుకట్టి మేడమీదికి విసరును) ఇఖ తాడుపట్కు వుప్పర్ జావ్. హుషార్.

సిద్ధి—(తాడుపట్టుకొని మీదికెక్కి) సర్దార్! అదృష్టమ్ సే దర్వాజా తెరసీవుండాది. కాని యిక్డ యిద్దరు వున్నార్. ఒకటి సోఫామే బిసాణా సేసింది. రెండూ ఖింద తివాసీమే సోగయా సేసింది.

సద—అరే! కామోష్! ముందు నిదురపోతున్నారులేరూ సూను.

సిద్ధి—ఎట్లు సూడ్దాం? ఇద్దరు బిషాణాపర్ వున్నారు.

సద—దాన్కువుపాయుం సెస్తాణె సునో. దమ్మరీష్ వస్తూందీ లేనూసూను. అదే మంచి నిదగ్నం సూను.

సిద్ధి—(చూచి) అచ్చా వస్తూవుండాది.

సద—ఇదే కప్పీ. షేణీకి కట్టి సోఫాతో నే దించివేషు కఫడ్ దార్.

(సోఫాతో విమలను కిందికి దింపి యెత్తుకొనిపోవుదురు)

## 2 రంగము—యోధపుర సమీపమున

## మొగలాయీల శిబిరము.

ఫకీరు—(ప్రవేశించి) నాటిడా కేసరికి స్వప్నఫలము చెప్పునెపంబున కొన్ని రహస్యంబులు తెలిసికొంటిని మిగిలినసంగతుల నెఱుంగుటకై యిప్పుడీమొగలాయీ

శిబిరముతో వచ్చితిఁగదా; నేఁటి రేపటి వచ్చినపని ముగించి యోగివద్దకుఁ బోవలెను. పాపము! రూపపురమున తన నెచ్చెలియగు విమల మొన్నటిరాత్రినుండియు కానరాలేదని వెదకుచు మంజరి నిన్న నిటఁ గానఁబడినది. దానికిఁ గొంత యుపదేశించితిఁగదా. పైని దైవమున్నాఁడు.

[అంత అవురంగజీబు మయిస్తఖానతోఁ బ్రవేశించుచు.]

అవు—ఫకీర్జీ! మీరిచ్చటనే యున్నారా? ఇఁక నమాస్ చేయుదమా? (చిత్తము అని యందఱు నమాస్ చేయుదురు.)

(మయిస్తాఖానునితో) మామాజీ! జోధ్పురపురాణి నగరములోలేదా! కానీ! ఇదియు ననుకూలమే! మామా! అన్నట్లు యువరాజు, అక్బరుసహాయకునకు సిబ్బందులతో దిల్లానుఁకు వెళ్ళియుండెనా?

మయి—చిత్తమ్ నిన్ననే దరోబస్తు తయారీక్ చేసి పంపినామ్

అవు—మామాజీ! చూచితివా? ఈయూరవిల్లి పర్వతములందలి సృష్టివైచిత్ర్య శృంగారము.

సీ. జయపుర జోధ్పు రోదయపు రాజ్యములు
నలుదెసల్ బురుజులై బలిసి యుండ,
అలనజమీరుగడెము సింహద్వారమై తూర్పు
దిక్కున నెక్కుడై పిక్కటిల్లఁగ,
భూరిభూమీధరాబూమహాశిఖరంబు
కెక్కఁబు గంబంపు కీఁ దనర,
ఒకదెసఁగాని మహాశోకశంక చాంబల్ప్ర
వాహముల్ పరిఖలై బలిసి పాఱ,
ఆరావలిదుర్గ మిచటఁ జెన్నాఱు నొకని
స్వర్గ స్వర్గమై పరులకు స్వర్గమగుచు
రాజపుత్రుల శౌర్యము రాజసమయి వి
రాజమానస్వభావచిత్రముల మించి 67

మామాజీ! అందులో నీజోధపురదుర్గము యోధానుయోధులగు నీరహాత్తూరు (రాష్ట్రకూట) యోధులచే సంరక్షింపఁబడుచుండుటచే నన్నిటికన్న మిన్నగా నెన్నఁ

దగినది వీరు మరణమున్నఁ దృణప్రాయముగాఁ జూచెదరు. హిందూస్థానమం దెల్ల యెడల నిట్టి సర్దారులే యున్నయెడల మనవారి కిచ్చట కాలుపెట్టుటకైన నవకాశము నిచ్చియుండరు సుమీ.

గీ. మేనఁ బ్రాణంబు తొలఁగినఁగాని కేల
వాలునుం డాలు విడనాడువారు కారు
వీరబలులైన రహతూరు వీరవరులు
చారన లక్ష్యంబు, వీరుండ, జోద్పురంబు 68

ఈయోధపురమునం దతిరథులును, అతిరథశ్రేష్ఠులును, మహారథికులును, మహారథికాధికులునగు వీరాధివీరు లుండఁబట్టియేగదా నాఁడా జోద్పురపురాణి గౌరవము చిక్కినది. ఈరాజ్యము దక్కించుకొన నేదియేని నిరపాయంబగు నుపాయం బాలోచించి చెప్పుము.

మయి—మామాజీసర్కార్! ఇప్పుదేమం అగల్ బగల్ అల్లకల్లోలం జాస్తీకన్నాది. లడాయిక్ అవకాశమంలేదు.

అవు—అయిన నీయాలోచనయేమి?

మయి—ఇక్డ వొకహద్దు జసవంతసింగ్ సుట్టం ఉన్నాడ్ - ఆడిక్ రాజ్యంయిస్తె ముప్పయిలక్షాల్ లంచమ్ మన్కి యిస్తాడ్ ఖరార్ సేసినాడ్.

అవు—సరియె. ఇంకను జూచెదవేమి? ఖరారుప్రకారము విత్తముం దక్కించుకొని, అతఁడు జస్వంతునికి జ్ఞాతియనియు, ఉదయపురములోనున్న బాలుఁ డజితసింహుఁడు జస్వంతుని సంతానము కాఁడనియు, రాణి యెవ్వరో దాసీపుత్రుం జేరఁదీసి, అన్నగారింటికిఁ బెంపఁబఁపించెననియు, జస్వంతుని కుమారుండగు మహ్మదాజీయను రాజపుత్రుం డిప్పుడు పాదుషావారి దర్బారులో రాజ్యపాలన విధాన మభ్యసించుచున్నాఁడనియును, అయన వచ్చువఱకు నీతఁడే యోధపురము నేలుచుండువాఁ డనియును చాటింపించుము.

మయి—అచ్ఛా! సర్కార్సలహా! బడేలాయక్ వుంది. మామాజీ! ఇఖసర్కార్కాకామ్ సాసాయించి వస్తామ్ (తనలో) ఇదె వఖత్మె మంచిజాగీర్ సంపాదించ్వాలా. (నిష్క్రమించును.)

అవు—ఎవరక్కడ?

చారుఁడు—(ప్రవేశించి) పాదుషామహారాజ్ సలాం.

అవు—నీవా? విమల సమాచారమేమి?

చారు—పాదుషావారి తాఖీదు మాఫక్ సదరుద్దీన్ యిమ్లీకి ఖైదుచేసినార్.

అవు—మంచిది. నీవు వెంటనేపోయి కేసరీబాయి చీఁకటికోటలో విమలను ఖైదు చే యింపుమని సదరుద్దీనునితో చెప్పుము- పొమ్ము. ఇదిగో హుకుం. (హుకుమిూయ చారుఁడు పోవును.) ఫకీర్జీ! సెలవు!

(నిష్క్రమింతురు)

ఫకీరు—(ముందుకువచ్చి) నేఁడు పెక్కురహస్యము లెఱిఁగితిని. ఇఁక నవశిష్టము లేదు. వెంటనే పోయి యోగి కెఱిఁగించెదను. (పోవఁ దొరకొనును.)

3 రంగము—చెఱసాల.

విమల—(విచారముతో) కట్టా! స్వతంత్రించి చేఁజేతుల నెట్టిమహోపద్రవముం దెచ్చుకొంటిని. అయ్యో! నాఁడా యశేషశేముషీప్రసూన మంజరియగు మంజరి సమంజస హితోపదేశపుంజముం జెవిం జొనీయక యిక్కడం జెడిపోవనై నడిరేయిం గడువడి దక్షిణద్వారం బేల దాఁటింపం గడంగితిని? కడంగితినిపో తలఁచుచు కాచికొని యున్నట్టు లంతలోననే మహాంతకారి నిద్రాపిశాచం బావేశింపనేల! ఆవేశించిన నేమాయెను. ఏమాయనెఱుంగక ఎట్టిమహోపద్రవంబు లందైన మేనునకు మేనై ప్రాణంబునకుఁ బ్రాణంబై, కంటిఱెప్పలవలె నన్నుంగాపాడుచుండెడి వివేకమంజరికి, మంజరికి, మంజులగుణ సుమమంజరికిఁ గూడ మత్తుమందు చల్లిన ట్లొనిముసంబుననే నిదుర రావలయునే? వచ్చిన నేమాయె; మాయలమారులగు నాముద్ర్మ్చులు యమదూతలవలె వచ్చి నన్నిచ్చటికి ముద్చ్ఛలించుకొని రానేల? తెచ్చిన నేమాయె ముసలిమానువలెనున్న యీ ముసల్మాను నమ్ముంగని మరులుంగొని పలుభంగుల బాధించి యీచెఱసాల నునుపనేల! అక్కటా! విధి యెన్ని యిక్కట్టులకుఁ బాల్పడఁజేయుచున్నవాఁడు! ఇక్కడ నాకెవరుదిక్కు?

[అంత సదరుద్దీను ప్రవేశించును.]

సద—ఏమీ యిమ్లీ! ఇంకా నీకీబుద్ధి తిరిగిందీలేదూ? ఈబందిఖానాలో ఎందుకు హాలీగా దుఃఖపడ్తావ్? నీకీ మంచిసదుపాయం సెప్తామ్. సునో. కేసరీబాయి నీకీ లేఖ్నాకు యెందుకు హుకుం జారీచేయించింది మాలుమ్?

విమల—ఓయీ! నీయసందర్భములకు నాకర్థము తెలియదు. నావంక రాకుము.

సద—నీకీ వుప్కారం సెయ్యడానికీ వొస్తే షందేషం పడ్తావ్ యెందుకు? కేసరీ

బాయ్ నిన్ను తప్పక గులామ్‌కీ నిఖా సేస్తాది. యినోక నామాట. దేఖో నాతాఖత్.

విమల—హా దైవమా! ఈ క్రూరశార్దూలముల నడుమ నొక మృగశాబమట్లు చిక్కి మిక్కిలి చిక్కులు పడుచున్న యీదిక్కుమాలిన నన్నుం గాపాడుము.

... ... ... ... ... అక్కటా! ప్రాణసఖి మాట నిరాకరించినఫలం బనుభవించుచున్నాను గదా.

ఉ. తెక్కలొకింత రా బయలుదేర్వ్వన బాలదలంచి నిచ్చలున్
మక్కువ బెంచు తల్లినుడి నాడెదు నెంచక విఱ్ఱవీగి గూం
డెక్క, అశక్తిచేతను మహాస్థలి గూలెడు చిల్కపిల్ల నాం
జిక్కితి నిర్మ్యోడన్ గరకచే జెలిమాటల నాదరించుటన్. 69

పదరు—ఇల్లా! నీకీపర్వానహి. ఒక్కవుపాయం సెస్తామ్ యినోక. మాకీ నిఖా సేస్తే నీకీ బడేబీబీసేస్తామ్. వుత్తనే యెందుక యేద్వడం మతం, గిరంవోడ్దేవ్, నిఖాకరో.

విమల—అక్కటా! యింక నాకేమిదిక్కు? ఈపలుగాకి యేకాకినగు నన్నేమి చేయునోగదా! ఓదీనబంధూ! లోకైకరక్షకా!

పదరు—ఓసీ! సవాల్కి జవాబు సెప్తావ్ లేదు. జల్ది సెప్పకపోతే జులుం సేస్తామ్. కఫట్దార్.

విమల—ఓరీ! ముష్కరతురుష్కాధమా!

ఉత్సాహ. తులువ! తొలంగి చనుము వేగ దుష్టబుద్ధు లేల? ని
చెలిమి బలిమిఁ గలిమిఁ జూచి చెట్టబట్ట వేనవేల్
చెలులు గలరు, వారిచెంతఁ జేరి యిట్టి బింకముల్
పలుకు మీడ నాడనేల? స్వార్థమా ప్రసంగముల్. 70

సదరు—నీకీయిప్డా బుద్ధీ సరీలేదు ఆలోసించోక మగర్ వస్తామ్. (పోవును)

[అంత మంజరి సారాసీసాపట్టుకొని తురకవేషముతోఁ బ్రవేశించును.]

మంజరి—మానెచ్చెలియగు విమలను సదరుద్దీను సిద్దీలచే రప్పించి కారాగృహబద్ధురాలిం జేసెనని యోధపురప్రాంతమున నొక పకీరుచెప్పె నేనెట్లో నామె న్విడిపింపవలయును. కావున నే నీపూరుష వేషమున కారాగారమునకుం జని, కారాగృహపాలకులకు నీమధురసంబు పసదనంబుగా నొసంగి, మత్తు నెత్తి కెక్కించి, మామిత్త్రకాళినిని బంధవిముక్తురాలిం జేయవలయును. (పోవును.)

(కారాగృహపాలకులు ఘోరాయించుచుందురు)

కా-పా—కోన్ హాయిరే తుమ్. బందిఖానాకు ఆనాకు అధికారంలేదు. పో! పో!

మంజరి—అరే! భాయి! పీనాకీ మంచిదారూ తెచ్చినామ్.

కా-పా—క్యా? క్యా? సారా! అవ్! అవ్! ఎన్నిరోజులక్కు మజామజా సారా చూచినామ్. ఏదీ? లేవ్! లేవ్!

(మంజరి సారానొసంగ కారాగృహపాలకులు త్రాగి మత్తెక్కి పడుదురు.)

మంజరి—వీరికిఁ బూర్తిగా మత్తు నెత్తి కెక్కినది. ఇఁక సత్వరమ్ముగ విమల న్విడిపింప వలయును. (అని చెఱసాలం జేరును.)

విమల—అదిగదిగో! మఱియెవ్వరోతురకయే వచ్చుచున్నాఁడు. ఆతఁడీ మొఱకు తురక పంపిన రాయబారి కాఁబోలును. ఇఁక నామానరక్షణంబు దుస్తరంబు. మానభంగమైన మానినీశిరోమణికిఁ బ్రాణంబుతోఁ బనియేమి? ఇదే యీవజ్ర పుఁబోడి త్రాగి యసురులం దొఱంగెద. ఓదయామయా! పరమేశ్వరా! ఈ జన్మంబున ఆరాజసింహునిఁ జేపట్టనోచుకోనైతి. ఇఁక ముందటిజన్మంబునందయిన, ఆకుమార మారసుందరాకారునకుం దారనుగానగు భాగ్యం బనుగ్రహింపుము. ఇదియె నాతుదివందనం బందుకొనుము. (అని ప్రాణత్యాగము చేయ నంకించుచుండ మంజరి ప్రవేశించును)

మంజరి—విమలా! సాహసముమాను! సాహసముమాను! నేను నీనెచ్చెలినగు మంజరిని. కాని తురకనుగాను. (అని కంచుకశిరోవేష్టములం దీసివైచి నిజరూపముతోఁ బ్రవేశించును.)

విమ—మంజరీ! మదీయమనోమధుపప్రీత సంతాపహరణ సుమమంజరీ! ఇప్పటికి నా ప్రాణము కుదుటపడినది! నెచ్చెలీ! నీవెచ్చటనుండి యిచ్చటికి వచ్చితివే? కాఁడు నీమాట జవదాఁటిన మోటుతనంబునకు నాకుం దగిన శాస్తియైనది.

మంజరి—అయిన దేదియో యైనది. ఇక్కడ తడవు మసల వీలులేదు. బీగము పెకల్చెద. వేగమురమ్ము. (ఇద్దఱును పైకిరాఁ దెరజాఱును.)

మంజరి—నెచ్చెలీ! విమలా ఊరిబయట మామిడితోఁటలో నశ్వముల నాయత్తము చేసి యుంచివచ్చితిని. ఉత్తలపడిపోదుము రమ్ము.

(నిష్క్రమించును.)

## 4. రంగము—కొండలోయ

[ఆరావళికొండలోయలో మొగలాయీ సిబ్బందులు చిక్కుకొనియుండ దరీముఖంబున రాజసింహుఁడు మోహరించియుండును.]

రాజసింహుఁడు—

మ. అదిగో! పాపము! మ్లేచ్ఛసైనికులు దైన్యంబొంది యీకొండప్ర
క్కదరీద్వారము మూయఁగా నవిహంగవ్రాతము ల్లింముఁగో
నఁ దినం బిండియుఁ ద్రావ నీరనక ప్రాణాల్ చేతఁగొఁ బూనివా
రు దయాయత్తత నీఁ బోవిడిచినన్ ద్రోహంబు నూహింపరే.

పాప మీ దైన్యసైన్యము లన్నపానములు లేక ప్రాణమాత్రావశిష్టములై యున్నయపి రణరంగమున ముఖాముఖిం బోరాడి, అరాతులం బరిమార్పరలయు నేగాని, అన్నపానీయము లీయక కడుపుమాడ్చి చంపుట క్షత్రియధర్మంబు కాదు. కాని మేము లేనితఱి నుదయపురము స్వాధీనముచేసికొను దురుద్దేశముతో నరుదెంచిన యీముష్కర తురుష్కసేనలం గనిన నాకుం గనికరము జనింపకున్నయది.

[అంత యోగివద్దనుండి యొకచారుఁడు ప్రవేశించును.]

రాజ—(తనలో) ఇదే! శూరుండెవ్వఁడో శత్రుపక్షమునుండియే కాఁబోలు వేగుఁ గనవచ్చుచున్నవాఁడు. (పైకి) ఓరీ! శూరా! విరోధిపక్షమునుండి వచ్చుచున్న చారుండవని నిన్ను నే నెఱుఁగుదును. నీయాటలు నాయొద్ద సాగవు. చూచితివా యీనిశాతకరవాలము?

చారుఁడు—స్వామీ! మీపదంబులాన! నే శత్రుపక్షములోనివానిని గాను. యోగిగారు తమకీయుత్తర మీయ నన్నుం బుత్తెంచినారు.

రాజ—(ఉత్తరమందుకొని యిట్లు చదువును)

“స్వస్తిశ్రీ ఉదయపుర మహాసామ్రాజ్యపతిరక్షణ ప్రశస్తహస్తులగు రాజసింహ మహారాణా వారికి—

ప్రస్తుతము ఢిల్లీపురప్రాంతమునుండి ప్రచ్ఛన్నానందయోగి, ఆశీర్వచన పురస్సరంబుగ వ్రాయు విజ్ఞప్తి.

మీరు దరీద్వారముచెంత సప్రయత్నులరై యున్నారని విని సంతసించితి. విరోధులపైఁ గరుణవహించి దరీద్వారమునుమాత్రము తెఱపింపంజనదు. తన కుమారుని దురవస్థ విని యాలంగీ రొకపెద్దసిబ్బందిని దిలేర్ఖానుండను తన ప్రధానయోధుని యాధిపత్యము క్రిందఁ బంపుచున్నవాఁడట. ఈ రెండుసైన్యము లేకమైన మన కజేయమగును.

యుక్తిపరుఁడగు నా మ్లేచ్ఛయోధుఁ డొకవేళ నుదయపురముపై గాడి వెడలునేమో! జాగ్రత్త! ఉచితజ్ఞులగు మీరు నే నుపదేశించునంతవానిని గాకపోయినను, చనవు బలిమిం దీసికొనిన యధికారమునకు క్షమింపం గోరు,

పరిచ్ఛన్నానందయోగి"

సరియే విమలసమాచార మేమైనఁగో నీవెఱుంగుదువా?

చారు—స్వామీ! ఆమెను రూపనగరంబునుండి రప్పించి కేసరీబాయి ఖైదుచేయించిన దని పకీరువేసమునను యొకచారుఁడు యోగిగారితోఁ జెప్పుచుండ వింటిని.

రాజ—ఏమీ! విమల కేసరిచే ఖైదుచేయింపంబడినదా? ఎట్టి చెడువార్త వింటిని! అయ్యో! నిర్మలమనఃకమలయగు నో విమలా! తుదకు నీకీ దుర్గతి తప్పినది కాదుగదా

చ. జననము నొందినట్టి దినమున్ మొదలుండి మతాభిమానివై
మనసిజమూర్తియైన సుకుమారుని రాజకుమారుఁ గాక మ్లే
చ్ఛుని వరియింపనెల్లనని సోదరితోడఁ బ్రతిజ్ఞఁ బట్టి యే
పునుగని నాఁడు నీదు మతమున్ వ్రతమున్ గతమయ్యె నయ్యయో!

చారుఁడు—దేవా! అతిమానవప్రతిభాశాలియగు మన యోగివరుం డుండ విమలకుఁ గాని, ఆమెవ్రతంబునకుఁగాని గోరంతేని కొఱంతకలుగునే ఆపరోపకారపరాయణుఁడు, ఆమెను విడిపించు ప్రయత్నము చేయుచునే యుండును.

రాజ—అందుకు సందియములేదు. అయినను నీవు వేగముగా నేగి మన యోగివరునితోఁ జెప్పిన వేసులవానినడిగి, ఆమెలవార్త యథార్థోదంతంబు లెఱింగిరమ్ము. యోగిగారి యాజ్ఞ శిరసావహించితినని చెప్పుము. వేగముగా పోయిరమ్ము.

చారుఁడు—(ప్రణమిల్లి నిష్క్రమించును.)

రాజ—అక్కటా! అమాయకురాలగు విమల యెట్టియిక్కట్టులలోఁ జిక్కినది! సహోదరీసువ్యాఘ్రజకేసరియగు కేసరి యెంతటి దోసమునకైన సాహసించును. అక్రూరురాలమాయకురాలగు నీజవరాలిని, నిజగమననైపుణీతృణీకృతరాణ్మరాళిని, గుణశాలిని, పరమయోగ్యురాలిని, ఏమేమిబాములం గుడిపింప సమకట్టి యున్నదోకదా? ఆజిత్తులమారి యాపత్తకాళినిం దనచేతఁ జిక్కించుకొనినది. ఇఁక నెట్టియిక్కట్టులం బెట్టునో? కట్టా! ఏమిచేయనగు?

ఉ. సోదరియింటిలో విమల సుక్కుచునుండెను జాలిఁ జెందవా?
ఈదరి బాసి నేఁ జనిన నేమగునో యని యుందె యుందునా?

మీఁద నరాతిసైన్యములు మించి పురిం జొఱఁ గాచికొంచునా?
ఏదియుఁ దోఁచ దీయెడ నిఁకేమి చేయుదు నందనందనా? 73

అక్కటా! కుసుమకోమలియగు విమల, ఆజడమతుల నడుమ నెట్టియిడుమలం బడుచున్నదో కదా?

ఆ. వె. లేమ పగఱ నడుమ నేమి బాములు పొందు
చున్నయదొ? మఱెట్టు లున్నదొక్కొ?
కాకిమూఁక నడుమఁ గాసిలు నొక పిక
పోతమట్లు దిక్కు మొక్కు లేక 74

అయ్యో! పోయి నేనే విమలను బంధవిముక్తురాలినిఁగాఁ జేసి వత్తునని పరోపకారపరాయణుండగు నీయోగి గట్టి కట్టుకట్టవేసెను. ఈతని కట్టుకట్టి కేమి—

ఆ. వె. ఇంకఁ గాసిపోవ నీమ్లేచ్ఛసైనికుల్
కోన వెడలి పురిని గొల్లఁ గొనరె?
వేల దాఁకు నేని విరుగఁబడి యుదధి
పొంగి లోక మెల్ల ముంచునట్లు. 75

అయ్యో! నాకేమిచేయుటకుం బాలుపోకయున్నయది.

చ. ఇటుఁ గన రాజ్యరక్షణము, మదేలికధర్మము మానరాదు; నే
నటుఁ గన నార్తరక్షణము, సంకుల స్త్రీ, యువ మానరాదు; నా
కెటు గనుఁగొన్న నేమియు నొకింతయుఁ దోఁప దదేమి పాపమో
'ఇటుఁగన నూయి యటుఁగన నేగన గోయి' యిఁకేమిచేయుదున్?

అతిమానవజ్ఞానియగు నీమహానియోగమతి మానితినేని హానితప్పదు. కేవలము దీనరక్షణోద్దేశముచేతనే నేనిచ్చోటువాసి విమలయున్నయెడ కేగినను, లోకులుమాత్రము మామోహనాంగిమీఁది వ్యామోహముచే స్వదేశస్వపరిరక్షణం బుపేక్షించె నితఁడనునింద నాపై మోపక మానరు. ఆ వాదాజన్మాంతము నే నౌదలపై ధరింపవలసినదే. అదిగాక, సకలసుఖంబులు నిరసించి, మరణముం దృణీకరించి, మేనఁ బ్రాణంబులుండునంతకాలము కదనరంగంబునుండి కాలుకదల్పకుండుటయే యోధధర్మము. అట్టిధర్మంబు నిదర్శనపూర్వకంబుగ సైనికనికాయంబునకు బోధింపవలసినభారము నాయందున్నయది.

కావున నేది యెట్లయినను, ఇచ్చోటు విడచిపోరాదు. అయినను నే మును రాజ్యము పోయినను విమలను రక్షింపఁ బ్రతిజ్ఞఁ బట్టియుంటిని ఏది వెరవు?

(అంతలో యవనుండి సంధిని సూచించుధ్వజ మెత్తి సైనికుఁ డొకఁడు పైకివచ్చి)

సైనికుఁడు—గీ. ఉదయపుర రాజ్య లక్ష్మీప యోజమిత్ర!
మత్తరిపుజైత్ర! భారతమాతృపుత్ర!
అక్బరుకుమారుఁ డతిమైత్రి నంపినట్టి
పొత్తుమాటలు గలవివే చిత్తగింపు. 77

ఉ. మీర లుదారమానసులు, మించినవీరులు, వైరికైన స
త్కారము చేయు మేటిసరదారు లగణ్య ఘనులు, హింససేయు నా
చారము మీకులంబున నెఱుంగరు మున్నెన్నఁడైనఁ గాన మీ
తీరునఁ దిండి నీ రిడక దీనులఁ జంపుట శూరధర్మమే 78

అదియునుంగాక,

శా. ఈలోయంగల యోధులం దఱకు నెంతే కుక్క వేఁపున్మ నీ
వాలోచింపుము రాజపుత్రికుల సైన్యం బెచ్చ కొప్పించు, ఇ
ట్లేలా చంపెద వన్నపానములు రాసీకుండఁగాఁ జేసి? భూ
పాలా! దీనుల నేలుమా యిఁక దరీద్వారంబుఁ దీయింపుమా. 79

మఱియు,

గీ. పౌరుషంబునఁ బోరాడి పగఱఁ దాఁకి
కూల్పఁదగుఁగాక దయలేని కూళరీతిఁ
దిండి నీ రీయకుండ వధింప ఘనమె?
ఎన్నటికిని నున్నయది సా వేరికైన. 80

రాజ—(తనలో) పాప మీయక్బరుకుమారుండు దయాళుండగుట మలమలమాఁడు తనదళంబులం గని జాలిఁబూని, అతిదీనముగా నీసంధివార్త నంపె. అబ్బా! వీరిదీనాలాపంబు లాలింప నాహృదయము నీరగుచున్నది. (సైనికి) ఓయీ! సందేశహారా! మీకభయం బొసంగితిమి, కాని మీయువరాజుగారితో మే మొకపరి ముచ్చటింప వలయును.

సైని—చిత్తము. (పోయి, అక్బరుతోఁ బ్రవేశించును.)

అక్బరు—మిత్రమా! మీయౌదార్యమునకు మెచ్చితిమి.

మత్తకోకిలం.

మిత్రమా! మది మెచ్చినారము మీదుగౌరవబుద్ధికిన్
శత్రుమిత్రవిభేద మెన్నక సాఁకినట్టి ప్రసిద్ధికిన్
క్షత్రియుం డన నీవె సుమ్ము ముఖమ్ముమం దనుమాటగా
దీత్రిలోకము లేలఁజాలుఁ జుమీ శనాదిసుశీలముల్. 81

రాజ—అక్బరుకుమారా! మీకభయం బొసంగినారము. కాని మేము చెప్పినట్లుగా ఫాదుషావారి కీచిన్నవిన్నపము చేయవలయును

సీ. తినఁ గట్టఁగొన లేనిజనులు మ్రొక్కో యనఁ
దలపన్ను టుసురు తగులు ననుము;
విషపుగుస్తు నిచ్చి కృష్ణసింహుఁ జంపిన
ఘోరపాపము కట్టికుడుపు ననుము;
హిందూమతంబుపై నింతద్వేషంబు
మొగలరాజ్యవినాశమూల మనుము;
అనుమానమే తన్ను పెనుభూతమై మ్రింగఁ
గుకర్మ కుడుపక విడున దనుము;
రాజపుత్రులతోడి పోరాట తనకుఁ
గదిసి పులితోడ నాడు చెలగాట మనుము;
దాసిఁ జవిఁజూడ వాత్స్యలోఁ దలఁచె నేని
స్వాయముగా వచ్చి పోరాట సలుపు మనుము

ఇంకను గొన్నిరహస్యము లున్నవి, చెప్పెద రమ్ము. ఇఁక మీసిబ్బంది లద్దులేక నేఁడు మాదళంబులలోని రస్తుసామా నుపయోగించి విందారగించి మఱియుఁ బోవచ్చును. (ఇరువురు నిష్క్రమింతురు.)

## 5 రంగము—ఢిల్లీలో నొక గోసాయీమఠము.

[యోగియు, ఫకీరును రహస్యాలోచనము చేయుచుండ మంజరి ప్రవేశించును.]

మంజరి—అహా! చేఁజేతఁ జిక్కిన విమలను మఱలఁ దురకలపాలుచేసితినిగదా! ఆమెను తురకలు నేనే విమలనని యెంత నమ్మిక పుట్టఁజెప్పినను వినక నన్నువిడిచి ఆమెనే తీసికొనిపోయిరి. వారి ప్రసంగమువలన నీపురంబునఁ జీఁకటికోటలో ఖైదుచేయుదురని విని యేలాగునైన నెచ్చెలిని విడిపింప నిచ్చటికి వచ్చితిని. కాని, అబలనగు నా కిది సాధ్యమగునా? వట్టిది. వట్టిది.

(ఆలోచించి) కానిమ్ము. ఏది యెటులున్నను నా కాఁకలి భరింపశక్యము గాకున్నది. ముందీక దుఖ్రసాద విచారించుకొనవలయును. ఈమఠములో వండుకొనఁ జోటు దొరకునేమో!

(సమీపించి చూచి) ఇదిగో మాకు మహోపకారులగు యోగియుఁ ఫకీరు నిచ్చటనే యున్నారు. ఏమి యదృష్టము! మహానుభావులారా! విమల నెచ్చెలి మంజరి నమస్కరించుచున్నది.

యోగి—ఏమీ! మంజరీ! ఒంటరిగా వచ్చితివి. నెచ్చెలి యెచ్చట? (ఫకీరుతో) ఓయీ! విమలను మంజరి విడిపించెనంటివే?

మంజరి—యోగివర్యా! మీరి యుపదేశము ననుసరించి మొదట విడిపించితిని. కాని దారిలో మఱల తురక లపహరించి యిచ్చటి చీఁకటికోటలో ఖైదుచేయఁ దీసికొని వచ్చిరి.

యోగి—అన్నా యెంతిమోసము! సరియే విచారింపకుము. మేమామెను విడిపింతుములే (ఫకీరుతో) ఓయీ! విమల నారంగజేబు కంటఁబెట్టకుండఁ గేసరితోఁ గట్టుదిట్టము చేసివచ్చితివికాదా?

ఫకీరు—చిత్తము.

యోగి—మంచిది ఏమీ!

గీ. జోధపురపు రాణి యూరలే దారాజ్య
మపహరింప నిదియె యదనటంచు
జ్ఞాతి లంచ మీయఁ గైకొని పాదుషా
వాని రాజుఁ జేయఁ బూనినాఁడె !

అహా! మితిమీఱిన వీని పేరాశ వీనిని మతిలేనివానినిగాఁ జేయుచున్నది. తానొక, అనామధేయుని రాజుగాఁ జేయువాఁడఁట; ప్రజ లంగీకరించువారఁట! యోధపురపు రహత్తూరు వీరాగ్రేసరుండు ఠాకురు దుర్గాదాసు తనప్రక్కలో బల్లెమని యెఱుంఁగడు కాఁబోలును.

[అంత పరివ్రాజికావేషముననున్న యోధపుర వీరమాత పైకివచ్చి]

వీరమా—ఇదియేమి? 'యోధపురము, దుర్గాదాసు' అని యెలుఁగెత్తి యెవరో యఱచుచున్నారు. దుర్గాదా సిక్కడి కెట్లువచ్చెను? కంఠస్వర మట్లే యున్నది. అవును దుర్గాదాసే! ఓయీ! ఠాకుర్ దుర్గాదాసువా నీవు?

యోగి—(పకీరుతో) ఓయీ! మంజరియు నీవును లోనికిఁ జని యగ్నిహోత్రములను సిద్ధము చేయుచుండుఁడు. ఈమె యెవ్వరో నన్నుఁజూచి భ్రమపడినది. విచారించి వచ్చెద.

మంజరి, పకీరు } చిత్తము. (నిష్క్రమింతురు.)

వీరమా—ఓయీ! ఠాకురు దుర్గాదాసువా నీవు? అణుమాత్రమయిన గుర్తింపనేరనైతిని. ఇదియేమి యీవేషము?

యోగి—దేవీ! యోధపురేశ్వరీ! నామాట కేమిగాని మీరిచ్చటి కీరూపంబున రాఁ గారణంబేమి?

వీర—తీర్థయాత్రకుఁ గాశికి బోయి, బాలుని శుభోదంతంబు లెఱింగి రా నుదయపురంబున కరిగిన పురోహితుని సమాచారము తెలియరామిఁ గుమారుంజూడ నుదయపురంబున కీప్రచ్ఛన్నరూపంబునం బోవుచుంటిని.

యోగి—దేవీ! చిరంజీవులగు కుమార మహారాజావారు మేనమామగారియింట నిగవ్రావాడక పెరుగుచున్నవారు. పాపము! మన పురోహితుండు సుశర్మ మ్లేచ్ఛుల చేతఁ బడి మడిసెను.

వీర—అయ్యో! సుశర్మగతించెనా? ఎంతపాపము. హాహా! అధరాముని దారుణమరణంబునకు నేనే కారణమైతినా!

యోగి—దేవీ! విచారింపకుఁడు. దీన మీదోష మేమికలదు? ... ... ... కుమారుని క్షేమసమాచారము లెఱింగియుండియుఁ బంపక యింతకాలము జాలముచేసినందుకు క్షమింపవలయును.

వీర—పోనీ! దీనికేమిలే! ఎచ్చటనైన సుఖముగా నుండినంజాలును. ఓయీ! యోధ

శూర వీరాగ్రేసరా! పితికికందలేని పోటుమానిసివి. నీవును, ఈ యలంఘ్యరు పరిపాలన భయకారణమైనదా? ప్రచ్ఛన్నవృత్తిని సంచరించుచున్నావు!

యోగి—అమ్మా! ఇది భయముచేఁ బూనినవేసముగాదు. నాఁడు మీతో రాజస్థానము నిస్తురుష్కంబుగాఁ జేయ శపథంబుఁబట్టనే అది మొదలు నేనిట్లే సంచరించుచుంటిని. తల్లీ! దానికేమిగాని తమ రిచ్చటనుండిన నొక దీనురాలిం గాపాడఁగలిగియుందునుగదా యని యిప్పుడే తలపోయుచుంటిని. ఇంతలో దైవానుగ్రహంబున "ఆడబోవుతీర్థ మెదురాయె" నన్నట్లు తమ దర్శనలాభంబు గలిగె.

వీర—ఏదీనురాలిప్రాణరక్షణము నేఁ జేయవలసియున్నది? వేగఁ జెప్పుము.

యోగి—దేవీ! చూచితిరా! అలకాపురంబువలె నపూర్వగోపురపుమాపురంబై, సిరులకుఁ గాపురంబై, సుఖములకు దాపురంబై, మొగలాయీ సామ్రాజ్యలక్ష్మికి నూపురంబై చూపుమేర దూరంబునం జూపట్టు నాపురగోపురంబే ఢిల్లీపురగోపురంబు.

లయగ్రాహి

కొమ్మ! కనుఁగొమ్మ జలదమ్ము లనుఁ గ్రమ్మ శశి
కిమ్మెసఁగ జాలి గగనమ్ముఁ గనుకోటల్
కమ్మగు తెమ్మెరల కిమ్ముగు నతమ్ముఁ గను
మమ్ములను జిమ్ము నగరమ్ము విరిఁదోటల్
దొమ్మిగ గజమ్ములు హయమ్ములు రథమ్ము లిరు
గొమ్ములను గ్రమ్మఁ జన నిమ్మ వని బాటల్
నెమ్మది ముదమ్మెసఁగు సుమ్మి దిపురమ్మునఁ గ
రమ్ము సుఖమమ్మగు ప్రజమ్ము గతచింతల్. 84

వీర—అవును. ఈఢిల్లీపురం బెంతయు శోభస్కరముగానే యున్నది. కాని, ఆదీనురాలి సంగతియేమి?

యోగి—దేవీ! ఇదిగో మనవిచేయుచున్నాను.

ఉ. అల్లదె! చూడు మా దెసకు నాకస మంటుచు నల్లుకొన్న యా
నల్లని చెట్లచాటునఁ గనంబడు సౌధ మొకండు, పంపఁగాఁ
జెల్లదు లాతివారల వసింతు రలంఘితస్త్రీలు గావునన్
మెల్లగ మీర లందుఁ జని నేఁ డొకజవ్వనిఁ బ్రోవఁగావలెన్. 85

వీర—ఓయీ! ఆధీనురాలగు మానిని యెవ్వరో యెఱింగింతువేని, ప్రచ్ఛన్నంబున నేల, బహిరంగముగ నేపోయి మ్లేచ్ఛగతుకభటుల శిక్షించి, ఆమచ్చెకంటిని విడిపించుకొని వచ్చెద.

యోగి—దేవీ!

గీ. ఆయమ యమరసింహు ద్వితీయపుత్రి
విమల, సోదరిచేఁ జెఱఁ బెట్టఁబడియె;
మీకుఁ గాఁబోవు మఱఁదలు, మిగుల వెతలఁ
జెందుచున్నది వేగ రక్షింపఁ దగుదు. 86

వీర—ఓహో! విమలయా! ఆసాధ్వీసాక్షి రక్షణం బవశ్యకరణీయంబే. ఇదే పోవుచున్నాను.

యోగి—దేవీ! ఇది సరిగాని—

గీ. ఇది వైరిజనుల కిమ్మగు
ప్రదేశ మిటు చనఁగ నెగ్గు వచ్చునొ యేమొ,
సదమలమగు పురుషాకృతి
నీఁ దగంగొని యేగుమమ్మ నీరజనేత్రి! 37

ఇవే దుస్తులు- ఇవి మీసోదరుండగు రాజసింహునివి. ఆతఁ డొకపరి వీని నొక కారణంబున నాయొద్ద డించిపోయెను.

[దుస్తులీయ ధరించుకొని వీరమాత లోనికిఁ బోవ నొకచారుఁడు ప్రవేశించును ]

చారుఁడు—రమ్. రామ్. (నమస్కరించును.)

యోగి—ఓయీ! నీ వాగావళికొండకనుమనుండియేగదా వచ్చుచున్నావు?

గీ. అట దరి న్నిల్చి రాజసింహుఁడు యవన
వాహినీగజములు వెలువడక యుండఁ
గాచియున్నవె మిగుల జాగ్రత్తతోడ?
యోధుఁ డా దిలేర్ఖానుఁ డెందున్నవాఁడు? 88

చారుఁడు—స్వామీ! రాణావారు లోయచెంత నప్రమత్తులరై యున్నారు. ఇంకను దిలేర్ఖానుని సిబ్బందులు కలియలేదు. అక్బరుకుమారుండు సంధింగోరఁగా రాణా

వారు మొగలాయీ సిబ్బందులను నిన్న నే దారి నొసంగినారు. కాని మఱియొక్క ఘోరవార్త వింటిని. చెప్ప నోరాడకున్నది.

దుర్గా — ఏమా దుర్వార్త ?

చారు — ఆర్యమతవిరోధియగు వామ్లేచ్ఛచక్రవర్తి జగద్విఖ్యాతమగు కాశీవిశ్వేశ్వరాలయము నేలపాలుచేసి యందలి సువర్ణలింగం బపహరించెనట

దుర్గా — హర! హర! (చెవులుమూసికొని) హతోస్మి! హతోస్మి! హా! (కూలఁబడి మెల్లఁగ లేచి) హా! కష్టా! దుర్బుద్ధే! తులువా! తుచ్ఛయవనా! ఎంత పనిచేసితివిరా! ఓరోరి చెనటీ! ఈచెడుబుద్ధి నీచేటుకాలమునకే పుట్టినది సుమా! లేకున్న సర్వప్రళయంకరభయంకరాకారుఁడగు సాక్షాద్విశ్వేశ్వరునికే యపచారము చేయ సాహసించితివా! ఎంతపని! ఎంతసాహసము! ఎంత మదోన్మత్తత! ఎంతపొగరుఁబోతుఁదనము! విగ్రహాంతకుల మగుదుమని పంతముఁ బట్టి మూరెడుపొంగి బారెడు క్రుంగిన నీపూర్వులచరిత్రలైనను నీకు స్ఫురణకు రాలేదురా! దురాచారపరాయణా!

సీ. సోమనాథునిగుడి భూమిపాలొనరింప,
గజనీకి నిజకులక్షయము గాదె,
కాశివిశ్వేశ్వరుఁ గాఁగ దన్నఁ దలంచ
గోరీకి కలమెల్లఁ గూలిపోదె,
గోద్విజాలికి గోడుగూర్చిన మహ్మూదు
తుగ్లకు మతి చెడి తూలిపోఁడె;
హనుమవిగ్రహము గూల్చిన మొజాహిదుషాహి
భూసురశాపాగ్ని బుగ్గి గాఁడె;
నేఁడు విశ్వేశ్వరునిగుడి నేలఁగలిపి
శ్రేయముంగాదె నీవు మూఁచెదముగాక
రమయు రాజ్యంబు భిన్నభిన్నములు గాఁగ
నిఖిలసంపత్తిం గో నశించెదవు గాని. 89

కానీ! మత్సరబుద్ధిచేతనో నీతుచ్ఛమ్లేచ్ఛబుద్ధిచేతనో దేవాలయముం ద్రోయించి

లింగము నపహరించితి వింతమాత్రమున నార్యమతము నశించుననుకొంటివా? కాశీమహాత్వము తగ్గుననుకొంటివా!

మ దురహంకారముచేత దేవళములం ద్రోయింతు త్రోయింతు పో
తురకల్ కాళ్లచు గుగ్రుల్మ విగ్రహముల ద్రొక్కింతు త్రొక్కింతు పో
వర: ష్ట్రోయపట్టిష్ఠులౌ ఋషికలాః స్థాపితంబై యన
శ్వరమా నార్యమతాద్రి లేశము మెదల్పం జాలుదే చచ్చినన్?

అదే వీరమాత పూరుష వేషమున వచ్చుచున్నది. ఈమె స్వమతావేశమున ప్రస్తుతకార్యము పేక్షించుఁ గావున నిప్పటికి విశ్వేశ్వరాలయవృత్తాంత మీమెకుఁ దెలియకుండ మఱుగుపఱచెదను.

వీర—(పురుష వేషమునఁ బ్రవేశించి) ఓయీ! నే నిఁకఁ బోవచ్చునా?

యోగి—(తనలో) ఈమె మూఢమూర్తులు రాజసింహునివలె నుండి నన్నే భ్రమింపఁజేసినది (పైకి) అమ్మా! సత్వరమ్మున నీవగత్యుణివై రమ్ము. ఆమెను విడిపించిన వెనుక తమ రామెతో పన్యదుర్గమున నుండుఁడు. దర్శనమునకు వచ్చెదను.

(నిష్క్రమింతురు.)

## 6. రంగము — చీఁకటికోట.

[వసారాలో గులామును, మహమ్మదాలియును బ్రవేశింతురు.]

మహమ్మ—అరే! గులాం. శేర్ రాజపుత్రుల్లాగ లాయక్ సే మాల్గాడు సున్నాక్ లేదురా? అయిన్గ్లీ మాకీ నిఖా సేయుడాన్కి యెందుక్ యేడుస్తావీ? మాకీ అందమ్ సందమ్ యేమీతక్వా? ఇఖ మావీబలం యేన్గాబలమ్. నాతో కుస్తీ సెయ్యడాన్కి జయపూర్, జోధ్పూర్, ఉదయపూర్, మిథుక్ఫూర్, ఢిల్లీ, అజ్మీర్కె ఏఅద్మీ, ఏఫయిల్ మాక్, ఏరస్తాన్ వస్తాహో రహ్మక్, బస్తీమే సవాల్.

గులామ్—అచ్ఛా మహారాజ్! నీదిబలమ్ పందీబలం. గున్నపోత్ బలమ్.

మహమ్మ—మరీదేఖో! ఇప్డు పాదుషా మాకీ యెంతగౌరవమ్ సేస్తాడ్?

గులామ్—నిజమ్సర్కార్ - పారయేస్నా పులావ్ మీకేయిస్తార్. మునుపు మాకీ యిచ్చీవార్.

మహమ్మ—ఇంకామటి యేమిసూనివావ్? కేసరీబేగమ్ మున్ను మాకేసి తోడా తోడా గోసానేసేది. ఈయిన్గ్లీ వచ్చినకాడ్నుంచి సర్వాసుంబాలా. జనానాఖానా

హేరంగీరం ఏదీ ! అడ్డూలేదు. ఇప్డే యిమ్లీదగ్గిర్కి పోవాల్. నేను అచ్ఛా లాయిక్ వున్నానా లేదూ సెప్పు.

గులామ్—అచ్ఛా దేఖో ! బల్ షేషుక్, నీపోషక్, నీయేషం నీమీషం. నీహుకు నీపెకు, నీరూపం, నీయేషా యేరాచవానికి వుంది సర్కార్ ?

మహ్మద్—అచ్ఛా ! రా ! యింల్లాందగ్గిర్కి పోదామ్. (పోవుదురు)

(తెఱయెత్త లోపున విమల ఖిన్నవదనయై కన్పించియుండును.)

విమల—(తనలో) హా ! దీనబంధూ !

చ. కటకట ! దైవమా ! జననకాలవిశేష మదేమొ ? పెక్కునం
కటకాల కిక్కనైతి స్థిరగాలిశనేర్చిన నాటఁగోలె; నా
కిట గతిఏమి? యే నోములు నివిపదంబుధి దాఁటనేర్తు ? ఈ
కటులమునందు వ్రాసిరివె సిచ్చుల చేఁబడఁ బాపపుఁ విధి!

అక్కటా ! తల్లిగర్భంబునుండి యెట్టిదుర్ముహూర్తంబున భూమిపైఁ బడితినో గాని, పుడమిపైఁ బాదమిన గడ్డయైన గడపకుండ. పడరాని కడగండ్ల నెడలేక పడుచున్నదాన. వృద్ధులగు జననీజనకుల ఘనతరపిచారవారాశిం గూలఁద్రోసి, ఘోరులగు సహోదరు తనకున్న యగ్ని కారాగర్భంబున మిన్నుమన్నుఁ గానక, పాలుమాలి, జాలిఁదూలి, తూలిపడుచు, ప్రజ్వలితహుతాశనకీలల స్మరసింపఁబాలు పవనవార్కి లలం గన్నతూలములలీలం గీలుకొలిపి, నవీనయమనోమహీరుహంబు దహించి, భస్మీభూతంబు గావించి, యింక నపశమించకున్నయది

కటకటా ! కఠినులగు నీకుటిలకాంతల యంతరంగంబున నిఘంటువునందు దయాదాక్షిణ్యములను రెండు పదంబులు ప్రక్షిప్తంబులు కాఁబోలు. అమ్మో ! మందభాగ్యురాలనగు నాకు సాకుము చేయవచ్చిన నెచ్చెలి మహారణ్యమధ్యంబున మటుమాయమైపోయె. అక్కటా ! నాయనుంగు సంగడికత్తె ఘోరసత్వశరణ్యంబగు నా మహారణ్యంబున నేవయిపోయెనోగదా ! దయామయా !

[గులాం ప్రవేశించును]

గులాం—ఇమ్లా ! జోషియార్ ఖోరాసర్కార్ మహ్మదాజీరా వస్తూవున్నార్.

గీతిక. దేఖో నేడే సికీ సిఖా సేస్తార్
లేఖుంకు ఆఖర్కి జులుమ్ సేస్తార్

అడ్గూ కేసరీబాయి ఆజ్ఞ యిచ్చార్
పిడ్గూ కేమూ ఫక్ బల్ వేచీ తెచ్చార్. 92

(వికారముగా గంతులువేయుచుఁ బాడును.)

విమల—కటకటా ! కఠినవిధీ !

చ. ఒకదెస నీగులాము కఠినోక్తులు పల్కుచు 'నెద్దుపుండు కా
కికి సరకే' యటన్నగతిఁ గేరుచుఁ ద్రుళ్లుచు గంతులాడ, నిం
కొకదెస నాపిశాచి పుఱులోడక త న్వరియింపఁ గోర, న
న్నకట! విరోధిమధ్యమున నంగదలం గుడుపించుదే విధీ. 93

అక్కటా! ఈకొకిదికి వేసంపు గులాపుగాడిద మత్తెక్కి, ఒక్కదిక్కున వెక్కసంబులాడ, అమ్రిక్కడి టక్కరరాజకుమారునివలె నటించుచు మాటి మాటికిఁ దన్ను వరింపుమని మిక్కిలి చిక్కులంబెట్టుచుండ నీదిక్కున దిక్కుమాలిన దీనురాలి పోలిక నుండుమని నాఫాలతలంబున వ్రాసియుంటివే విధీ ! హతవిధీ !

[అంత మహమ్మదాజీ ప్రవేశించును]

మహ్మ—అరే ! గులాం ! ఆడవాళ్ళతో మాట్లాడ్డానిక్కి మాకీ సాలా మొహమాటం. మాకే నిఖా సెయ్యడానిక్కి దీన్కి సిపార్సు చేయి. నీకీ మంచి యినామ్ యిస్తామ్.

గులాం—అచ్చామహారాజ్ ! మీకే మెహర్బానీ మాకీ వుండావుంటే యినామ్కీ యేమీ తక్వా ? అవష్యం మీకీ యిష్కీకీ సాసాయింపుసేస్తామ్. ఆవ్ మహారాజ్ !

మహ్మ—మరీ జావ్! (కొంచెమునడచి) అరే! మాకీ తోడా తోడా మొహమాటమ్ యేస్తాదీ. మాకీ ఆనాకీ జరూర్ లేకుండా బందోబస్తుచేయి.

గులాం—క్యా ! సర్కార్ ! పెళ్ళికొడుక్కు లేందీ పెళ్ళి ! మంచిమాట సెప్పినావ్! రా మహారాజ్ ! పర్వాలేదు. (చేయిపట్టుకొని లాగును.)

మహ్మ—ఛాఫ్ ! చోడ్దేవ్ ! వస్తామ్వుండూ ! పెళ్లికి యెల్లటం మజా నీకీ యేమి తెల్సనా ? (వెనుకతీయుచుండ గులాము బలిమిఁదీసికొని పోవును.)

విమల—అదిగో ! అమ్రిక్కడు లీదిక్కునసే వచ్చుచున్నారు. ఇఁక నేమిదిక్కులం బెట్టుదురో కదా దైవమా ?

కవిరాజవిరాజితము.

పరమదయాకర, భాగ్యగుణాకర, పాలనఁ జేయుర పాపహరా!
శరణు మహేశ్వర, శర్వ, సురేశ్వరసన్నుత, శంకర, చంద్రధరా!
దురితవిదారణ, దోషనివారణ, దుష్టనిశాచరదోర్దమనా!
కరిపరిభాముల బాళినిఁ బొందెడుబాలను నావెతఁ బాపు హరా!

మహ్మ—బలే! బలే! ఎంతతమాసాగా పాడుతూందిరా పెళ్లికూతురు!

గులాం—గానాసై మహారాజ్! దివానా కొడత్ సేసుంది.

మహ్మ—దూపార్లివ్? అది హాలాకరకం శోకం నీకీ జనానా సంగీతకం సుజాయేమీ తెల్సేద్? ఇదే మంచిఅవకాశం. జావ్. జల్దీ నామాటు సిపార్సుచేయి.

గులాం—అచ్ఛసర్కార్! (విమలతో) ఓసీ! దయ్యంనేదూ సైతాన్ నేదు పెద్దామ నిషి శెల్లికొడక్కు వచ్చావచ్చార్. బుద్ధిగాయిను. మహాకోటాసర్కార్ ధూ ద్వార్ జస్వంతసింగ్కుబేటాం. చూడు! ఎంతరాబు! ఎంతదర్పం! ఎంతహో యల్! ఎంతడవుల్.

విమల—హా! జగదీశ్వరీ! ఈకలుషమాలిన క్రూరుల దురాలాపంబులు వినవోప.

ఆ. వె. చెవ్పలలోఁ దూపాకిఅవల పోలికఁ జొచ్చి
మెదడు దూసి గాసి మేసనంజీ
పాణములనదీయ వచ్చెరా! యింక నెం
త్తో కష్టమెంత మోఁడియుపురో నాడి! 95

మహ్మ—అమ్మా! (నాలుకఁగఱచుకొని) నై! నై! తక్సీర్ మాఫ్. అమ్మాయీ యిక్లీ! నేను యోధాపురంరాజు అస్వంతసింగు కుమారిన్ని. రాజపుతున్ని కాను. రాజపుత్రుల్ని. అనుమానం మాను శెల్లీసేసుకో. నేనే రేపు యోధా పురం మహారాజునైపోతాను. రా! శెల్లీసేసుకో.

విమల—ఓరీమొద్దా! నీకు పెండ్లికావలెనా? నీవు రాజపుత్రుఁడవా? 'తలపరువునోరే తెలుపు' నన్నట్లు నీనోరే నీగుట్టుమట్టుల బయలుపెట్టుచున్నదే. తలకుమించిన పోకడలకుఁ బోక నీదారిని బొమ్మ లేకున్న నీకుఁ జెప్పినవారికిని నీకును బుద్ధివచ్చునట్లు చేసెదను.

ర గ డ.

తొలఁగిచను మఱి, తులువ! వినుమిఁక తలకుమించిన పరువులెందుకు?
వలదు నీ పరువునకు నను గని వలపుఁ జెందకు, వగలఁ బొందకు;
తలఁపఁగను తలపరువు నోటనె తెలియునకు నొక చిన్నమాటనె;
తొలఁగవే నీవను మొక్క వేఁడెద దొలఁగఁజేయుకు తెప్పపాటున. 96

[అంతఁ గేసరీబాయి ప్రవేశించును]

కేసరి—(చటాలునవచ్చి) ఓసి! ధూర్తురాలా! గమ్యాళిగంపవై, యేమే నీకాఁబోవు భర్తం దూఱుచున్నావు అతఁ డెవ్వఁడనుకొన్నావు? యోధపురకుమార మహారాజు. సుకుమార మారసుందరాకారుఁడు.

విమల—ఛీ! ఛీ! నీచురాలా! నాయొద్దనుకు రాకుము. మచ్చలేని యచ్చపురాట్కులంబను చందనవనంబున గచ్చపొదమచ్చునఁ బుట్టిన తుచ్ఛురాలవు.

కేసరి—ఏమేమీ! చింత చచ్చినను పుల్ల యింకను చావకయున్నదే పోనీ నామాటలేమి లే. నీవీ మదనమోహనమూర్తిని, యీ దివ్యసుందరాకారుని, ఈయోధపురరాట్కుమారునిం బరిణయంబయి, తత్కీర్తికాంత దిగంత కీర్తనీయంబుగా రాట్కులంబెల్ల నిష్కళంకంబుగాఁ జేసి నాథునను బరాభవింతువుగానిలే.

విమల—ఓసీ! గుణవతీ! ఇల్లలికినంతనె పండుగ కాలేదు. ఇంతమాత్రమునకే హేళన మేల?

కేసరి—పండుగన్నమైనది కనుక నే హేళనము.

విమల—అప్పుడేమైనదా! కేసరి! తొందరపడకుము. విదియనాఁ డగపడని చంద్రుఁడు తదియనాఁ డగపడక మానఁడు.

కేసరి—తొందరేంగుకు ముందున్నది ముసళ్ళపండుగ! చెల్లెలా! కోపమేల? ఎంతయో ప్రయాసపడి నీకీసంబంధము కుదిర్చితిని ఇటుచూడు. పెండ్లికొడుకు నీకుఁ దగిన వాఁడేనా? సిగ్గేల? వెళ్ళి యొడిలోఁ గూర్చుండుము. మేముంటిమనియా సిగ్గు? మేము పోదుమా! గులాం! రా!

విమల—ఓసీ! కేసరీ! నేనిపు డిట దైన్యపడితినని పరిహసింపఁబోకుము. చీకటి వెనుక వెన్నెల రాకమానదు. నీయేపు రూపుమాపు నేవీరపురుషుండు నాపాణిఁ బట్టనున్నవాఁడో యెవరి కెఱుక? నీనుగుటనే పొర్లి పొడువలేదు గదా?

కేసరి—ఏమేమీ? నిన్నుఁ జేపట్టు రాపట్టి యీపట్టున నే కలఁడు. నీయట్టి రజ్జులాడియే పట్టిముద్దుపెట్టిన నట్టివంకయే చూచినదఁట. పోనీ! నీయనుమానము నేనే తీర్చెదనులే. (మహ్మదాజితో) అయ్యా! యోధపురేశ్వరా! ఇదే మదీయసహోదరియగు నీవిమలను మీ కిప్పుడే కన్యాదానంబుగా సమర్పించుచున్నదానను. కావున దయచేసి పాణిగ్రహణంబు చేయుఁడు.

మహ్మ—(సిగ్గుచే తలవంచుకొనును)

కేసరి—అయ్యా! సంకోచింపకుఁడు. మీ యౌదార్యమునకుఁ దగినదియే. (విమలతో) సోదరీ! ఏదీ నీహస్తము? ఒప్పగింతపెట్టెదను.

(అని హస్తమును బట్టుకొనఁబోవును.)

విమల—ఛీ! ఛీ! దుష్టురాలా! నన్నంటఁబోకుము.

పంచచా. దురాత్మురాల! ముట్టరాకు దూరముండు మట్టె! నీ
శరీమందుఁ, బ్రాణమూన స్వాంతమందు నెంచి తేన్

కేసరి— ఊరో! యెట్టెంచ చీమకన్న మున్నుఁ జూడుఁ డీతొరన్
జొరన్వలెన్ భయంబు పుట్టె శూరురాలి మాటకున్.97

ఓసీ! వగలాడి! తాటియాకుల చప్పుళ్ళకుఁ గుందేళ్లు జడియవు. ఇఁక నీయాటలుగట్టిపెట్టి నేఁ జెప్పినట్లు వినుము. లేకున్న నీతల కోటకొమ్మునకుం గట్టించెద. (బలవంతమున విమలచేయిఁ బట్టి మహ్మదు చేతిపైఁ బెట్టు నమకట్టు వాఁడు సిగ్గుపడుచుండును)

విమల—(చేతులు జోడించి)

మ. అకటా! కావఁగ నిద్దియే తఱి మదంబా! దీనసంరక్షిణీ!
అకలంకంబగు భక్తి నీపదము లత్యాసక్తి నర్చించు నా
దుకరాంభోజము లీమె యీసుఁగొని యీ మున్బద్ధి, దుశ్శీలు, మొం
డి, కుజాతుం డగునీచుకేల నిడుచుండెన్ బ్రోవుమా! యీశ్వరీ!98

[అంత వీరమాత పురుషవేషమునఁ బ్రవేశించి]

వీరమా—(కేసరితో) ఓ హింసకారీ! కేసరీ! నీపాపకూపంబు నేటికిఁ బరిపూర్ణముగా నిండినది. ఇఁక నొక చుక్కయయిన భరింపనోపదు. (మహ్మదాజీతో) ఓరోరి కష్టముష్టింపచా! నీకా విమల పాణిగ్రహణము కావలయును? ఇదే నిన్ను వరియింప ముక్తికాంత యెదురుచూచుచున్నది. కేసరికూడ నిన్నత్తవారింటికంపకము పెట్టునులే. ఓసీ! దోషకారీ! కేసరీ!

ఉ. ఓసి దురాత్మురాల! యిటు లోర్వఁగ నేమిటి కోడ బుట్టునే
గాసిలఁజేయు గౌరవము గల్గెనె, కేసరి యన్నపేరు నీ
కే సరి దోషకారి! యిదె యీ నిశితాసిని వేడ్కఁ గోసి ని
న్నే సరిఁ జేసెదన్ దురుకుఁ జేసిన దోసము మాసిపోవునే. 99

కేసరి—(అచ్చెరుపాటుతో) ఆ! ఏమిది? పోతుటీఁగకైనను చొరరాని యీ మందిరంబున నీపురుషుం డెట్లు రాఁగలిగె? ఇఁక నిచ్చో మసలిన హాని తప్పదు. (పోఁబోవును.)

వీర—ఓసీ కేసరీ! ఎందుఁ బోయెద వాఁగుమాఁగుము. ద్వారములన్నియుం బంధింపఁబడినవి. వ్యర్థప్రయత్నములు చేయకు. ఇదే నిన్ను వధించుచున్నాను. దిక్కుఁగలవారిని వేఁడుకొనుము. (అని కత్తిచేఁ దెగవేయఁబోవును)

విమల—(అడ్డునిలిచి)

పంచ. ఓహో! పరోపకారబుద్ధి నోముమా దయాంబుధీ!
అహంకృతిన్ శమించి దీనురాండ్రి మాదరింపుమా!
మహోపకారి యయ్యు నీవె మానుశప్రాలె సూ
సహోదరీవధంబు గానఁ జాల క్రోధ మాపురా 100

వీరమా—విమలా! నన్నాపకుము. ఎత్తినకత్తి నిరర్థకముగ విడుచుట క్షత్రియోచితంబు గాదు.

విమల—మహానుభావా! అట్లయిన మీకరవాలంబునకు నన్ను ముందు బలిగఁ జేసి పైని మీచిత్తము వచ్చినట్లు చేయుఁడు.

వీరమా—ఓసుందరీ! నీయందలి వాత్సల్యముచే నీఘోరపాతకి నిప్పటికి విడిచిపెట్టితిని. ఇఁకఁ బోదము రమ్ము. (కేసరితో) ఓసి కేసరీ! నీచెలికత్తెయవల్లను, నీతల్లికగుప్పు చల్లఁదనమువల్లను బ్రతికిపోతివి. ఇఁక ముందయిన బుద్ధిగా నుండుము. విమలా! పోదము రమ్ము. (నిష్క్రమింపఁ దెరజాఱును.)

శ్రీ

# రసపుత్రవిజయము.

## చతుర్థాంకము

### 1. రంగము—యోధపురమునకుఁ బోవుమార్గము

[యోగియు, రాజసింహుఁడును, అజితసింహుఁడును ప్రవేశింతురు.]

రాజ—స్వామీ! మొన్న యోధపురీపురోహితునివేషంబున మన యజితసింహుని వం
చింప వచ్చిన యామ్లేచ్ఛుండు చిరంజీవి కిచ్చిన యుత్తరములలో నిదియొకటి.
దీనిం గూర్చి మీయభిప్రాయ మేమి?

యోగి—(చదివి చూచి) మిత్రమా! ఈ యుత్తరము నే నమ్మఁజాల.

మ. అతిశూరా యమరాజి యంఘ్రి రేసున సుతుం డాత్మీయులన్ సీడి రా
జ్యస్థుం జేసె, జయింపరాదనుచు నీచు ల్కిట్టి దుర్లేఖను
న్మతి సృష్టించెను, గాని యక్బరిటు గార్జన్యంబునం బూని నా
వ్యవృత్తిమం జేయఁగ సాహసింపఁడని యూహింతున్ సుహృన్మిత్రమా!

ఇదియంతయు వలంపురు స్వకపోలకల్పితము దురాలోచన లేని వారి దురాలో
చనలు మన మెఱింగినవే కదా!

ఉ. ఉత్తర మంపె లోన నిరులున్నవి లేనివి కొన్ని వ్రాసి, పై
నుత్తరమంపుఁ బుత్రికను నుత్తవిలాసము వ్రాసి, దాని ని
జిత్తులమారిచే మనకుఁ జెందఁగఁ జేసె, నిజమ్ము, వీని యో
యెత్తులు క్రొత్తవే మనకు, నెన్నఁడు చూచు చునున్న వేకదా 102

రాజ—స్వామీ! అయినచో అక్బరుకుమారుం డీసమాచారము వినతోడనే సౌరాష్ట్ర
దేశంబునకుం బాఱిపోఁ గారణంబేమి ?

యోగి—తండ్రి క్రౌర్యమునకు నొచ్చియో, మన యౌదార్యము నమ్మియో; దాని
కేమిలే. మొన్నటి యాబ్రాహ్మణరూపమ్లేచ్ఛుం డెంతటి ద్రోహము చేయ
సాహసించి వచ్చె నను కొంటివి! దైవానుగ్రహముకల్మి మన మింతలో మేలు
కొనఁబట్టి గాని లేకున్న నీ చిన్ని మేనల్లుఁ డీపాటి ఢిల్లీలో ఖైదీగానో, లేక—

రాజ—ఆహా! యెంతద్రోహ మెంతద్రోహము! స్వామీ! మీ ఋణము మే మాజన్మ దాస్యము చేసియుఁ దీర్చుకొనఁజాలము.

యోగి—ఇందులో మే మొనర్చినదేమున్నది.

ఆ వె బాలు బ్రాణముఁ గొన బందూకు దట్టించి
గుండెఁ బెట్టి కాల్చు తఱి యెఱింగి,
వాని చేత వాని ప్రాణముల్ గొని వానిఁ
దీసికొన్న గోతఁ ద్రోసి తివ్వు 103

(అజితసింహునితో) బాలకా! ఆబ్రాహ్మణరూపచండాలుని విశ్వసించి, వాఁడు పిలిచినంతమాత్రమునఁ బోఁదగునే?

ఉ చిన్నకుమార! యట్లొకఁడు చీరఁగ నే యిలుదాఁటి పోవుటే
మిన్నక మోసగాని చెయి నంగొని వచ్చుట మంచిదయ్య! వా
ని న్నిజమైన విప్రుఁడని నమ్మితి వయ్య! అయ్యొ! నీ
కెన్నఁడు లేని బుద్ధి జనియించుటకుం గారణ మేమి తెల్పుమా? 104

అజిత—సాధువర్యా! నాబుద్ధిలేమికి సిగ్గింప వేఁడెదను. ఆవంచకుండు తాను మాపురోహితుండనని నమ్మిక పుట్టఁ జెప్పి—

ఆ. వె. అమ్మగారు పంపిరని వార్తఁ జెప్పె,
నమ్మకున్న నుక్కుటమ్మఁ జూపె,
మామగారు రాఁగ మనవిచేసెద నన
వ్యవధ లేక జననిఁ బ్రతుకదనియె. 105

యోగి—నాఁడాయోధపుర పురోహితునిఁ జంపి, ఈ త్రాగుబోతులను సంగ్రహించి చేసిన మోసమా యిది! కానీ ఆమోసగానికిఁ దగిన శాస్తి యయినదిలే. రాజసింహా! ఇఁక నొక యామమునఁ బ్రయాణములో గమ్యస్థానముఁ జేరఁగలము. అజితసింహా! నీవు నడువఁజాలవు మేనాపయి నెక్కుము

అజిత—స్వామీ! చక్కని యీచక్కంగల చక్కందన మెంత చూచినను నాకుఁ దనివి తీఱకున్నది కావునఁ గొంచెముదూర మీత్రోవనే నడువ సెలవిండు.

యోగి—అయిన నీయిష్టము కుమారా! మన మిప్పుడు మేరుపర్వతోన్నతప్రదేశము మీఁదఁ బోవుచున్నాము. ఎక్కుడగుటచేఁ గాళ్లు నొప్పివెట్టునేమో యని యట్లంటిని.

అజిత—స్వామీ ! నాకుఁ గాళ్లు నొప్పిలేదు.

గీ. పట్టుమని పదియడుగులు పెట్టి నడచి
నానో, లేదో, కాల్నొప్పి నా నవ్విపోరె;
ఇంత సుకుమారమే యైన నెట్లు జయింతు
జనకుఁ జంపిన షాజహాన్ సంగరమున ? 106

రాజ—(చెక్కిలినొక్కి ముద్దాడి) కుమారా ! నీవు తప్పక సిద్ధసంకల్పుండవయ్యెదవు.

యోగి—రాజసింహా ! వింటివా ? నీభాగినేయుని పౌరుషము.

తే. గీ. వడి శిశోదియ రఘుమానువంశము లను
దారువులు రెండు రాపాడఁ దగ జనించి
నట్టిదావాగ్ని గాఁడె నీయల్లుఁ డనఁగ,
యవనవనదాహ మొనరించు టబ్బురంబె ! 107

రాజ—స్వామీ ! ఇదంతయు మీయాశీర్వచన ప్రభావమే కదా !

అజిత—స్వామీ ! ఇది మేరుపర్వతప్రాంతమనిగదా యంటిరి.
(వ్రేలితోఁ జూపుచు)

ఆ. వె. సొబగు మీఱ మేడసోపానములమీఁదఁ
బరిచినట్టి పట్టు పరుపనంగఁ
గాన్పించు నదిగో కనుచూపుమేర ని
పైఁడికొండమీఁది పైర, చెపుడి ? 108

యోగి—కుమారా ! అట్లనే.

అజిత—ఆహా! ఈకొండచెలిక లొకదానికన్న నొకటి యెత్తుగానుంటచే బంగారు మలామాచేసిన మెట్లవరుసలవలె నెంత శృంగారముగా నున్నది ! ఇందుచేతనే కాఁబోలు దీనికి మేరుపర్వతమని పేరువచ్చినది.

యోగి—అజితసింహా ! దీనికి మఱొకకారణ మున్నది.

ఉ. భారతభూమిమధ్యఁగల పర్వతరాజములందు నున్నతం
బై రహింమించుటం దొలుత భాస్కరు తేజము తన్నె తాఁకి బం
గారపుసిరు పోయుగతిఁ గ్రాలుచు నుండుట నీనగం బిలన్
మేరుసమాఖ్య రంజిలుసుమీ విమలాన్వయ రాజనందనా! 109

రాజ—మేరుపర్వత మని పేరువచ్చుట కిదియా కారణము !

అజిత—యోగివర్యా ! మాయుపాధ్యాయులు వింధ్యపర్వతము మిక్కిలి యెత్తయిన దనియును, అనగర జంబు వంగి నమస్కరింపఁగా నట్టెయుండుమని అగస్త్యమహాముని యానతిచ్చి, దానికి గర్వభంగము గావించె ననియును జెప్పిరే !

యోగి—కుమారా ! అది యతిశయోక్తి.

చ. విను, మును నార్యు లెవ్వరును వింధ్యము దాఁటుచు దక్షిణాపథం
బును జొరలే దగస్త్యముని ముం దరిగె న్గిరి దాఁటి, దాన నా
తనికి నమస్కరింప గిరి తద్దయు వంగఁగ మాని దాని న
ట్లునిచెనటంచుఁ దా మతిశయోక్తిగఁ బల్కుదు రింతియేసుమీ 110

అజిత—ఓహో ! ఇదియా కారణము.

రాజ—కుమారా ! నగశృంగంబునుండి దిగుతతి నెదుర్కొను గులకఱాలం దోలఁగఁ దోఁయుచు, జలజలఁ బాఱుచు, నురుగులు గార్చుచుఁ జెలువముగాఁ గూర్చునా సెలయేటి కాలు వను మేలుగుట్టంబులం దిలకించితివా ?

లయగ్రాహి

నింగిఁ గను శైలముల శృంగముల డిగ్గి చను
చుం గెలఁకులం గలతరంగశి తెఱగున్
రంగుగఁ గనుంగొను కుఱంగటఁ జెలఁగుశిల
లం గదిసి పొంగిపొరలంగ మది పొంగున్
ముంగల నెదుర్కొనుబలంగముల మ్రింగుసర
ణిం గులకఱాలను వడిం గడచి గెంటున్
సంగరశతాంగపుఁ దురంగములభంగి నుఁగుఁ
గుం గరముగ్రక్కుచుఁ దరంగముల బాఁటుల్. 111

యోగి—కుమారా ! అజితసింహా ! ఈ సెలయేటి కిరుగెలఁకులం గనుపండువఁ జేయు నీసృష్టివైచిత్ర్యశృంగారముం గనుంగొంటివా ?

లయగ్రాహి.

సంగరశతాంగపుం దురంగములభంగిని ద
రంగితతరంగములు పొంగి వడిఁ బాఱున్

రంగగు తరంగిణుల చెంగటఁ జెలంగెడి ల
వంగముల లుంగముల భృంగములు చేరున్
భృంగముల సంఘముల నింగిఁ గని పొంగుచు సు
ధంగొని యొసంగ సుమరంగములు చీరున్
రంగముల ముంగలికురుంగముల నంగుగ వి
హంగములు పొంగుచుఁ దరంగములు పాడున్.

రాజ—యోగివర్యా! (కేలంజూపి) అదియే కాఁబోలును మొగలాయీచక్రవర్తుల కెల్ల నత్యంత ప్రేమాస్పదంబగు యాగ్రాపురాగ్రగోపురంబు? పురంబుఁ దాపున నే కలదు గాఁబోలు. గోపురశిఖరంబు గోచరం బగుచున్నది.

యోగి—అవునదియే. ఓయీ! రాజసింహా! ఈపట్టణము సుమారొకశతాబ్దముక్రిందట నొక చిన్న కుగ్రామమఁట. ఆర్యభూమిని శిల్పవిద్యను పునరుద్ధారణము చేసిన షాజహానుచక్రవర్తికాలమునాఁటనుండియు నింతశోభ వచ్చుచున్నది.

ఆ. వె. మఱువలేక ప్రేమ 'మమజత్' సమాధిపై
'తాజిమహలు' గట్టె షాజహాను;
నాఁటనుండి పట్టణం బయ్యె నియ్యది
తొల్లి యొక్క చిన్నపల్లెయె సుమి. 113

రాజ—అయ్యా! ఆషాజహానుచక్రవర్తి యెట్టివాఁడు; పరిపాలనం బెట్లుండునది?

అజిత—మామయ్యా! ఎట్టివాఁడని వేఱె యడిగెదరేల? లంకను బుట్టినవారెల్ల రాక్షసులు గాక వేఱగుదురా?

యోగి—కుమారా! అట్లు తలంపకుము. తురుష్కులలో మాత్రము మంచిరాజులు లేరనుకొంటివా యేమి?

సీ. తనకీర్తి సకలదిక్తటము లంటఁగ జలా
లుద్దీను దేశ మేలుకొనలేదె
తగ్లకుకులజుఁడౌ తురక ఫీరోజిషా
యింపుగాఁ బ్రజలఁ బాలింపలేదె
సమదృష్టి హిందూముసల్మానుల మహాక్బ
రమితదయాళుఁడై యరయలేదె

అగ్రజన్ముల కనేకాగ్రహారము లిచ్చి
తానీమ గోల్కొండఁ దనరలేదె
తురకలై పుట్టినంతనె దుష్టనృపులె
హిందువు లనంగఁ దాము నహీనకృపులె
హిందువులయందు దుష్టులౌ నృపులు లేరె
కులముతో నేమి ముఖ్యంబు గుణము గాక. 114

రాజ—యోగివర్యా! అయినచో నౌరంగజేబుచక్రవర్తిమాత్రము సుగుణసమన్వితుండు కాఁడా! వానిపాలన మిట్లుండనేల ?

చ. పరజనభీకరుండు, కడు ప్రాజ్ఞుఁడు, శౌర్యుఁడు, పాలనాధురం
ధరుఁడు, స్వకార్యనిర్వహణదక్షుఁడు, న్యాయవిమర్శనోత్సుకుం,
డురుతరదైవభక్తి మనుచుండు, సదా మితభోగి, ఈకులం
ఘనపరిపాలనం బిటులఁ గాఁ గత మేమొ యెఱుంగఁ జెప్పఁడీ.

యోగి—ఈతనియెడ నీవు చెప్పినసుగుణంబు లున్నవి. వాస్తవమే. కాని-

సీ. పరమద్వేషాగ్ని పట్టికాల్చుచునుండ
స్వమతరక్షణ మెట్లు చల్లఁబఱచు,
పరధనాసక్తి దుర్వారమై పీడింప
నిజధనం బెట్టులు నిల్వఁగలదు,
పరసౌఖ్యమునకు నోర్వక దుఃఖపడుచుండఁ
దనకు సౌఖ్యం బెట్లు దక్కఁగలదు,
పరరాజుల కగౌరవం బొనర్పఁ దలంపఁ
దనగౌరవం బెట్లు దనరఁగలదు,
సాధుహింస యను యెడు ప్రజ్వలదవాగ్ని
క్రిమ్మ తనువంటి నిలువెల్లఁ గాల్చుచుండ
స్వల్పసుగుణంపుజందనచర్చ లేమి
పని యొనర్చును జెప్పుమా పార్థివేంద్ర! 116

రాజ—అవును. నిశ్చయమే.

అజిత—స్వామీ ! గమ్యస్థాన మింక నెంతదూరము ?

యోగి—సమీపించితిమి. అదే మాచాయలం దోఁచు లూనీమహానది. ఆయేటినిదాఁటిన వెనువెంటనే యోధపురముం జేరఁగలము.

రాజ—యోగివర్యా! యోధపురసామ్రాజ్యమునకు శాశ్వతజీవనం బొసంగు పావన జీవనదం బగు లూనీమహానదియా యది?

ఉ. ఉన్నతమౌ ప్రదేశమున నుండుటచే నది పిల్లకాల్వయో
యన్నటుఁ దోఁచు, చుట్టుఁ గలయట్టివనంబులు పైరుచేలు నా
కన్నులఁ దన్పు, నందుఁ గలగ్రామసమూహము చేలమధ్యమం
దున్నకుటీరపున్గములు యోజను రాజిలు, దూర మాటచేఁ. 117

యోగి—రాజసింహా! గమ్యస్థానముం జేరితిమి. ఇదియే విమల యుండు మన్యదుర్గము. దీనియెదుట నావలితీరమునం దనరారునదియే యోధపురీదుర్గము.

రాజ—స్వామీ ! ఇదియా మన్యదుర్గము? ఏమియపూర్వము !

ఆ వె ఎటుఁ గనంగ నిచట నేకశిలావృత
శైల మొండు దక్క సౌధ మేది
కానరాదు నాదు కన్గవ కీకొండ
కోట చేర నేది బాట చెపుమ ? 118

యోగి—రాజసింహా ! ఇదియే దీని ద్వారము. ఈనైసర్గికదుర్గము సామాన్యమానవ లోకంబునకు దుర్గమము. దీనిం దెఱచు క్రియ నపరిమత్తుఁడనై మాచుచుందుము. (దుర్గద్వారము సమీపించి)

భుజంగ. మహాశక్తి దుర్గా ! యుమా ! పుణ్యమార్గా !
అహో శర్వరాణీ ! మహాశూలపాణీ !
జగల్లోకమాతా ! విశుద్ధాద్రిజాతా !
గృహద్వారము న్విప్పుమీ వేగ దేవీ ! 119

రాజ—(ఆశ్చర్యమున) ఏమి యీశిల్పకలానైపుణ్యము! దేవతానిర్మాణమువలె నున్నదే!

సీ. బల్లపుఠాల శిల్పపుఁబని తాజ్మహాల్
కలియుగమయసభఁ గాంచినాఁడ

తొలి సుయోధను లక్కయిలుపోల్కి పిచ్చిటో
గ్లాసు కీల్మేడఁ దెల్ప వినినాఁడ
పూర్వకాలపు శిల్పముల నేర్పెఱింగించు,
ఎల్లోరగుహల నీక్షించినాఁడ
బలుమొత్త మగుముత్తెములు హత్తి కట్టిన
మోతీమసీదు గని మురిసినాఁడ
అవని నింకెన్నియో రమ్యహర్మ్యములను
గంటి వింటిని గాని యెక్కడను నిట్టి
వింతభవనంబు నేఁ గని విని యెఱుఁగను
పృథ్వి నిది యెన్మిదవ దగువింత యేమొ? 120

యోగి—రాజసింహా! నీ వీక లోనికిం జని విమలం జూచిరమ్ము. నే మింతలో రాజనగరునకుం బోయి యచ్చటి కార్యములు చక్కఁజేసికొని వచ్చెదను.

(అజితసింహునితో యోగి నిష్క్రమించును.)

## 2. రంగము—మన్యదుర్గము.

[లోపల విమలయుఁ, బురుషవేషముతో వీరమాతయు విశ్రమించియుందురు.]

వీరమాత—విమలా! నీ వెంత బేలవు! నీసహోదరియగు కేసరితోఁ గోరి కోరి వైరముఁ బెంచుకొని, ఔరంగజేబుపాదుషాయంతవాని కౌఁగిలికి దూరమైతివి.

శా. లేమా! యెంతటి బేల వీవు, విను ఢిల్లీపాదుషా యన్నచో
సామాన్యుం డనుకొంటివేమొ? గొనవా చక్కందనం బెంత! వి
ద్యామోదం బది యెంత! భాగ్యమును రాజ్యం బన్న నింకెంత! రా
జో మర్యాదల తీ రదెంత! యిటులఁ గోల్పోఁ జెల్లునే వెఱ్ఱివై? 121

విమల—వీరాగ్రేసరా! అతం డెంతభాగ్యవంతుఁడైన నాకేమి?

చ. సిరిన వరించు లుబ్ధజనచిత్తము, శీలము నెన్న దండపుర్
సిరిన వరించుఁ గామిచలచిత్తము వేఱు గణింప దెన్నఁడుర్

సిరియును నంద మంతగ గణింపక నిత్యము శీల మెంచు సు
స్థిరగుణపూర్ణ మా విమలచిత్తము ప్రాజ్ఞులు మీ రెఱుంగరే ! 122

రాజ—(ప్రవేశించి) ఇదే! ఈగదిలో నిద్దఱు ప్రసంగించుచున్నట్లున్నది. (పైనుండి చూచి) ఆమెయే విమల. ఈపురుషుఁ డెవ్వఁడో ? * * కొంచెమిసే పిచ్చట నే ఆఁగి వీరిప్రసంగమువలన సంగతు లెఱింగెదఁగాక. (నిలిచి వినుచుండును.)

వీర—విమలా ! ఏలయీమాట? లభింపరానిభాగ్య మబ్బినపు డుపేక్షించుటకు నీవు మాత్రము చేలవా యేమి ? హింగూస్థానమహాసామ్రాజ్యలక్ష్మీధురంధరుం డగు నౌరంగజేబుపాదుషావారు కోరి వరింతు మన వెనుదీయు జవరా లీరాజస్థానమునందు కాదు భరతఖండమునం దెచ్చటనైన కలదే ?

ఉ. తానఁట, పాదుషాహి యఁట, తన్ను వరింపు మటంచు భూమి నే
మానిని నైనఁ గోరునఁట, మానిని వానిని మానునఁట, తాఁ
బ్రాణము మేనఁ బూని మనునంట, యి దెక్కడి మాట బోటిరో !
వానిని మాననేల ? పలువంతలఁ జింతలఁ బొంద నేటికిన్. 123

కావున వానినే వరింపుము. లేకున్న దండశాసనుం డగు నాతం డేమిచిక్కులం బెట్టునో ?

విమల—మహానుభావా ! అలంఘొరు తన్ను వరింపనిచో నాకేమో హానిచేయు నని బెదరించుచున్నారా ? మీయట్టివారి రక్షణలో నున్న నాకెట్టిభయంబును లేదు.

గీ. వైరిమదకుంభికుంభవిదారణప్ర
భావయుతరాజసింహంబు పాలి సొత్తు
క్రొవ్వి గోమాయువు హరింపఁ గోరుఁగాక
ప్రాప్త మగు జెల్లు వట్టిదురాశ గాని. 124

ఇదిగాక, అగత్యమైనయెడ మానరక్షణము చేసికొనఁగల యాయుధంబులు మా కడనుం గలవు.

విమల—ఉ. మానము గాచునాయుధము మాకడనుంగల

వీరమాత— దేదియేది ?

విమల—ఒడ్డాణమునందు గుప్తముగ డాచినకఠి

వీరమా— వృథా యుదైన ?

విమల—ఏ! వేణియొ పాశమా ;

వీరమా— అదియు వీగిన ?

విమల— వజ్రపుటుంగరంబె నా

ప్రాణముఁ దీసి మానము నవశ్యము కాచును శంక లేటికిన్ ?

వీర—(తనలో) ఆహా! ఈవీరపత్ని రసపుత్రవంశహారమున మణిపూసవలె నున్నదే! కానీ ఇంకను పరిశోధించి చూచెదను. (పైకి) ఓ సుందరీ! అందఱు నిట్టి శ్రీరంగనీతులు చెప్పువారే, ఆలోచించుకో. పాదుషా.

రాజ—ఈపురుషుం డెవ్వరు? ఈవనితతో నింతచనువుగా మాట్లాడుచున్నాఁడు.

విమల—మహానుభావా! మానవతి యగుమానినికి మనోవాక్కాయకర్మంబులయందు మనస్సు ప్రధానంబు. నామన సిదివఱకే యొకరి కధీన మయినది.

వీర—అవును. మనోధనంబు పాదుషావారి హృదయభాండారమునందే భద్రపఱచితివి కాఁబోలు.

విమల—పురుషాగ్రేసరా! ఈవిషమపరీక్ష యేల ?

ఉ. ఓసఖ! నామనం బెఱుఁగవో, పరిశోధనమో, హాస్య మాడుటో ?
ఈసరికే నెఱుంగ రెవరు లేని నిజ మ్మొకటింతు, నామనం
బీసరికే భవాదృశు నరేశకుమారు వరించి, మించను
ల్లాసత నుండ మీ రిటు లలంఘ్యు రలంఘ్యు రనంగఁ బొంగునే! 126

రాజ—ఈమె యుద్దేశ మేమో!

వీర—ఓసి! వెఱ్ఱిపడుచా! ఏల యీలీల దొరకినభాగ్యంబు సరకుసేయవు! పోనిమ్ము ఇప్పుడైన మించినదేమియు లేదు, వలసిన నిన్నిప్పుడే ఢిల్లీశ్వరునియొద్దకుఁ బుత్తెంచెద. ఆలోచించుకొనుము.

విమల—వీరాగ్రేసరా! వేయేల ?

తే. గీ. కాక, కాదని తెల్ప వివాద మేల ?
విమల నిర్మలహృదయం బవిధము వినుఁడు ;
నీతి లేనట్టివానిఁ దృణీకరించు,
ఈశుఁ డైనను వాఁడు ఢిల్లీశుఁ డైన, 127

వీరమాత—

మ. ఎలనాగా! యిటువంటిబిరుకములు నే నెన్నేని విన్నాను; ఇం
తులవృత్తంబులు క్రొత్తలాయెనఁటె; మీతోఁబుట్టువే మున్ను బెం
డిలికిన్ బూర్వము బిరుకములన్ బలుకదే నేఁ డేమి కావించె? మీ
కొలమందుం దలమానికంబనఁటె; నాకుం జెప్పఁ బో కీడుదుల్.

విమల—పురుషవర్యా! నేనేమి చెప్పఁగలను? అనుమానమనస్కులగువారికి లోకమంతయు దోషభూయిష్ఠమే?

వీర—విమలా! నొచ్చుకోకు. నిజముగా నిన్నుఁ బరిశోధించుటకే యిట్టిమాట లంటిని. మనస్సు నొప్పించితి నేని క్షమింపుము.

విమల—రాజచంద్రమా! ధర్మమా! ఇందు క్షమించుట యేమున్నది! ఇది లోకసహజమే! అభిమానవస్తువులనే నాడెము చేయుదురు.

తే. జగతి నభిమానవస్తువులఁ గొనునపుడు
కోరి శోధించువారె గైకొనెడివారు;
ఇంతకును శోధనము మది హితవె కూర్చు;
క్రోధకారణ మెట్లగు శోధనంబు?

వీర—సుందరీ! పరిశోధనపర్యవసానము వేఱొకతీరున నుండుటకు నీవు సామాన్య కన్యవా!

చ. పొడమితి సాధ్వీరత్నములు పుట్టినయి ల్లగు 'రాజపుత్రిస
త్కుల' మను పాలవెల్లి, నతిధూర్తసహోదరి ధిక్కరించి ని
ర్మలమతి రాట్కుమారునకు రాణివిగా వరిగ మూనినావు; ఏ
లలన భవత్సమాన, విమలా! విమలవ్రతశీల! నిర్మలా! 130

రాజ—ఈపూరుషుని చర్యలు మిక్కిలి విపర్యాసములుగా నున్నవే.

విమల—సుందరజనకందర్పా! నే నిట్టిపొగడ్తలకుం దగినదాననుగాకపోయినను మీయట్టివారిచే నిట్టిమన్ననలంద నర్హమగునట్లు ప్రవర్తింప నిరంతరముఁ బ్రయత్నించుదాన.

రాజ—ఇప్పు డేమి ప్రత్యుత్తర మిచ్చునో!

వీర—ఓతరుణీ! నా యిట్టివారి కెట్లు తోఁచిన నీ కేమిలాభము?

విమల—మిత్రిసత్తమా! అదియేటిమాట అప్రతిమానాభిమానంబున మానప్రాణరక్షణ మొనర్చిన మానినీయుల మన్ననకన్న నాయట్టి కన్నె కోరున దేమున్నది ?

వీర—విమలా! దానికేమిలే? నీ వలంఘీయనంతవానిం దృణీకరించితివిగదా! మఱెవ్వరి వరింప నిశ్చయించుకొంటివి ?

రాజ—(అనూయతో) ఈప్రశ్న యేల ?

విమల—నవయువతీరతిపతీ! ఈతీరునఁ బ్రశ్నించుట భావ్యమా ? రమణీమణీమనోమం దసంబులు రహస్యప్రసంగగుప్తంబులు కదా ?

రాజ—అందుకే యీవచోబంధము. సరసములు ముదురుచున్నవే

విమల—మానినీమనశ్చోరా! ఇఁక దాఁపనేల ? నామనం బిదివఱకే రాకుమారున కొకని కధీనం బయినది.

వీర—ఆతఁడు,

ఉ. రూపున నెట్టివాఁడు ?

విమల— కలరూ పెట్టఁగి చెద; భేద మేది? మీ

రూపము మాఱుమూర్తులును;

వీరమా— రూపవతీ! మఱి మేఁచాయయో ?

విమల— ప్రపగుచాయ మీదె;

వీరమా— సరె ప్రాయము'

విమల— ప్రాయము మీనంబె ;

వీర—ఎట్లూ? పరికింప చోద్య మిట్లుంచుట లాతని నామధేయమో?

విమల— బాపురె భర్తనే పలుక భావ్యము?

వీర— పెండ్లి యైనవెన్క గా

దా పతి !

విమల— దాఁపనేల నిఁక నాతఁడె మీరును మీరె యాతఁడుం.

రాజ—సమీపవస్తుప్రియ లగు నెలఁతలను, లతలను, ఇఁక నెవరు నమ్మఁగలరు. రాజ సింహా! తుద కీవిఁకల నేతబీర కాయయే యయినదిసుమా !

విమల—మనోహరా! ఇఁక నన్నేల చిక్కులుపెట్టెదరు? ఇన్ని దినంబులనుండి, అగా ధంబగు నీవియోగసాగరం బెమరీఁదుచుం దునఁ బెన్నిధిఁగన్న పేదవిధంబున

మీసన్నిధిం గన్నదాన. మీపదంబులాన. ఇంక నానరయేల? మీరు తప్ప, అన్యలం—(చేయి పట్టుకొనఁబోవును.)

వీర—(తప్పించుకొని) సుందరీ! ఆగుమాగుము. ఇంతయాత్రమేల ? ఆత్రము సర్వజనగోత్రసౌఖ్యపత్రవిచ్ఛేదనవజ్రము గదా ? (తనలో) ఈమె నాబహిర్వేషము గని మోసపోయినది ఆహా! ఛేమజంబగు నోబహిర్వేషమా! నీ వెంతమోసకత్తెవు. (పైకి) అలివేణి! నిలుకడలేని ననుబోటి వేషధారిపూరుషుం గోరి నీ వేమి సుఖింతువు ?

విమల—విసువు జనించు, ఈప్రసంగమునకుఁ దుది లేదాయేమి ? ఇంకను విమలపరీక్ష మానరుగదా? ఏమి చేయుదు !

వీర—ఉవిదా! ఏమిచేయనగు! నిన్నుంగన నాకునుం జాలి గలుగుచున్నది.

విమల—పోనిం డదియు మేలే. జాలి ప్రసన్నతకు మొదటిమెట్టే గదా !

వీర—మదవతీ! అదియెట్లు? సాయము చేయలేకపోయినను, అమాయకుల దుస్థితిఁ జూచి మన మెప్పుడు జాలిపడుచుందుము.

విమల—గుణశాల! వలచి వేఁడెడు జవరాలి నీలీల పలుచనఁ జూచుట పాడియా?

వీర—అసాధ్యమగు కోరికఁ గోరితి వేమిచేయనగు ?

రాజ—(తనలో) ఈతని చర్య కడు విపరీతముగా నున్నదే!

విమల—హా! యిదియేమి? ఈనూతన కుసుమ శరాసనుండు నాఁ డాసరోవరతీరంబున బాస యిచ్చి, భైరవాలయంబున వాస హెచ్చించి నేఁ డిట్టి యిచ్ఛలేని మచ్చువ నుచ్చరించుచున్నవాఁడు!

రాజ—(తనలో) అహా! నేనెంత భ్రాంతిచెందితిని! పాప మీబాల యీమోసగానిం గని నేనని భ్రమించియుండనోపు ఇది యేదో యింద్రజాలము! కాని ! తుద ముట్టు వినక తొందరపడరాదు.

విమల—సుందరీకందర్పా ! మీచందం బేలరో ముందటివలె లేదని సందియం బగుచున్నది.

వీర—సుందరీ! అందునకు సందేహమేల ? ప్రస్తుతపు నారూపు మునుపటివలె లేదు.

విమల—(తనలో) మనోహరుని యభిప్రాయ మేమిరో?

గీతిక. నవమదన! మాని నినుఁ గోరి చేరితిని మదనా!

వీర— శశివదన! వదలు మిది తగదు తగదు శశివదనా!

విమల—మదనుఁ డదయుఁ డయి పదు నగుశరముల
నెద విదలిచె నవమదన! సదయ నినుఁ గోరి॥

వీర— మదను నదయతకు పదివిధములఁ గుందెద వెద కుదురుచు
కొనుము! వినుము శశివదన! వదలు మిది తగదు తగదు శశి॥

రాజ—(తనలో) ఇఁక నుపేక్షించిన మించివచ్చును. శత్వరంబునఁ జని యీమోసగాని గుట్టు బయలుపెట్టవలయును. (చటాలునవచ్చి) ఓరీ దురాత్మా! ఆగు మాగుము.

పంచ. అరే! దురాత్మ! దుర్మదా! మదాకృతిం ధరించి, యీ
సరోజపత్రనేత్రమైత్రి సల్పి, జల్పముల్ వచిం
చి, రంగుమీఱ నట్టి బెట్టు చేసి యాతలోతలో
దరిన్ వరింపఁ గోరి ఘోర సాహసంబుఁ జేసి దే? 132

వీర—ఓయీ! నీవెవ్వరు? నిన్నిచ్చటి కెవ్వరు పిల్చిరి? ముందుగ నెఱింగింపక శుద్ధాంతఃపురంబులం జొర సాహసించితివి. రాజపుత్రుండవు కావా? నాగరికత యెఱుఁగవా?

రాజసిం—

చ. మనమున వాక్కునం గ్రియను మానక నన్ను వరించియున్న దీ
వనిత, అమాయికాత్మ, ఇటు వంచనచేయఁదలంచి వాడురూ
పునఁగొని చానమానధనముం గిలుఁబాడినదొంగ, వే దొం
గనుక మదీయమా ధనముఁ గాచికొనం జనుదెంచినాఁడ రా.

వీర—

ఉ. దొంగను లేక నే దొరనొ దొంగ యెవండొ! నిజమ్ము దేలు శీ
మం గనుఁగొన్న దో; దురభిమాన మిదేల? వివాద మేల? నో
రుం గొని 'ప్రమింగలేని మిడిగ్రుడ్డ' నవచ్చిన మాత్రభీతియే?
సంగరమందుఁ జూపనగు శౌర్యము, కాంతల చెంతఁ గాదు రా.

రాజ—ఓహో! బలశాలి! నీ వబలవేనా?

గీ. మగఁటిమి గలట్టి మృగవాని పగిది మగువ
సరస, సరససల్లాపముల్ సలుపు నిన్నుఁ

గాంచి పురుషుండ వని భ్రమియించినాఁడ;
ఇంతివే యైన నీజోలి యేల మాకు ! 135

వీర—ఓ కాముకప్రవరా ! అంధకారంబునం జను పాంథుఁ డెట్లు వస్తువుల యథాస్థితి గుర్తింపఁగలఁడు? నీవును కామాంధకారమునఁ జరించు పాంథుఁడవే గదా. మమ్ము నీయిచ్చవచ్చినట్లు దలంచుకొనవచ్చును.

రాజ—ఈపలుకుల కేమి లే. ఇంతకును మాకు నీతో నేమిపని ! (విమలతో) ఓసుందరీ !

ఆ. వె. వీరుఁ గాంచి వలపుఁ బూనితివో లేక
న న్వరింప నెంచినావో చెపుమ !
ఉవిద! వానిఁ గోరియున్న నేఁ బోయెద
మనసు లేని మనువు మగువ కేల? 136

విమల—(తనలో) ఆహా ! ఏమి యీభ్రాంతి ! ఇప్పు డిద్దఱు రాజసింహు లగపడుచున్నారు !

వీర—విమలా ! ఊరకుండు వేల ?

ఆ. వె. సిగ్గు విడిచి వేగ చెప్పవే! బిత్తరీ!
ఏరి చిత్తమంకుఁ గోరినావొ;
ఆదినిష్ఠురంబె యధికతరం బాత్మ
నిష్ఠురంబుకన్న నీరజాక్షి! 137

విమల—(తనలో) ఇత్తఱి నే నేమి ప్రత్యుత్తరం బియ్యనేర్తును? వీసమైన వాసిలేక యిరువురియాకారములు సమానముగానున్నవి. (పైకి) ఓమానధనులారా !

ఆ. వె. మానధనులు సతుల మానంబుఁ గావ కం
కణముఁ గట్టుకొనిన ఘనులు మీరు
దీను సతుల న న్వరీక్షింప నెంతురే?
తెలుగె చేను మేయఁ దలఁచునట్లు. 138

వీర—చపలాక్షీ ! ఇది పరీక్ష కాదు.

విమల—అయినచో ముందు నా యీప్రశ్నకు సమాధానముఁ జెప్పుఁడు.

సీ. విపులతేజస్ఫూర్తి వెలయురాణ్మణుల కే
పూతవంశాంబుధి పుట్టినిల్లు

నిజమానరక్షణనియతి, నతిలలతల్
ప్రాఁకుట కెయ్యది పట్టుఁగొమ్మ
పిఱికికండయె లేని వీరాధివీరకో
టిభటాళి కేది పెట్టినది పేరు
అతిథదర్శిముగ సత్కులాశ్రమధర్మమున్
వడి దాఁచకో నేది వజ్రపేటి
ఎచటఁ బొడమిన నలరుఁ గొమ్మసిచేవ
ఎచట రాట్కులము కళంక మెఱుఁగ దట్టి
యుదయపుర రాజ్యలక్ష్మీపయోజపాణి
పాణి చేఁ బూనినట్టి భూజాని యెవరు? 139

మనోవాక్కాయకర్మంబుల వారినే కోరియున్న దాన.

వీర—సుందరీ! నీ వెంత మాయలమారివే!

చ. మొదట వరించియుంటి నొకపూరుషుఁ గోరి సరిత్తటంబునన్;
పిదపను దేవళంబునను వేఁడి వరించితి నొక్కతాపసిన్;
తుది ననుఁ గోరి నీనిఁ గని తొట్రిలుచుంటి వి దేమిచిత్రమే?
ఎవటఁ గలట్టివాఁడె వరుఁడే? యిది నీకులసాంప్రదాయమే ? 140

విమల—పూరుషాగ్రేసరా! భైరవీదేవిసాక్షిగా నే మొదటినుండియు నొక్కపూరుషునే కోరియున్న దాన.

వీరమా—

చ. ముదితరో! చాలుచాలు! కడుమోదముఁ గూర్చెదు, మాటతేటయి
య్యది విన నవ్వివోదు, రెవ రైనను; వల్కకు మిట్టి మాటలన్
జగమవఁగ వేయ నున్నమతి సైతము పోయె నటన్నరీతిఁ బ
ల్కెద వెటుల తెంచితే యొకని లీలను నల్వురి గ్రుడ్డిదానవే? 140

సేవ—(తొందఱగా ప్రవేశించి) స్వామీ! మీకోసర మెవ్వరో యేఁగి వచ్చి తొందఱ పెట్టుచున్నాఁడు.

రాజ—సత్వరమ్మున వారిని లోనికిఁ దీసికొనిరమ్ము.

సేవ—చిత్తము. (లోనికిఁబోయి యోగితోఁ బ్రవేశించును.)

యోగి—(హజారమున) అక్కటా! ఈ యలంఘీరు పాలనమున భరతవర్షమున కెంతగతి పట్టినది.

సీ. కొండలయందు నద్దండులై చెండాడు
దండిమరాటీంద్రదండు లుండ
గంధసింధురయూథగతి నరాతుల మ్రింగు
బందెలఖండసైన్యంబు లుండ
పులిమీస లందియుయ్యాల లూఁగు వారూ్నలు
సాతనామీలు గోసాయి లుండ
ప్రాణాశపై నాస మాని హోరాహోరిఁ
బోరాడు రసపుత్రశూరు లుండ,
బుందెలంబున ఛత్రిసాల్ప్రభశక్తి యుండ
రాజసింహుని కంఠానఁ బ్రాణ ముండ,
శ్రీశివాజీకి బొందెలో జీవ్రుఁ గుండ
భరతఖండమ! నీ కెంతపట్టుఁ గలిగె! 112

ఆహాహా! ఎంతటి ఘోరవిపర్యాసములు జరుగుచున్నవి!

సీ. విశ్వవిఖ్యాత మావిశ్వేశ్వరుని గుడి
కటకటా! తల్లిలోఁ గలసిపోయె;
జగతిలో నీకు గణింపఁగ రాని పుస్తక
భాండారములు కాలి భస్మమాయె;
వారణాశీపురవర్తితబ్రహ్మవి
ద్యాశాల లవె గంగ దాఁటఁబోయె;
హిందూజనంబుల కాందోళికల నెక్కు
భాగ్య మంతయును స్వప్నసుఖమాయె;

ఆర్యమతముఁపై ద్వేష మధిక మాయె ;
బ్రహ్మకులమునఁ బుట్టుటే పాప మాయె ;
గడుసుక్షురకకు నధికారగర్వ మాయె ;
పుణ్య మదిపోయె పాపము పూర్ణ మాయె. 143

వీర రాజ — అక్కటా ! ఎంతటి దారుణవాక్యములు వినవచ్చుచున్నవి !

యోగి—(ప్రవేశించి) రాజసింహా ! ఉపేక్షించిన మించివచ్చును.

గీ. మ్లేచ్ఛదౌర్జన్య మాపి పాలింప వేమి ?
ప్రజలకష్టంబుఁ గని జాలిపడ వదేమి ?
వేదవిద్యను గాపాడ వెడల వేమి ?
తొలుత చేఁ గాల నాతులఁ ద్రోఁ బ నేమి ? 144

రాజ—(నమ్రుఁడై) స్వామీ ! క్షమింపవేఁడెద. నా యుపేక్షవలన నేమిద్రోహములు సంభవించెను ?

యోగి—ద్రోహములా ! తలంచుకొనిన గుండె చెక్కలగుచున్నది. ఆమ్లేచ్ఛులలోఁ గొందఱు తుచ్ఛులు—

సీ. సంధ్యవార్చెడు బ్రాహ్మణాచారుల వ్రేల్సిగ
జందెముల్ పెనవెట్టి లాగినారు;
గోమాంసఖండముల్ గొని యాహితాగ్నుల
కుత్తుకల్ దూర బల్మిఁ గుక్కినారు;
తలపన్ను తెండని తపసులఁ బైకీడ్చి
మోటులాటీలతో మోదినారు;
పూపపాయఁపువన్నె పాలఁతుల బల్మిమైఁ
బట్టి పైకొంగు చెఱబట్టినారు ;
మంచిలింగంబుల బెకలించినారు ;
చెలఁగి రక్తాభిషేకంబు చేసినారు;

మేటివిగ్రహముల మన్ను మెత్తినారు;
చేసినా రెన్నఁటను లేని చెలఁగి వాకు.

వీర—అక్కటా! ఎట్టి కర్ణకఠోరములు!

రాజ—కటకటా! ఈమ్రుక్కడి వక్రవర్తి పాపకార్యంబునకు పరిమాణంబు లేక యున్నదే!

గీ. ఎట్టి దుర్ముహూర్తపు వేళఁ బుట్టినాఁడొ
పాపపుంజంబునకు మన్కిపట్టు వీఁడు
ఎగ్గులే యగ్గువాలుగా నెదిగినాఁడు
మహిని "పాపి చిరాయు" వన్మాట నిజము.

స్వామీ! ఇఁక నాలస్యమేల?

యోగి—నేఁడే రాజపుత్ర సామంతులకెల్ల వర్తమానములంపి దర్బారుతీర్చి దీనింగూర్చి చర్చింపవలయును. రమ్ము. (అందఱు నిష్క్రమింతురు.)

# రసపుత్రవిజయము.

## పంచమాంకము.

### 1 రంగము—ఔరంగజేబు దర్బారు.

[మయూరాసనముపయి ఔరంగజేబు విశ్రమించియుండ మహబత్‌ఖాను సదరుద్దీను మొదలగు సుమంత్రులును, దిలేర్ఖాను, జయసింగు మొద లగు సర్దారులును, వజీరులును పరివేష్టించియుందురు ]

అవురం—సర్దార్ ! దిలేర్ఖాన్ ! ఆ స్వామిద్రోహి సౌరాష్ట్రదేశమునుండి యెచ్చటికిఁ బాఱిపోయెను ? అక్బరు పేరు పెట్టుటచేఁ గాఁబోలును వీనికిని రాజపుత్ర దాస్యము తప్పినదికాదు

దిలేర్ఖా—అక్బరుకుమారుండు సౌరాష్ట్రమునుండి పారసీకమునకుఁ బోయెనను వదంతి.

అవురం—సరియే. పారసీక చక్రవర్తిపేర నీతనిని వెనువెంటనే మనయొద్దకుఁ బంపునట్లుగా నుత్తరమును వ్రాయవలయును. మామాజీ ! మహబత్‌ఖాన్! అమరాటీ వసాటుని సంగతియేమి ?

మహబ—మామాజీసర్కార్ ! శివాజీ బీజపూర్ గోల్కొండదేశంమే చౌత్ అవుర్ జఫరదస్తుశే వసూల్ చేస్తూవున్నాడ్ నిన్నామ్.

అవురం—ఏమేమీ ! ఆకొండయెలుక కంత కండకావరమా !

సీ. బహుసైన్యరక్షితపట్టణంబులు గాని
కొల్లఁగొట్టఁగఁ బల్లెటూళ్లు గావు
యవనచమూసమూహ మజేయ మిది గాని
చని దోఁచుకొన పాంథజనము గాదు
నెరుమ మొగల్ వాహినీప్రవాహము గాని
కడఁగి దాఁటఁగ కొండకాల్వ గాదు
రవ లంపి చంపు ఫిరంగిగుండ్లివి గాని
సెలయేళ్లలో నేఱుశిలలు గావు

దొంగమూకల ననుకూర్చ దొరయుఁ గాఁడు
కొండకోటలఁ గెల్చుటే గొప్ప కాదు
కొండతో గొఱ్ఱె పోరాడఁ గోరుపోల్కి
కోరి మముఁ దాఁక నెంచనే కొండయెలుక. 147

కానిమ్ము. వాని యాగడం బింక నెంతకాలము సాగఁగలదు దక్షిణదిగ్విజయయాత్ర సమీపించుచున్నది గదా. ఓ సుధీనిధులారా! మనరాజ్యపరిపాలనవిషయమున కొన్ని నవీనచట్టముల నెలకొల్పఁ దలంపుఁ గొంటిమి వినుండు.

సీ. కాఫిర్ల కింక నధికార మీయఁగఁ గూడ
దన్యమతుల కుద్యోగము లొప్పవలదు!
హిందూజనులు చేయు హిందూదేవతాపూ
జ లింక మునుపట్ల జరుపరాదు
కుక్షింభరులు బ్రాహ్మణులు లింక శాస్త్ర
బోధనంబును జేయఁ బూనరాదు
దయ మున్ను మాటసుంకము లేక 'జిజియా' క
ట్టించి నగదు వసూల్ చేయవలయు
కత్తి నొకచేత నల్కుర్రాను పొత్తమొకటఁ
బూని యన్యమతస్థ బోధకులిక
మొనసి యాసేతుశీతాద్రిభూమియందు
స్థిరత నిస్లాము మతము బోధింపవలయు. 148

ఈనూతననిబంధనలు నిరాటంకముగా నమలు జరుగునట్లు మనపాలనలోని వంగ, కళింగ, కోసల, పాంచాల, శూరసేన సౌరాష్ట్ర రాష్ట్ర ప్రతినిధులకు వెంటనే ఫర్మానాల లిఖించి పంపవలయును. ఓయీ! దిలేర్ఖాఁ! మఱచితిని. రాజపుత్రస్థానమునకుఁ బోయిన యస్మత్సైన్యవార్త యింకను రాలేదు. కారణం బేమిగానో, వాయువేగులగు వేగులవారలం బంపి కనుంగొనుము.

సేవ—(ప్రవేశించి) సర్కార్! దర్వాజామే రాయభార్ వొకర వచ్చి దర్శనంకే చూస్తున్నార్. వేషం ఫిరంగీ వేషం వుంది.

అప్పరం— సరే. వాఁ డెవ్వఁడో అజీమువద్దనుండి వచ్చిన చారుఁడు కాఁబోలును. పోయి వానిం దోడ్కొనిరమ్ము.

[అంత చారుఁడు దుర్గాదాసు యోగివేషమునఁ బ్రవేశించును.]

యోగి— ఢిల్లీపురాధీశ్వరా! జోహార్.

అప్పరం— ఓయీ! నీ వెవ్వరు?

యోగి— ఢిల్లీశ్వరా! నేనొక రాయబారిని.

అప్పరం— రాయబారి వని నీ చేతిలోని యుత్తరమే చెప్పుచున్నది నీ వెందుండి వచ్చుచున్నావు?

యోగి— ఉదయపురమునుండి

అప్పరం— అప్పటి రాజసింహుని పొగ రడఁగినదా?

యోగి— రాజసింహుని పొగరా! ఈయుత్తరము చదివిన దెలియునగు. (ఇచ్చును.) మమ్మారు యవనవాహినీపరాభవము, కుమారుండగు నజీముపరాజయమును వినుండు

అప్పరం— వైరిజనుల కజేయుండగు నజీమునకు పరాజయమా?

యోగి— పరాజయ మొక్కటే యజీమునకే గాదు రాజపుత్రస్థానమందు రాజసింహాకరవిముక్తనిశాతశరదావానలంబు యవనసైన్యముల దహించి భస్మీభూతము సేయుచున్నది

అప్పరం— ఓరీ! వైరిజనకనాపరాధు [illegible] మాపుత్రకునినైపుణ్యము [illegible] భూషించుము [illegible] దూషింప సాహసించుచున్నావు. జీవితాశ [illegible]?

యోగి— ఢిల్లీశ్వరా! నేను [illegible] రంగమునందలి వార్తలు మీకు గలుగుటచేఁ గల [illegible] చుంటిని

చ. [illegible] జ [illegible] సకాలపుష్పగోవ్యవాహ [illegible]

[illegible] సప్త [illegible] స్ఫురి [illegible]

[illegible] మై [illegible] తము వాహినులం గల [illegible]

[illegible] వాఁడిచేత నఖండమహామతి దేహాలీపతీ!

అప్పు— ఏమిరా! నీ యసందర్భప్రలాపములు! పలికితివేని [illegible] పలుకులు పలుకుచున్నావు

శా. కొండల్ పిండి యొనర్పఁజాలెడి శతఘ్నుల్ భగ్నమైపోయెనే!
గుండెల్ చెండుచుఁ గండ లూడ్చెడి తుపాకుల్ భస్మమైపోయెనే!
తుండాసం బిడియేస్గు డీకొను సిబాందుల్ పందలై పోయెనా!
కొండాడం దొరఁకొంటివా రిపుంబు నీకున్ లంచ మే మిచ్చిరో!

యోగి—శమరు బుడతకీచు లిచ్చిన ఫిరంగులును తుపాకులును రసపుత్రుల మంత్రప్రభావముచే కొంచెమైన పని చేయలేవఁట. హిందువులలోఁ గొందఱు మహామంత్రవేత్తలును దైవబలసంపన్నులు నందుఁగలరు. ఇవి యుద్ధభూమివార్తలు. ఇఁక నాసందేశము—

ఔరం—ఓరోరి దుర్మదాంధా! ఏమి చెప్పవచ్చితివి!

మ. సమరోర్వీస్థలమం దజేయ మగు దోశ్శౌర్యోగ్రదావాగ్ని చే
దరిమతారణ్యములం దహింపఁగల యౌరంగ్జేబ్ బడేపాదుషా
మము మీ రెవ్వఁగాఁ దలంచితిరి! బద్మాష్ వాలా! సైతానుమం
త్రములా గెల్చు జగన్నియంత యగునాలంఘీరు నాలంబులో?
హిందువుల వందించెదు వీని నిప్పుడే మర్దింపుఁడు.

యోగి—మర్దింతురు గాని యింతలోఁ దొందరెందుకు. ఇందఱనడుమం జిక్కిన నే నెందుఁబోఁగలను. నాసందేశము వినిన వెనుక మీచిత్తము వచ్చినట్లు చేయవచ్చును. సర్వమునకుం దెగించియే నే నిచ్చటకు వచ్చితిని. రాయబారుల వ్యాపారములు రసానుకారిణులు. సందేశమునందలి సందర్భాసందర్భములకు వారెంతమాత్రము ఉత్తరవాదులు కానేరరు. తమ్ము బంచినవారి రాయబారమునం దొకయక్షరమైనఁ దప్పింపక చెప్పి వచ్చుట దూతలధర్మము. వినుట ప్రభుధర్మము. కావున నాసందేశము చిత్తగింపుఁడు.

సీ. మీ వంశనిర్మాత మేదినీపతి బేబ
రేలఁడే ప్రజలు జేజే లొసర్ప
మీతాతతాత విఖ్యాతుఁ డాహుమాయూను
నేల యేలఁడె ధర్మనియతిప్రోడ
హిందూముసల్మాను లేకమై ముద మొంద
నక్బరు మీతాత యశముఁ గనఁడె

మీ తండ్రి షాజహాను మేదినీపతి త్యాగ
భోగబులం దులతూఁగి మనఁడె
విమల తైమూరులంగువంశమునఁ బుట్టి
ప్రతిభ హిందూ మహారమాపాణిఁ బట్టి
నెమ్మిపురిఁగద్దెపైఁ గాలుఁదమ్మి బెట్టి
నట్టి నీయట్టి జెట్టికీ చెట్ట తగునె? 152

అవురం — ఆ! అటు దారికిరమ్ము! తరువాత ?

యోగి —

శా. హిందూస్థానమునందు బాదెాముసం దెన్నఁగ మహారాష్ట్రమం
దొందుఁగ సౌఖ్యమటన్న సున్నగద నీయీపాలనంబాదు; ఆ
నందంబొందఁగ హిందువుల్ గురక సన్మానింపుమీ! యింతకుఁ
హిందూబృందము జేసినట్టిదోసఁ గేమీ? వారి బాధింపఁగన్.

అవురం — అరే! సాత్నామీ సైతాన్ వాలా! మఱల కాయదూఁత లారంభించితివా! ఇది ఫారసుదర్బారు! కాతిబొమ్మగుడి కాదు.

యోగి — ఇది నా గాయబారము అప్రస్తుతముగా సత్యనారాయణులను హిందూదేవతల నెంగుదు నిందించెదవు! సాధుబాధయు దైవదూషణము వంశనాశమునకుఁ గారణభూతములగును.

అవురం — అహాహా! (వేడనవ్వునవ్వి) ఎంతబుద్ధిమంతుఁడవు! మీతాలును అప్పలును మావంశము నాశముచేయునా! దివానా! హైవాన్! నీవు సాధువా!

మ. క్షితికెల్లం గతియయ్యెట దైవముఁట కాశీలింగనిం గాలఁ ద్రొ
క్కితి నేమయ్యెను దస్మహత్తు మధురాకృష్ణాల యుం బగ్గి కా
హుతి గావించితి నాఁ డెటంజనియె మీయోగప్రయోగంబు నే
గ్చితిరే నేఁటికి కాఫిరుల్ మొగలు వాజిం గెల్చుమంత్రోక్తులన్.

యోగి —

ఉ. అట్టుల స్వాభిమానమున నార్యమతంబులతో విరోధముఁ
బెట్టుకొనంగఁబోకు చెవిఁబెట్టుకు మిచ్చకు లాడుపల్కులన్

'జెట్టు చెడంగనున్నతఱిఁ జెచ్చెఱఁ బుట్టెడుకుక్కమూతిపిం'
దట్టుల వీఁడు దారుణము జనులందఱుఁ దిట్టక మున్న మేలుకో.

సీ. మొఱఁబెట్టఁ జవిన విప్రులఁ బట్టి పడఁగొట్టి
కరులఁ ద్రొక్కించిన కలుషఫలము
లింగంబులన్ బెఱికి నుసికలకును సో
పానముల్ గట్టిన పాపఫలము
చలమూని దేవతోత్సవముల మాన్పిన
దుర్మదజాతదుష్కర్మఫలము
తలపన్నుఁగట్టి బీదల బాధపెట్టి బం
ధులఁ జంపించిన ఘోరాఘఫలము
మిన్నకే పోదు సుమ్మని స్వస్తిగతులఁ
గుడిపి కుడిపించుకుండని పుణ్యము గాక
కంటకుం డెంక నభివృద్ధిఁ గాంచఁ గలఁడు
నాహిందువుల కెప్పుడైన నని మనరు. 156

అప్పరం—ఔరా! ఔరంగజేబుపాదుషాపాదస్యాబులలోనే కారుకూతలాడుచున్నావు ఎంతసాహసము! ఇదే కారాగారము! (కత్తిదూసి నఱుకఁబోవును.)

యోగి—(పరమశాంతముగా తప్పించుకొని) ఛీ! శ్వానా! తొందరేల? ఆగుము. నీది భుజబలము మాది దైవబలము. ప్రతిఫలములకొఱకు చేయువ్యాపారము నీది. మేము మా కర్మఫలసన్యాసులము.

అప్పరం—ఓసద్గురువులారా! ఉమాప్రియులారా!

శా. ఏ గుర్వెంత యశస్వి వచ్చెదరొ తా నే దేవుని స్వాఁడి నా
యాదోస్సారము నోర్వఁ జాలెదిను మేనీ మాచెరం గాదె యీ
లో దాటంగను నిక యీక్షణము కాలుం జేయి బంధించి శా
టీవడాబులు చంకఁబెట్టుకొని బేసే త్వాసి మర్దింపుఁడీ.

దిలేర్ఖాన్—(లేచి) అరే! నీవెవ్వఁడవురా!

యోగి—ఓయీ! నే నెవఁడనైన నీకేమి? నీవాదుషా శ్రేయస్సునుగోరి యుదయపురి మహారాణావారగు శ్రీరాజసింహుని పనుపున నీకు హితోపదేశము చేయ వచ్చితిని.

అవు—

పంచ. అరేదురాత్మ! రాజసింహుఁ డంప నెంతవాఁడురా?
తరం బెఱుంగక కేవు హల్లదంబు లాడ నెంతరా?
దురుక్తు లాడు నిన్నుఁ ద్రుంచి దోఃప్రతాపంబుచే కనుల్
శిరంబు నెక్కినట్టి రాజసింహు నిప్డు మూర్ఖునిన్.

యోగి—ఓయీ! వృథాగా తొందరపడకుము.

అవురం—ఏమి! ఆరాజసింహుఁడు మా మొగలాయీల ధాటి కోర్వఁజాలక తన పెద్ద లుదయపురంబునకుం బాఱిన మాట మఱచెఁ గాఁబోలు.

ఉత్సాహ. గండకండ దూయు మా మొగల్ ఫిరంగి గుండుచే
గుండె పిండియై యెఱుంగి కోట దాఁటి పెద్ద లా
కొండకోనఁ గోటఁ గట్టుకొన్న యా యెఱుంగఁడా
తం దెఱుంగఁ బంపెదన్ పిశల్ నసించి చోరకున్.

యోగి—మాటల కేమిలోటు.

అవు—

శా. ఓరోరీ! ఇది యేమి శాసనము నీ వున్మత్తతన్ జెందినా
వా? రట్టుల్ వచియింపసాగితివి దుర్వారావరిపై నుగ్రతన్
లేరా పేర్లెరి! నీ వెఱుంగవుర ఢిల్లీ పాదుషావారి ద
ర్బారంచు న్మఱి మాటలాడునది యౌరంగ్జేబ్ నరాధీశుగాన్.

యోగి—చిన్నతనంబున నుండియు నీవు చేసిన దుష్కార్యంబు లెన్నిక మీఱియుండ నిన్నెఱుంగకుండు టెట్లు?

మత్త. చిన్నితమ్ముని మురాదున్ వంచనం జేసినట్టి ఫకీరుగన్
నన్నలం దెగటార్చి రాజ్యము నాక్రమించిన నిన్నుఁగన్

మిన్నకే యశవంతుసంతతి మ్రింగఁజూచెను ద్రోహిరాగ
నిన్నెఱుంగుదు రెల్లవారలు నీ పెఱుంగ వదేమొకో.

అపురం—సర్దారులారా! తరంబెఱుంగక నోటికివచ్చినట్లెల్లఁ బ్రేలుచున్న వీనిని ఖండ ఖండములుగా ఛెండింపక యింక నూరకొందురేల?

యోగి—ఓయీ! పిటికిపందలగు వీరా నన్ను మర్దించువారు. సాహసము కలదేని ఘాదుషావారే నాసత్తువ చవిచూచెదరుగాక.

ఉత్సా. పిటికిబంట్లు వీర నన్ను బింకమార్చు పోటరుల్
వెఱపు టఱుపు లఱున నెఱున వెట్టి గాఁడు మార్గనా
సెఱుంగవే తదీయసత్వ విగ్రహము నస్థలిన్
పిటికికండ లేసి నాఁటి వీరుఁ డాఁడే సుమీ. 162

(చమత్కారముగా కత్తి త్రిప్పి తప్పించుకొని పోగాఁ దెర జాఱును.)

## 2 రంగము—చిత్తూరుగడెము.

[దుర్గాదాసాదులు శత్రువశమైన చిత్తూరుదుర్గము లగ్గలకెత్తుచుందురు. గాయపడిన రాజసింహుఁడెదుటిశిబిరములో మంజరి చికిత్సోపచారములు చేయుచుండఁ బండుకొనియుండును.]

రాజ—అబ్బా! మంజరీ! నన్నెందు కాపెదవమ్మా!

మ. గెలుపో మృత్యువో సిద్ధించెడి రణక్రీడ న్మదీయాప్తమి
త్రులు గావించెద రందు నాకొఱకుఁ; గాళ్ళుం జేతులుల్ లేసియు
ట్టులు నన్నుం బడియుండుమందు విట, పుట్టు న్నాది రాపుట్టువే
చెలి! యన్యు ల్గడియుంచి యిచ్చుసిరి వాంఛింపంగ నే జోగి నే.

మంజ—దేవా! ధర్మమా! రాణావారిశరీరస్థితి ప్రస్తుత మెంతమాత్రము రణవ్యాపారమునకుఁ దగియుండమి నట్లు మనవిచేసికొనుచుంటిని.

రాజ—మంజరీ! నిరంతరాయముగా వినవచ్చు నాధ్వని యేమో యెఱుంగుదువా?
(లేచి కూర్చుండి)

మ శరవృష్టిం గురియింపఁ గ్రమ్ముకొను రాజస్థాన సద్వాహినీ
చరణోద్ధూతపరాగమేఘచయగర్జారాపాయి మై వైరిభూ

వరధైర్యోరువనివిదాహదహనజ్వాలాగ్రిరావంబు నె
వరతెంచు న్వినలేదె దాని రవముంగూర్బల్కి హింపింపుమాభిన్.

మంజ—దేవా ! వినుచుంటి నది సమరహితూర్యరణదుందుభియే.

రాజ—అగుంగదా మతీ !

క. వినునది యారణదుందుభి
జనియించిన దాహరోరుసద్వంశం బో
వనితామణి! యొక లాగెదఁ
బనివిని కొనిరమ్ము నాకు వాలుం డాలున్

(నిలఁబడఁబోయి చతికిలఁబడును.)

మంజ—(పడకుండ నాఁపి) దేవరవారిప్పటికి శాంతింపవలయు. అదే దుర్గముసింహ ద్వారముదరి పరిఖాపరిసరమున సంకులసమరము జరుగుచున్నది.

రాజ—ఎక్కడ ? ఎక్కడ ? దుర్గాదాసుండున్నాఁడా ! అగవాక్షమార్గమునఁ జూడుము భద్రిము! ధూర్గులచూపులు! శత్రులతూపులు! కనుఁగలిగి మెలంగుము.

మంజరి—(చూచి) అహా! ఇప్పుడు పోరు కడు ఘోరముగా నున్నది. పార్శ్వద్వయోభరద్వయంబో యనునట్లుభయసైన్యంబు లొండొంటిం దాఁకి శరవృష్టిం గురియుచుఁ గనులు మిఱుమిట్లు గొలుపుచున్నవి. ఇరుబలంబు లిప్పుడు సమానముగాఁ బోరుచుండుటచే జయాపజయములు నిర్ణయింప వీలు చిక్కకున్నది.

రాజ—అందు దుర్గాదాసుండున్నాఁడా ?

మంజరి—(చూచి) లేదు. అతనిజాడ కానరాలేదు.

రాజ—అదిగేమి సాపము! గాలి తీవ్రముగా నున్నపుడే నావికుఁడు చుక్కాణి వీడియున్నాఁడా ?

మంజరి—ఆ! ఇప్పుడేగుపడుచున్నాఁడు. పొగవంటిగలెఁగప్పిన శత్రుశరజాలము నిప్పుడావీరుని హేతిచ్ఛాకీలలచేఁ గొంచెము వీడఁబాటిది. అంగుచే నే నిప్పుడాతనిం జూడఁగలిగితి. అదే ! అదే ! మనదుర్గాదాసు నెవ్వరో- ఎవరో కాదు- మ్లేచ్ఛసేనానాయకుఁడే-దిలేర్ఖానుఁడే- తలపడినాఁడు. అహా ! ఏమి యాయిరువురువీరుల శస్త్రకళానైపుణ్యము. కత్తులు తుత్తునియ లగుచున్నవి కాని వారికాయములు లేశమైన గాయపడవు. అహాహా ! విస్ఫులింగములు ! ఉభయులఖడ్గముల పరస్పరఘర్షణ సంఘర్షణబలమువలన జనించిన విస్ఫులింగ

ములు జ్యోతిర్లింగణసంఘంబుభంగి దురంగలించుచు సంగరరంగంబునకు వింత సింగారముం గలిగించుచున్నవి. అయ్యో! పడె! పడియె! పడిపోయె నిఁక గత్యంతరమేమి! భగవతీ! భైరవీమాతా! దుర్గా! సమస్తాపమార్గతమఃప్రభర్గా! కాత్యాయనీ! అకాలమృత్యుసంహారిణీ!

రాజ—అయ్యో! యోధపురవీరాగ్రేసరుం డగు దుర్గాదాసే పడిపోయెనా? ఇఁక కేమిగతి! స్వామి యేకలింగజీపై భారమువైచి నే నిదే రణరంగమునం దుఱుకుచున్నాఁడ.

మంజ—దేవా! ఆఁగుఁ డాఁగుఁడు. భగవదనుగ్రహంబున మనదుర్గాదాసు చెక్కుచెదరకుండ లేచి యరాతుల మాఱుమార్చుచున్నాఁడు. హాయి! హాయి! ఇప్పుడు చూడవలెను. సముత్తుంగభంగీతరంగములతెరంగున నిరుబలగములలోని మత్తమాతంగతురంగశతాంగము లొక్కుమ్మడి సంగరరంగము నలంకరించినవి. ఆహా! అదిగదిగో! కులశైలములవలె లేచిన రెంటిమహాతరంగముల రాపిడి. ఈయొరయిక యిటో యటో తేల్చుచున్నట్లున్నది! జే! జే! ఏకలింగజీ! శిశోదియాపాపపోదయప్రళయభైరవమూర్తీ! మేవారుమహాసంగ్రామశక్తీ! ఎట్టకేలకు మనవారు సింహద్వారమును భేదించుకొని లోనికిఁ బోవుచున్నారు.

(కోటలో కలకలము)

రాజ—మంజరీ! ఆగు మేదియో హెచ్చరిక వినవచ్చుచున్నది.

(కోటలో కలకలానంతరమున దిలేర్ఖాను)

శా. ఢీకొల్పంబడెఁ గొమ్ములేమఁగు లగాడీదేవిడీఁ దాఁకఁగన్
ప్రాకారంబులపై ఫిరంగు లొకతేపం బారుకావింపుఁడీ
ప్రాకశ్ సాగిరి గోడలం దుమకుతైనం బోటిపైఁ బోయుఁడీ
రాకుండన్ రిపుసేన నడ్డుఁ డదె దుర్గాదాసు మ్రిందింపుఁడీ

రాజ—మంజరీ! వినుచుంటివా! వారిరాకసోచిత- (చెవియొగ్గి) సద్దు! సద్దు! మఱి యొద్దియో వినవచ్చుచున్నది.

(సింహద్వారమునొద్ద దుర్గాదాసు)

మ. కినుకన్ మ్లేచ్ఛులు తుచ్ఛబుద్ధినదె! యగ్నిక్ష్వేడవాళీకసా
ధనసంపత్తిని జూపఁగాఁ దొడఁగి రుద్యచ్ఛౌర్యులై యీక లే

యనుమానంబులు లేక ముందుఁజనుఁడాయాయంత్రముల్ స్వీయమం
త్రసిరూఢి స్వీఫలంబుఁ జేసె నిదె దుర్గాదాసు సామాన్యుఁడే

మంజరి—మేలు మేలు వీరాగ్రేసరా! నీహెచ్చరిక కొంతయు మెచ్చవచ్చును.

రాజ—మంజరీ! ఉభయబలంబుల కోలాహలము మిన్నుముట్టుచున్నది. మనవా రేదో హట్టహాసము చేసినట్టున్నారు. అతట్టునఁ జూచి స్పష్టమగు సమాచార మెఱిఁగింపుము

మంజరి—(చూచి) ప్రవేశించుచున్నారు సింహద్వారమును గొమ్ములేనుఁగులచేఁ ద్రొమ్మిఁగావించి మనదళమ్ములొక్కుమ్మడి లోనికిఁ ద్రోసికొని పోవుచున్నవి. ఆహా! గండిపడిన చెఱువునుండి జలప్రవాహమువలె సాఁప శక్యముగాక మొగల్ వాహిను లోహరిసాహరిని మనవారిపై మోహరించినట్టున్నవి. మనవా రావాహినీప్రవాహమున కెదు రీఁదుచు ముఖాముఖిని బాహాబాహిని హోరాహోరిని ఘోరముగా పోరుచు లోనికిఁ బోవుచున్నారు! అహా! అదేయదే! శత్రువాహినియందలి మహోత్తరమైన తరంగము. పొంగి పొంగి పొరలి విఱిగి మరుగులు గ్రక్కుచు నొక్కనడిగా మ్రింగునట్లు మనవారి నెదుర్కొన్నది. ఇది యేమగునోగదా దైవమా! మేలు మేలు రజపుత్రవీరులారా! ఎంతలాఘవముగా దాని నతిక్రమించిపోయిరి. ఇప్పుడు చూపిన మీయుద్ధకౌశల్యము మిగుల వర్ణనీయము. అదియేమి? మఱొక్కతరంగము. మఱియొకటి. మఱొకటి యవనచమూసమూహము సముద్రతరంగములవలె క్షణక్షణోజీవిత మగుచున్నది. అదియేమి నఱికినశిరస్సులే మఱల మొలకలెత్తుచున్నవాయేమి? అయ్యో! ఇఁక నెక్కడికోట! వెనువాన కారుగాలి దాపరించినట్లు తురకలసిబ్బంది కాఫ్ఘనులదండు బాసటయై తండోపతండముగా మనవారిం దలఁపడుచున్నది.

(లోపల దుర్గములో తురకల కలకలానంతరము.)

మ. పొండుఁడీ! పేల్చుఁడీ! కాల్చుఁ డీయెడను నిప్పుల్ కుప్పగా నుప్పుఁడీ!
యుడుకుం దైర్యముఁ జిమ్ముఁ డెక్కటకు నుద్యోగించు నవ్వారిపై;
నడుఁడీ ముందుకు పాదుషా యదిగో! రాణాచేతిలోఁ గ్రమ్మఱన్
బడె చిత్తూరుగడెం బన న్వాడుచునే ప్రాణాలతో మిమ్ములన్.

మంజరి—మహారాణావారికి జయము నిశ్చయము. వింటిరా! ఉపశ్రుతియు నట్లే యుద్ఘోషించుచున్నది.

రాజ—ఎట్లు మంజరీ!

మంజరి—ప్రభువువారు వినియున్నారుగదా! తురకల హెచ్చరికయందలి తుదివాక్యము "పాదుషా యదిగో రాణాచేతిలోఁ గ్రమ్మఱఁబడె" నని వినవచ్చుచున్నది.

రాజ—తథాస్తు! నిశ్చయమే! మంజరీ! మఱల నేదో హెచ్చరికవలె వినవచ్చుచున్నది గమనింపుము.

(తెరలో దుర్గాదాసు హెచ్చరిక)

ఉ. శ్రీసి చనుం డిదే యదను తుచ్ఛమతిం గొని మ్లేచ్ఛు లెద్దియో
మోసము చేయకుండ మును ముందె చొఁరంబడుఁడు గడెంబు; వి
శ్వాసము రాజపుత్రులకు సాజము, చావు తృణంబు నార్యభూ
మీసతి వీరమాత యను మేలిమిఁబల్కుల నిల్పుఁ డిప్పుడే.

మంజరి—జయ జయ కాళీ! మఱల శస్త్రయుద్ధమునకుం దలపడినారు.

రాజ—ఎవరెవరు?

మంజరి—జయసింహ దుర్గాదాసులు. అశ్వారూఢులై హోరాహోరిని పోరాడుచున్నారు.

రాజ—జయసింహుఁడా? శివాజీని బట్టి యిచ్చిన మిత్రద్రోహి యితఁడే గాదూ?

మంజరి—చిత్తము. అతఁడే. ఈయిరువురిరాహుత్తుల కత్తిపోరు చూడ చిత్రముగానున్నది. చూపఱు కోలాహలధ్వనులును కత్తుల తళ తళ కాంతులును నింద్రియ వ్యాపారనిరోధము గావించుటచే స్పష్టముగాఁ దెలియరాకున్నది. అయ్యో! తెగిపోయినది. యోధప్రవరవీరకంఠీరవునకు కత్తలుంతన మైపోయినది.

రాజ—ఎవరికి? మనదుర్గాదాసునకేనా? భరతమాతసాక్షిగా నే నిఁక వాగఁజాల.

మంజరి—బాపురే! ఠాకుర్జీ! దుర్గాదాసా! నుస్తుకను త్రెంపనున్న కత్తివేటు నెంతవిచిత్రముగాఁ దప్పించుకొంటివి. అదే వేయుచున్నాఁడు. వేసినాఁడు. జయసింహునిపని యీదెబ్బతో సరి.

రాజ—ఏమైనది? జయసింహుఁడు పడిపోయెనా!

మంజరి—ఇంకను లేదు. వానిగుఱ్ఱ మత్యంతలాఘవముతో నెంతో స్వామిప్రాణములకై స్వప్రాణము ధారవోసినది. అదే యిరువురు నగ్రిందికి దిగి మగుడఁ దలపడిరి. అయ్యో! పడియె! పడియె! అభిమన్యుకల్పుఁడగు దుర్గాదాసే యుద్ధభూమికి బలియయ్యెను. ఇఁక నేమిదిక్కు!

రాజ—మంజరీ ! ఇఁక నాఁగఁజాల. ఏదీ! నాయశ్వము నాయత్తము చేసి సత్వరమ్ముగఁ గొనితెమ్ము. లేదా రథమునైనం గొనితెమ్మని సారథికిం జెప్పుము.

మ. ఇదిగో పోయెద నస్మదీయశరవహ్నిన్ మ్లేచ్ఛసైన్యంబుఁ గా
ల్చెద భస్మమ్మొనరించి వచ్చెదను ఢిల్లీనేతకుం బుద్ధి చె
ప్పెద మేవారు శిశోదియాన్వయులసద్వీర్యప్రసాదంబునం
దు ముసేదారుల్ చవిచూతు రీక్షణంబె చిత్తూర్ కోట సాధించెదన్.

(లేవఁబోవును.)

మంజరి—ఆర్యపుత్రా ! ఎంతవీరాగ్రేసరులైనను దమకాయమునందలి గాయములు మాన్పుకొనిగదా యరాతులకాయములు గాయపరుపం బ్రయత్నించుట. తాఁ బోయిన వెనుక మిగులున దేమున్నది !

రాజ—మంజరీ ! ఓ వెఱ్ఱిదానా ! ఏమంటివి ! మిగులునదేమున్నదనియా ?

మ. పగఱం గెల్చిన రాజ్యము న్సిరియు సంపాద్యంబు లౌఁ గాలినన్
మిగులుం గీర్తి యిహంబునన్ ; పరమున న్మేలైన స్వర్లోకసౌ
ఖ్యగతుల్గల్గు, రణంబె జీవనము రాజై పుట్టు నవ్యాపకిన్
మఱవ ! పల్కఁగఁ జెల్లునే యిటు లపస్మారప్రమాదోక్తులన్.

(లేచి నిలువఁజాలక కూలఁబడును.)

అయ్యో ! ఎంతశక్తిలేనివాఁడ నైపోతిని ! మంజరీ ! దుర్గాదాసుసంగతి యేమయ్యె? మఱియొకపరి పరికించిచెప్పుము. అంతకంతకు నా కాతురాస నధికమగుచున్నది.

మంజరి—చిత్తము (చూచును) రాణావారికి జయము జయము. దేవా ! మనవారు దుర్గములోఁ బ్రవేశించినారు. దుర్గాదాసు సురక్షితముగా నున్నాఁడు.

రాజ—మంజరీ ! శుభవర్తమానమున కిదే నీకు బహుమానము (ఆయాసముతో) ఇస్! అబ్బా! నాయారాట మిప్పటికిగదా శాంతించినది.

(విశ్రమించి నిద్రపోవును.)

మంజరి—(తనలో) రాణావారు నిద్రపోవుచున్నారు. రణవర్ణనము వినుచుం బూర్ణముగా నలసిపోయిన రాణావారి సర్వేంద్రియములకుఁ బ్రకృతిమాత స్వయంకృతోపచారములచే నెంతయు విశ్రాంతిఁ గలిగించినది. కాని నేనుమాత్రమప్రమత్తురాలనై యుండవలయును.

(అని పటకుటీరమునందలి దోమతెర వాల్చి కనిపెట్టియుండును.)

[అంత నజితసింహుఁడు ఖడ్గపాణియై సావళునితోఁ బ్రవేశించును.]

అజిత— ఉండుము. సావళా! నన్నిపు డాపకుము. పోయి రణరంగమునం దుఱికెదను

గీ. పురుషజన్మంబు నెత్తిన పురుగుగూడ
యుద్ధభూమిని బడిపడి నుఱుకుచుండ,
రాజపుత్రుండనై పుట్టి రణమున భయ
పడుదునా ఖడ్గంబుఁ జేతఁ దొడిగివాన 172

సావళా! నన్నాపకుము సోదరుం జంపి జనకుని మరణమునకుఁ గారణమై జనయిత్రిం బెక్కుచిక్కులం బెట్టిన నీచుని గడతేర్చవలయును కావున నన్నాపకుము.

సావళ— కుమారమహారాజా! ప్రభువారి కింక నైదోడ్లయిన లేవు. మామయ్యగా రాపని నీపాటి కొనర్చియే యుందు రాగుఁడు.

(తెరలో) రాణావారు యుద్ధభూమిలో తేరుగా గాయపడి యెదుటి శిబిరములో మంజరిచే చికిత్స నొందుచున్నారు

సావళ— అయ్యో! ఎవరుమీరు? కోట ఏమయినది? (చెవియొగ్గి విని) అయిన సంతోషము! సంతోషము! మనకు స్వాధీనమైనదికదా? మీకు శుభము!

అజిత— సావళా! ఏమీ! మామయ్య గాయపడినారా?

గీ. ఏమి! మామయ్యకుం గాయ మెట్లు కలిగె?
చెప్పుమా గాయ మిచ్చిన చెంటి యెవఁడొ?
ఏగి శిక్షించి వచ్చెద నితనిఁ గాంచి
మామగారికి మదిలో శ్రమంబు తీఱ. 173

సావళ— మహారాజా! మీ రంతవారలే యగుదురు (ఎత్తియుద్దాడి) ప్రభూ! అచ్చటికే పోవుదము దయచేయుఁడు. (ముందుకువచ్చి తనలో) ఈమంజరిని చూచిన నాఁటనుండియు నాప్రాణనాయకి యిందిర యైయుండునేమోయని యనుమానము కలుగుచున్నది. నాఁడు నే ఫకీరువేషమున నున్నప్పుడే యడుగవలయు ననుకొంటినిగాని ముందటి కార్యమునకు భంగమని యప్పటి కూరకుంటిని. తరువాత సమయము చిక్కినదికాదు. నేఁడు తప్ప కడిగి చూడవలయును.

(అజితునితో నిష్క్రమించును.)

[అంత విమలయు, వీరమాతయు, వీరపురుషోచిత వేషములఁ బ్రవేశింతురు]

విమల— వదినయ్యా! ఆచూపట్టునవి యేనా హారావళీపర్వతములు?

వీరమా—విమలా! అవునవునే. ఈ మారవిల్లిపర్వతామల్లిక మన రసపుత్రకుటుంబము
లకుఁ గన్నతల్లివంటిది సుమా!

సీ. ఇదెగదా! మును ఖుసురూ నెన్నె మొగలాయులు
యవనయోధుల గెల్చినట్టిచోటు
ఇదెగదా! కరుణము న్నెదిరి త న్నోడింప
పడి కుత్బుదీన్ భంగపడినచోటు
ఇదెగదా! తైమూరు నెదిరించి మొఘలులుఁ
దనుపమకీర్తిఁ గైకొనినచోటు
ఇదెగదా! అక్బరు నేచి తారాబాయి
తనభర్త విడిపించుకొనినచోటు
ఇదియె రసపుత్రవీరుల కొంగ నోటు
పాటనేర్మాటలో టని చాటుచోటు;
ఇదియె యెఱఁజూపి మ్లేచ్ఛుల నెగ్గినాటు;
అరికిఁ జొఱరాని రాజపుత్రగిరినాట్టు 174

మన మిట్టి స్థలానుకూల్యతచేతనే కదా కాకిమూక తురకపలుగాకులం బోకా
ర్పఁగంటిమి.

విమల—నిజమే! వదినయ్యా! ఆవైపుం దిలకింపుఁడు.

ఉ. చీముల బాఱునాఁ దురక సేనలు కోనల దూఱి పైకి రా
నేమియు దారి లేక గుహలే శిబిరంబులుగాఁ గ్రహింపఁగా
చీమయు సింగమో యనెడి చెల్వున భిల్లుఁ డొకండొకండె తా
నే మడియింప సాగెడి ననేకుల మ్లేచ్ఛుల నొక్కవేటునన్. 175

వీరమా—విమలా! అగుంగాని యిప్పుడీ పెండ్లిపడకలకుఁ దరుణము కాదు. అడుగు వడి
గా నిడి నడవం గడంగుము. ఆవల విరోధివరూధిని మోహరించుకొని వచ్చుచు
న్నది. మందయానా! యుద్ధానంతరమునఁ బెండ్లి కడుగులలో నడుగు లిడుకొని
నడవ వచ్చును గాని యిప్పుడించుక శీఘ్రయానవు కావలయును.

విమల—వదినా! ఏమి పరిహాసము చేసెదరండీ!

వీరమా—విమలా! మరణమునఁగోరి మిడిసిపడు నాతురక పురుషులం దిలకింపుము.

గీ. చెదపురుగొకింత ఱెక్కరాఁ జెనఁగఁ బాటి
దీపికను గాంచి ఫల మని దిగి తెగుగతి
రాజపుత్రప్రతాపాగ్ని మ్రగ్గుచున్న
యవనశలభంబులం గనుమా! లతాంగి! 176

విమల—వదినా! నావేత్రిలిచాయం గనుంగొనుఁడు. మ్లేచ్ఛులసైన్య మనుకార్చిచ్చు ప్రజ్వలింపుచున్నట్లున్నది. దానిం జల్లార్పుటకు మనరసపుత్రవాహినులు మోహరించి యున్నవా?

వీరమా—అన్నియు సిద్ధముగా నున్నవి.

గీ. అలశిశోదియావంశమహార్ణవమున
నుద్భవించిన రాజసింహాగ్రజుఁ డద
మదిగొ శరవృష్టిఁ గురియింప మొదలుపెట్టె
యవనవనవహ్ని చల్లాఱు టనఁగ నెంతె. 177

(తెరలో) అయ్యో! ఏమిమీభ్రాంతి! రాణావారింకను రణరంగమున నుంటి రనుకొనుచున్నారు గాని పడి యీసమీపశిబిరములో నున్నారు. ఆ ప్రవర్గములోని వారైనచో దర్శనము చేసికొనవచ్చును.

వీరమా—ఎవరుమీరు! అమంగళవాచకులు. నాయనుంగుసోదరుఁడు రాజసింహుఁడు మేవారుమహాసామ్రాజ్యలక్ష్మినాయకుఁడు గాయపడెనా? పొరపడక నిజము చెప్పుఁడు.

(తెరలో) అవును వారే! ఇప్పుడు ప్రమాద మేమియు లేదు. మంజరి సముచిత చికిత్సోపచారములచే నపద్రవమంగయుం దప్పినది

విమల—వదినా! మన మరిగి సత్వరముగ వారిం దర్శింపవలయును.

వీరమా—సరియే! రమ్ము!

(ఇరువురుపోయి ద్వారమున నిలచి మంజరీ యని పిలుతురు)

మంజరి—(తలుపుదీసివచ్చి విమలం జూచి) ఓహో! విమలాదేవిగారా! శిబిరములో నున్న మగయోధులవారిం జూడ యుద్ధభూమినుండి వచ్చిన యోధులయగవారి క నేకస్వాగతములు! రండు! లోనికి దయచేయుఁడు. (వీరమాతంజూచి నాలుక

గఱచుకొని తగ్గి) విమలా! వదినగారుకూడ వచ్చియున్నారా! నీవొక్కతెవే వచ్చితి వనుకొని మేళ మాడందొడంగితిని.

వీరమా—(ప్రవేశించి) గజ్జెఁగట్టి యిప్పటికి వెజ్జుసానివైతివిగదా! ఇఁక మేళమాటుట కేమిలోటు? దానికేమిలే! మంజరీ! రాణావారు నిద్రపోవుచున్నారు కాఁబోలు. ఇప్పుడు కొంచెము సుఖముగా నున్నదా! మారాక ప్రతిబంధకము కాదుగదా!

మంజరి—దేవీ! ఇప్పుడు సుఖముగానే యున్నది. ఇంతదనుక ముచ్చటించుచునే యున్నారు. ఇప్పుడే కొంచెము నిద్రపట్టినది.

వీరమా—సద్దుచేయకుండఁ బోయి యొక్కపరి చేయి చూడవచ్చునా?

మంజరి—తమరు చూడవచ్చును గాని విమల వారికంట పడరాదు

వీరమా—పడిననేమి? మేము మారాజరూపముల లేము గదా! (పోయి చేయిపట్టుకొని నాడిచూచి) ఇప్పుడేమియు దోషము లేదు జ్వరతీవ్రతయుఁ దగ్గినది.

విమల—వీరు లేచునంతలో మనము యుద్ధభూమికిఁ బోయివత్తుమా?

(ఇరువురు నిష్క్రమింతురు)

(తెరలో)

ఉ. ఓరసపుత్రులార! స్వబలోర్జిత నిర్జిత శత్రులార! మీ
బీరము నేఁడు హెచ్చఁగను వీరుఁడ సంఘురు ఘాదుషాహెయే
కోరి ఘుటెక సాధి యిదిగో! వెలిసెక్కెముఁ బుచ్చె సింక మీ
మీ రణకృత్యముల్ నిలిపి మిత్రతతో మము నాదరింపుఁడీ!

దుర్గా—(అది వినిపించుకొనకయే పైకి వచ్చి)

సీ. శ్రీకుమారసమానుఁ జిన్నపాపనిఁ జంప
నిషమంపినట్టి యావెంగళీఁడు
కల్యాణి విమల సంకల్పంబు చెడఁగొట్ట
దొంగలం బంపిన దోసకాఁడు
భైరవీదేవ్యవతార మాజోత్సుర
వీరమాత నశింపఁ గోరువాఁడు

దర్బారులో మానధను రాజసింహుని
దూషింపుచుండు నావుండఁగేను
తోడినృపులకుఁ దల చూప నోడి పోయె
వేమును గోనాడి, యల ఘాను షాహి నేఁడు
బేఁడ విధాన నేమూల డాఁగినాఁడో
లీల తెలుపుఁడి పగను రాలేదు మేము. 179

దిలేర్ఖాను—(తెలిజండాతో ప్రైకివచ్చి) యుద్ధములో జయించినవాఁడవు నీ వొక్కఁడ వేకావు జయాపజయములు పరిస్థితులంబట్టి యుండును. ఇప్పు డీగర్వోక్తు లేల? ఘానుషావా రిచ్చటనే యున్నారు. సంధిచేయుట కొడంబడుదురేని చూడ వచ్చును. లేకున్న నాకంఠములోఁ బ్రాణ మున్నంతవఱకు మీరు వారిం డాయఁజాలరు.

దుర్గా—అట్లయిన మారాణావా రదే శిబిరములో నున్నారు పరతులు విందుము గాని రండు.

దిలేర్ఖాను—సరియే. (ఇరువురు శిబిరములోనున్న రాణావారి దర్శింతురు)

రాజసింహు—దుర్గాదాసా రమ్ము! రమ్ము! వీ రెవ్వరు?

దుర్గా—వీరు మొగలాయీ సేనానాయకులు! సంధింగోరి ఢిల్లీశ్వరుఁడు పరతులకై రాణావారి దర్శనమునకుఁ బంచెను.

రాజ—పరతుల కేమున్నది.

సీ॥ రసపుత్రి రాజ్యముల్ వశ మాకునున్న నా
యూరాజులకు నిచ్చి తీరవలయు;
వినుతంపుఁ(బ్రీ)జలపై విధియించు తలపన్ను
విధిగా నిఁకను గొట్టివేయవలయు;
జస్వంతసింహు రాజ్యము సొత్తును దదీయ
పుత్రు నజితసింహుఁ బొందవలయు;
అన్యమతమ్ము జోక్యముఁ బోక ఘానుషా
యందఱి సమబుద్ధి నరయవలయు;

ఇన్ని మరతులకును దన కిష్ట మేని
ఇది మొదలు పాదుషా మాకు హితుఁ డగుఁ జుమ్ము,
ఒండువిధ మేని రసపుత్రయోధబాహు
మండితాసికి దయ యను టుండ దనుము. 180

దిలే—(తనలో) అక్కటా! వీరికోర్కెలు హిరణ్యాత్మకరములుగా నున్నవే! సరియే మనవిచేసి వచ్చెద. (లోనికిఁజని మరలవచ్చి) ఆర్యా! మీమరతులు మా కంగీకృతము లైనవి. ఇఁక యుద్ధ మాపివేయింపుఁడు.

రాజ—మంచిది (దుర్గాదాసుతో) దుర్గాదాసా! తురకలు శరణుజొచ్చిరి కావున యుద్ధ మాపివేయ మనదళముల కుత్తరు వొసంగుము.

దుర్గా—చిత్తము.

ఉ. ఓరహతూరువీరగజయూథములార! విరోధివాహినీ
సారసపాళి కుఱింగె దమస్వామి యినుండు పరాఙ్ముఖుం డగా
మీ రిఁక శాంతిఁబొందఁదగు మీనిశితాయుధరాజితోడ నో
హో! రసపుత్రయోధగజయూథము నీవును శాంతి పొందుమా! 181

రాజ—దుర్గాదాసా! ఇఁకఁ జేయవలసిన పనియేమి?

మ. సిగపూవాడక తెచ్చినాడవు జయశ్రీకన్యకన్ స్వీయధై
ర్యగరీయఃప్రతిమానపౌరుషము శుల్కం బిచ్చి చిత్తూరుకో
టగడింపన్ నిజగాత్రరక్తమును వేడ్కన్ ధారవోయంగ నీ
కుఁగదా చెల్లె నిఁ కేమిచేయవలె! ఠాకూర్ వీరకంఠీరవా! 182

దుర్గ—స్వామీ! దేవరవారి భృత్యుఁడు స్వధర్మముం జేసె. ఇఁక నొక్కయభీష్టము మాత్ర మున్నది.

గీ. నీదు మేనల్లు ప్రాణముల్ నిలిపినావు
యోధపురరాజ్యలక్ష్మి మా కొసఁగినావు
మించి పాదుషాగర్వ మడంచినావు
విమల శపథంబు చెల్లింప వెడలవలయు. 183

రాజ—విమలచారిత్రము నాకు విచిత్రముగానున్నది. నాఁడు మన్యదుర్గమున నెవ్వఁడనో పురుషునిఁజూచి నేనని భ్రమించినది. నిజ మారయుచుండ మాకు మహోపకారియగు యోగి వచ్చి తొందరపెట్టెను. అన్నట్టు జ్ఞాపకమునకు వచ్చినది. యుద్ధ మారంభమయిననాఁటినుండియు నతం డంతర్ధానమయ్యె.

దుర్గా—స్వామీ! దీని యథార్థమంతయు నిప్పుడే తెలియఁగలదు. కోటలోనికి దయ చేయుఁడు. (నిష్క్రమింపఁ దెర జాఱును.)

## రంగము—చిత్తూరుకోటలో రాణాకొలువుకూటము

[రాణావారుచితపరివారముతో విశ్రమించి యుండఁగా యోధవేషములతో విమలయు వీరమాతయుఁ బ్రవేశించి రాణావారికిఁ బ్రణమిల్లుదురు.]

రాజ—(వీరమాతవైపుఁజూపి) ఈవీరపురుషుండే నాఁడు మన్యదుర్గమున విమలను భ్రమింపఁజేసినవాఁడు. నిన్న నీతఁడే యుద్ధమునందు మనపక్షమున మిక్కిలి సాయముచేసినాఁడు. ఈతని చరిత్ర మతివిచిత్రముగా నున్నది. ఈతని కుల గోత్రనామంబు లేవియో కనుఁగొందమా!

దుర్గా—ఇఁక నొకనిమిషములో రాణావారికి సర్వము విశదము కాఁగలదు.

రాజ—ఈతనితోవచ్చిన బాలకుం డాకూరుఁ డెవ్వఁడోగాని నాకుఁ బ్రాణావసరకాలంబున బాసటయై కదనరంగంబున మహోపకారము గావించెను. అతనిని బహూకరింపవలయును.

వీర—రాజచంద్రా! ఇతఁడు తమ ప్రాణావసరకాలమునఁ దోడుపడుట కిదియే మొదటితడవు కాదఁట. (విమలంజూచి నవ్వుచు) ఆబహుమానమేదో తమ చేతులతోడనే యొసంగవలయునఁట.

రాజ—(సాలోచనముగా) ఇదియే మొదటితడవుకాదా! ప్రాణదాతనే పరాకుపడితినా! (స్మృతి నభినయించి) నాఁ డాసరసతీరంబ మాటయా యేమి చెపుము! ఆమె విమలగదా. మఱెవ్వరు నన్నుసంరక్షించె. (విమలతో) అయ్యో! క్షమించి మీమోమొకపరి చూడనిచ్చెదరా! జ్ఞప్తికిఁ దెచ్చుకొందును.

విమల—(చిఱునవ్వునవ్వి సిగ్గుచే లోనికిఁ బోఁబోవును.)

వీర—(పట్టుకొని) ఓయీ! ఆగు మాగుము. ఇదే రాణావారు నిన్నుబహుమానింతురు.

విమల—(విడిపించుకొని) లోనికిఁ బోఁబోవును)

వీర—విమలా! ఇఁక నెంతకాలము దాఁచెదవులే నీగుట్టు!

విమల—మీగుట్టుమాత్ర మట్టె దాఁగియుండునా యేమి ?

రాజ—ఏమీ ! వీరిభావము. ఈమె నామనోహరి విమలయా ! మఱి యీరూపము మాత్రము పురుషరూప మెట్లగు? నాఁడు మన్యదుర్గమునఁ జూచిన నాఁటనుండియు నా కనుమానము కలదు.

దుర్గా—మహారాజా ! ఇఁక దాఁపనేల ?

గీ. యోధపురరాజ్ఞి యీమె నీసోదరి సుమి
పౌర నినుఁ గాచిన యనూనధీర విమల
ఐతి యువనుల నొంప సన్న్యాసి నేను
మాకు నజ్ఞాతమితి దీక్ష నీకతమున. 184

రాజ—ఈమె నాసోదరి వీరమాతయా ! అక్కా నమస్కారము.

వీర—కళ్యాణసిద్ధిరస్తు

దుర్గా—అమ్మా ! ఇది యాశీర్వాదము కాదు. వరమే. మఱఁదలి నలంకరించి తీసికొనిరండు. (విమలయు వీరమాతయు నిష్క్రమింతురు.)

రాజ—ఆహా ! దుర్గాదాసా ! మాకు మహోపకారము చేసిన యోగివి నీవేనా ? అయ్యా ! నీ ఋణము మే మెట్లు తీర్చుకోఁగలము.

చ. అవిరళరాజభక్తి కిరవై నిజలోభవిరక్తి గల్గువాఁ
డెవఁ డన దుర్గదాసుఁ డొకఁడే యని నిత్యము నీదుకీర్తి యా
ధవళహిమాద్రిసేతువుల దాఁటి జగంబుల నాక్రమించి, ఆ
రవిశశితారకంబుగను రంజిలు యోధపురీసుధీనిధి 185

దుర్గా—మహారాజా ! స్వధర్మమగుటచే నావిధి నేఁ జేసియుంటిని. దీని కింతగాఁ బ్రశంసింపనేల ? అదిగాక యీవిషయములలో నా కింతపట్టుదల కలుగుటకు మఱియొక కారణము గలదు.

శా. ఆజస్వాంతుఁడు నీదుబావ మును దాఁ బ్రాణంబు గోల్పోవునాఁ
డేఁ జేరం జన నాదుకేలఁ దనకే లిట్లుంచి "యోదుర్గదా
సా ! జోద్పూరును గాచుభార మిఁక నీ" దంచున్ వడిం జెప్పె; నా
రాజోత్తంసముమాటఁ బట్టి యిటు లీవ్రంబూనితిన్ యోగినై. 186

[అంత నజితసింహునితో మంజరీసాహసులు ప్రవేశింతురు.]

దుర్గా—బావా ! సాళ్వా ! ఇంద్రా ! సోదరీ ! మీ రెచ్చటనుండి వచ్చితిరి ?

సావ—మీరు యోగిగానున్న తఱి పకీరు వేషముననున్న చారుఁడను నేనే. మంజరి యను విమల పరిచారికయే మీసోదరి.

దుర్గా—యోగివేషమున నే నందఱిని మోసముచేయ మీరు నన్నే మోసముచేసితిరే!

అజి—మామయ్యా! నమస్కారము మాజనయిత్రి యెక్కడ?

రాజ—అజితా! ఇప్పుడే వచ్చును.

[వివాహోచితాలంకృతయగు విమలతో వీరమాత ప్రవేశించును.]

వీరమాత—కుమారా! ఎన్ని దినంబులకు నిన్నుఁ జూడఁగంటినోయి! (ఎత్తి ముద్దాడును)

విమల—(అజితుని ముద్దిడును.)

వీర—విమలా! మఱఁదలమాణిక్యమా! ఇఁక తాలస్యమేల? ఇదే! నీమనోహరుని మెడయం దీపూలహారము వేయుము.

విమల—(సిగ్గుచే మొగము వాంచి యూరకుండును.)

వీరమా—విమలా! ఎంతసిగ్గులాడివే! సిగ్గుమాలిన నీపాడుసిగ్గునకు సిగ్గువచ్చునట్లు చేసెద నిటు రమ్ము.

గీ. కొలనికేలఁకున ము న్నప్పుఁ గొనిన సిగ్గు
భైరవీదేవి గుడి నప్పుఁ బడినసిగ్గు
నిన్న మార్గమున వెత్తిఁ గన్నసిగ్గు
వృద్ధితోఁ దీర్చుచున్నావె విభున కిపుడు. 187

(విమలచేఁ బూలహారము వేయించును)

దుర్గా—స్వామీ! మాకుమారమహారాజావారి పట్టాభిషేకమునకు దేవిగారును దమరును దయచేసి తదుత్సవము చేయింపవలయును.

రాజ—అభ్యంతరమేమి? రసపుత్రులకు విజయమైనది. కావున నిట్లగుఁగాక!

(భరతవాక్యము.)

తరలం. ప్రజలపై దయ గల్గి రాజులు పాలనం బొనరించుతన్
ప్రజలు రాజుల భక్తిఁ గొల్చి యపారసౌఖ్యము లందుతన్
సుజనగోద్విజరక్షణంబు వసుంధరం జిర మొప్పెడిన్
విజయియై హితకారిణీసభ వృద్ధిగాంచుత మెప్పుడున్. 188

సమాప్తము.

# రాణాప్రతాపసింగ్

[గ్రంథకర్త: ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారు.]

ఇందలికథ మన భారతవర్ష చారిత్రమునకెల్ల, నమూల్యాలంకార సదృశము. ఏకత్కథానాయకాగ్రణి భారత సార్వభౌములలో మేవారు మణిగాఁ బేర్కొనందగు చిత్తూరి మహారాణాయగు 'రాణా ప్రతాపసింగు' అద్వితీయ రాజనీతి కోవిదుండగు నక్బరు పాదుషాయంతవాడు తన్ను సాధింపనెంచి చతురోపాయంబుల సహాయశక్తుల నెంత ప్రయత్నించినను, జితోస్మి యనుమాట తననోట రానీయక యిరువదిసంవత్సరములకు పైగా నాటవికులమధ్య భార్యాపుత్రాదులతో పడరాని యిక్కట్టులకుం బాల్పడి తుట్టతుదకు మ్లేచ్ఛసార్వభౌముని, మహాసైన్యమును తదాశ్రితులగు హిందూ మహమ్మదీయ దండనాయకులను, స్వకీయ మహాబల ప్రసారంబున దూదిబుంగవలెఁ బాఱద్రోలి శత్రువశమునైన దుర్గములతో పాటు రాజధానియగు నుదయపురమును స్వాధీనము చేసికొని మేవాడ రాజ్యలక్ష్మికి మ్లేచ్ఛసంపర్క కళంకము లేకుండఁజేసి రసప్రతిప్రతిష్ఠ పునరుద్ధారణముచేసిన మహానుభావుని చరిత్రము. అత్యద్భుతముగా వర్ణింపఁబడినది ప్రతాపసింగు సోదరుఁడగు సాగరజీ శత్రువులతో కలిసి యుద్ధమునకు వచ్చుట, చారణభట్టుయొక్క సహాయవాత్సల్యము, జయసింగు ధైర్యశౌర్యములతో శత్రువుల నోడించుట, అక్బరు ఆడదానివేషముతో పండ్లు అమ్ముట——యిచ్చట ప్రతి వారికి అక్బరును చూచిన నవ్వు రాకమానదు. చిత్రకారిణియొక్క తమాషాలు, చంద్రకళయను భోగముదిచేయువింతలు, మానసింగుయొక్క కుట్రలు, సలీమ్‌యొక్కసరదా, గులామ్‌యొక్క హాస్యరసమైన మాటలు, రణమల్లుని విచారము, మోహినియొక్క ఉపచారము, తుదకు జయసింహ మోహినీల వివాహముతో చక్కని పద్యరత్నములతో నవరసము లొలికించునట్లుగా రచియింపఁబడినది. అనేకచోట్ల ప్రదర్శింపఁబడినది. కొలది ప్రతులు మాత్రమే కలవు త్వరపడుడు.

వెల స్వల్పము రు 1—0—0 మాత్రము.

---

మురుకూరి సుబ్బారావు, బుక్కుసెల్లరు, భీమడోలు, గో॥ గోదావరిజిల్లా.

# భగవద్గీత పద్యకావ్యము.

గ్రంథకర్త: పూర్వకవి వేముగంటి దత్తోజీ పండిత ప్రణీతము.

ఈపుస్తకము నైజాం రాజ్యమందు సంపాదింపబడిన తాళపత్ర గ్రంథము. నూతనముగా అచ్చువేయబడినది ఈకవియొక్క శైలి ద్రాక్షాపాకము. ప్రతిపద్యము నందును రసము లొల్కుచుండును. శ్రీకృష్ణుఁడు అర్జునకు ఉపదేశించిన పద్దెనిమిది యధ్యాయములు చక్కని శైలిని, మృదుమధురములగు పద్యములతో, రచియించినారు. భక్తిరసప్రధానము. ప్రతివారుపఠింపతగినది ప్రతియింటనుండతగినది. వెల 1—0—0

# భజనకీర్తనలు

(గ్రంథకర్త చిలుకూరి కృష్ణమ్మదాసు గారు.)

శ్రీరామాయణమంతయు చక్కని శైలిని భజనపరులకు నుపయోగించులాగున రచియింపఁబడినది చక్కని కీర్తనలు, యీకీర్తనలు అనేకచోట్ల భజనలలో పాడబడుచున్నవి. వెల స్వల్పము. ఫలమధికము వెల 0-4-0 మాత్రమే.

# శృంగారపద్యములు

గ్రంథకర్త: గరికిపాటి కామేశ్వరావు గారు.

ఇందు చక్కని శృంగార పద్యరత్నములు గలవు పురుషవిరహము స్త్రీవిరహము మొదలగునవి గలవు, పుస్తకము మొదలుపెట్టినచో సాంతముగువరకు విడువజాలరు. శైలికై యీక్రింది పద్యమును పఠించి వెంటనే పుస్తకమునకు ఆర్డరు పంపుడు.

వెల 0-4-0.

ఉ. నిన్నటిరాత్రి నాకలను ♦ నీవును వచ్చి రమించినట్లుగా
సన్నపుఱైకదీసి బిగి ♦ చన్నులు నొత్తుచు నున్న యంతలో
కన్నుల విచ్చిచూచి నిను ♦ గానక పోయని చింతఁజెందితిన్
కన్నుల ముందరాఁగ నిను ♦ గాయము హాయిగ కౌఁగలింపరా.

---

కురుమూరి సుబ్బారావు, బుక్కుసెల్లరు, భీమడోలు ప॥ గోదావరిజిల్లా.

# ప్రతాపరుద్రీయము

[గ్రంథకర్త —సోమరాజు రామానుజరావుగారు]

ఇందు చెరుముకిశాస్త్రి ఢిల్లీనుండి తురకలచే యవమానింపఁబడి క్రోధముతో ఓరుగల్లుచేరుట విద్యానాధకవి ప్రతాపరుద్రమహారాజు దర్శనమునకై బయలుదేరుట. ప్రతాపరుద్రమహారాజు అడవివేటకై పయనించుట యుగంధరమంత్రి తీర్థయాత్రలకు వెడలుటవలన రాజ్యతంత్రమంతయు తన తమ్ముని జనార్ధనమంత్రి కప్పగించుట. రాజు మంత్రి, యూరలేనిసమయము మెరింగి ఢిల్లీనుండి తురకదండు కోటకొట్టుటకై వచ్చుట. అడవియందు ప్రతాపరుద్రుడు అలసి నిదురించుసమయంబున కరములకు తురకదండు శృంఖలాబద్ధునిఁజేయుట ప్రతాపరుద్రుడు మేల్కాంచి శౌర్యముతో కరములనున్న శృంఖలముల త్రెంచి తురకదండుపై గవియుట తురకలు అతివినయత్కారము మాటలచే తప్పించుకొని మత్తుమందుచే రాజును పట్టుకొనుట జనార్ధనమంత్రి రాజును పట్టుదురన్నభయముచే జనార్ధనమంత్రి రేవుయందలి డింగీలుగాని వల్లకట్టులుగాని లేకుండ దూరముచేయుట జనార్ధనమంత్రి యెఱుగ యుందనియొక డింగీని తురకలు మాట్లాడి అందు రాజు నెక్కించుకొని ఢిల్లీకి గొంపోవుచుండుట. విద్యానాధుడు రాజును గొంపోవుచుండిరని తెలిసి గోదావరిలో దూకి రాజువున్న పడవనెక్కి రాజుతో రహస్యముగా సంభాషించుట యీసంగతి జనార్ధనమంత్రితో చెప్పుట. యుగంధరుడు ప్రవేశము రాజును తురకలు తీసుకునివెళ్ళినందుకు కొంతచింతించి తుదకు ధైర్యము తెచ్చుకుని సాకలిపేరిగానిని రాజుచేయుట. పేరిగాని తమాషాలు చదివితీరవలెను రాజును ఏడు మాసములలో తెచ్చెదనని రాజు తల్లిదగ్గిర ప్రతిజ్ఞచేసి పిచ్చివానివేషమున ఢిల్లీ ప్రవేశించి "ఢిల్లీసుల్తాన్ పట్టుకపోతాన్" అని వెర్రికేకలువేయుచు ఊరంతయు తిరుగుట. పిచ్చిమాటలు అద్భుతముజనింపఁజేయును చెరుముకిశాస్త్రి తురకల నవమానింపవలెనని ప్రతిజ్ఞపట్టి రాజుకొరకై తానుకూడా కష్టపడి మారువేషమున జ్యోతిష్కుడనని తురకలనడ్డ ప్రవేశించి తురకలను మోసమున ఒకరొకరికి విరోధముపెట్టి వారికి అంతఃకలహములు జనింపజేసి వొకరికొకరిని చంపింపఁదలచుట. ఢిల్లీలో పిచ్చివాడగు యుగంధరుని కేకలు పిచ్చివాడుచేయు అల్లరులు పిచ్చివానిచేయు తమాషాలు చూచిన హాశ్చర్యముజనింపకమానదు. యుగంధరుడు ఢిల్లీప్రవేశించి అనేకమాయోపాయములన్ని రత్నపుసరుకుతో తన కోటయందున్న వీరిశెట్టి మొదలగువారలను ఢిల్లీరాజగు సుల్తానుదర్శనమునకు రత్నపుసరుకు తీసుకువెళ్లునట్లుచేయుట. సుల్తాను రత్నపుసరుకుచూచి హాశ్చర్యముపొందుట వర్తకులు మాఓడయందు ఇంతకన్న మంచిసరుకులుగలవని వంచించి సుల్తానును ఓడకు రమ్మనుట మొదలగునవి యిందుగలవు. వెల 1—4—0

---

కుసుగూరి సుబ్బారావు, బుక్కుసెల్లరు, భీమడోలు ప॥ గోదావరిజిల్లా

# సంపూర్ణమహాభారతము

ఐదంకముల పౌరాణికనాటకము.

[గ్రంథకర్త:—బళ్ళారి-పండిత-కె. సుబ్రహ్మణ్యశాస్త్రులుగారు]

ఇందు పాంచాలీస్వయంవరము. మయసభయందు దుర్యోధనుని పరాభవము, కృష్ణసత్యభామలు విహారము. కరిపురియందు ద్రౌపదీమానసంరక్షణము. అమరావతి నందనవనములో అర్జునునితో శృంగారసంభాషణ. ఊర్వశి అర్జునుని పేడియౌనట్లు శపించుట. ఉత్తరవనవిహారము. ఉత్తరాభిమన్యుల అన్యోన్యసంభాషణ బృహన్నలా యుత్తరులు గోగణమును మరలించుటకై బయలుదేరుట. ఉత్తరుని భయము. అర్జునుని సాహసధైర్యములు. భీష్మద్రోణాశ్వత్థామాదులనోడించి గోవుల మరలించుట. ఉత్తరాభిమన్యుల వివాహము. శ్రీకృష్ణరాయబారము విశ్వరూపసందర్శనము. నారదవ్యాసమునీంద్రులసంభాషణ. యుద్ధభూమియందు భీష్ముడు చూపిన శౌర్యప్రకటనము. అర్జునుని శ్రీకృష్ణుడు భగవద్గీత నుపదేశించుట. పాండవులు శిఖండిని ముందుంచుకొని భీష్ముని చంపుట. అర్జునుడు బాణములచే భీష్మునకు అంపశయ్య యేర్పరచుట బాణముతో పాతాళగంగ దెప్పించి భీష్ముని దాహశోష దీర్చుట (హాశ్చర్యము) పద్మవ్యూహము ద్రోణుడు పన్నుట. అభిమన్యుడు చిందరవందరజేసి ప్రవేశించుట తిరిగి రాలేక యందు చిక్కుకొనుట దుర్యోధనకర్ణసైంధవులు బాణతూణీరములు విరుగగొట్టి అభిమన్యుని యన్యాయముగ చంపుట. అభిమన్యుని మరణమునకై ఉత్తరవిచార ధర్మభీమార్జునుల దుఃఖము. అర్జునుడు అభిమన్యుని మరణమునకు కారకుడైన సైంధవు చంపెదనని ప్రతిజ్ఞచేయుట. సైంధవుడు దాగుట శ్రీకృష్ణునిమాయచే సూర్యుని కనుపడకుండ జేయుట సైంధవుడు బయటకువచ్చుట అర్జునుడు బాణముచే సైంధవుని జంపి సైంధవునితండ్రి హస్తములందు సైంధవుని శిరస్సుపడవేయుట సైంధవునితండ్రి మరణించుట. కర్ణుడు యుద్ధభూమి కరుదెంచుట శల్యుడు మనసు తిరుగుమాటలు. కర్ణుని నీసడించి అర్జునుని పొగడుట కర్ణార్జునుల యుద్ధము. కర్ణుడు రథము నేలకు క్రుంగుట. అర్జునుడు బాణముచే కర్ణుని గూల్చుట. దుర్యోధనుడు చింతాక్రాంతుడై ద్వైపాయనహ్రదమునందు దాగుకొనుట పాండవులు హేళనమాటలాడి బయలుకు రప్పించి భీమునితో గదాయుద్ధమున దుర్యోధనుని తొడలు విరుగగొట్టించుట దుర్యోధనుని పరితాపము. కృపాశ్వత్థామాదులు దుర్యోధనుని ఊరడించుట అశ్వత్థామ తన తండ్రియగు ద్రోణుని జంపినందుకు ఉపపాండవులను అర్ధరాత్రిజంపుట. హస్తినాపురి పాండవులు ప్రవేశము. పట్టాభిషేకమండపము ధర్మజపట్టాభిషేకము మొదలగు విషయములతో నిండియున్నది

వెల 1—4—0

---

కురుకూరి సుబ్బారావు, బుక్కుసెల్లరు, భీమవోలు ప॥ గోదావరిజిల్లా